WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
మంగళవారం, 25 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.


సంపుటి: 16 | సంచిక: 55
పేజీలు: 08 | వెల: రూ.2:00

## మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

### తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

హైదరాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. దీంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి నాసిరకమైన నిర్మాణంతో పాటు సరైన డిజైన్ లేకపోవడమే కారణమంటూ మిగతా 2 లో..



## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం

ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని

గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

భోపాల్,ఫిబ్రవరి24(సాక్ష్యం): భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని మిగతా 2 లో..

# నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయింది

ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు.

## కేసీఆర్ అప్పులకుప్ప చేసివెళ్లారు

ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

తెలంగాణ పనుల్లో మోకాలడ్డుతున్న బిజెపి

అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ

ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనం

కేసీఆర్ అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారు

ఎమ్మెల్సీ ప్రచారంలో సీఎం రేవంత్ విమర్శలు



కరీంనగర్,ఫిబ్రవరి24(సాక్ష్యం): ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో మాట్లాడిన సీఎం.. పీఎం మోదీ హైదరాబాద్ వచ్చి మందకృష్ణ మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబదండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. మిగతా 2 లో..

### మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి

హైదరాబాద్ మెట్రో విస్తరణకు అడ్డుపుల్ల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

నిజామబాద్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సిఎం

బిఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఒకరు కేటీఆర్ అరెస్ట్‌ను అడ్డుకుంటుంటే, మరొకరు హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నిజామబాద్‌లో శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లడుతూ బిఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్రమంత్రి మిగతా 2 లో..

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి

నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం



హైదరాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ మిగతా 3 లో..

## షెడ్యూల్ వచ్చేసింది


ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మార్చి 3న నోటిఫికేషన్, 20న ఎన్నికలు

మార్చి 10 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

మార్చి 20న పోలింగ్, ఓట్ల లెక్కింపు

హైదరాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల మిగతా 3 లో..



# 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం

ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు నేవీ, ఆర్మీ రంగంలోకి

'ఆక్వా ఐ' పరికరాన్ని పంపించిన నేవీ

కొనసాగుతున్న సహాయక చర్యలు

నాలుగైదు అడుగుల మేర బురద, నీరు చేరిక

పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా



నాగర్ కర్నూలు,ఫిబ్రవరి24(సాక్ష్యం): శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోపల చిక్కుకున్న 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేశారు. లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు నేవీ టీమ్ "ఆక్వా ఐ" పరికరాన్ని టన్నెల్ లోపలికి పంపించింది. గత మూడు రోజులుగా టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల నాలుగైదు అడుగుల మేర బురద, నీరు ఉన్న కారణంగా వారి వద్దకు చేరుకోవడం కష్టంగా మారింది. నాగర్ కర్నూలు జిల్లాలోని దోమలపెంట సమీపంలో %ూాదీజ% టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మెషిన్ తో వర్క్ చేస్తుంటే ఒక్కసారిగా మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా.. బోరింగ్ మెషీన్ అవతల వైపున ఉన్న అధికారులు, మిగతా 2 లో..

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఎన్నిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(సాక్ష్యం): అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు. అసెంబ్లీ సమావేశాలు సోమవారంనాడు ప్రారంభం కాగా, స్పీకర్ పదవికి విజేందర్ గుప్తా పేరును ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రతిపాదించారు. దీనికి బీజేపీ ఎమ్మెల్యే మంజిందర్ సింగ్ సిర్సా మద్దతు పలికారు. అనంతరం మూజువాణి ఓటుతో విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు.సభా సంప్రదాయం ప్రకారం స్పీకర్‌గా విజేందర్ గుప్తా ఎన్నిక కాగానే ఆయనను ముఖ్యమంత్రి రేఖా గుప్తా, విపక్ష నేత సాదరంగా స్పీకర్ సీటు వరకూ మిగతా 2 లో..

## పీఎం కిసాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(సాక్ష్యం): ఎంతగానో ఎదురు చూస్తున్న సమయం రైతులకు రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పీఎం కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం నిధులను మంజూరు చేశారు. ఈ పథకం కింద 19వ విడత పీఎం కిసాన్ నిధులను మోడీ బీహార్‌లోని భాగల్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ.22వేల కోట్లతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద రైతులు ఏడాదికి రూ.6000 చొప్పున అందుకుంటున్నారు. ఈ మొత్తం ఒకేసారి కాకుండా మూడు సామాన వాయిదాలలో రూ.2000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తోంది కేంద్రం. ఈ పీఎం కిసాన్ 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటివరకు 11 కోట్లమంది రైతులకు 18 వాయిదాల్లో రూ.3.46లక్షల కోట్లు అందజేసింది.




## రాష్ట్రంలో ఆమ్జెన్ రూ.1600 కోట్ల పెట్టుబడులు

న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ప్రారంభం

బయో ఫార్మా రంగంలో భారీగా పెట్టుబడులు

హైదరాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను సోమవారం ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ ఆఫీసు ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ మిగతా 3 లో..

## మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేని దుస్థితి

ఫీజు రియంబర్స్‌మెంట్‌లో పూర్తివివక్ష

14నెలల మీపాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదు

ఇదంతా వదిలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు

సిఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని మిగతా 3 లో..



# సంపాదకీయం

## యుద్ధాలతో పాఠాలు నేర్వని అగ్రదేశాలు!

ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఈ మూడేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అనేక దేశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం అయ్యాయి. రష్యా అధినేత పుతిన్ అహంకారం, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మూర్ఖత్వం కారణంగా ఇరు దేశాల ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోయారు. అయినా యుద్ధం ఆయిపోయిందనడానికి లేకుండా పోయింది. అడపాదడపా దాడులు సాగుతూనే ఉన్నాయి. అలాగే ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధం కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతానికి నివురుగప్పిన నిప్పులా ఉంది. ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నచిన్న దేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్ట పోయిందీ అందరికీ తెలుసు. ప్రధానంగా ధరలపై విపరీత ప్రభావం చూపింది. ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్ధాల నివారణకు పూనుకోవాలి. మధ్యయుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నేటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నాయనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పు తోంది. లేకుంటే ఉక్రెయిన్‌లా లొంగిపోక తప్పదు. ఐటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీని తప్పుపట్టారు. ఆయన టర్మ్ అయిపోయిన నేతగా ప్రకటించారు. అలాగే గాజాను ఆక్రమించి కుంటామని అన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు. అగ్రరాజ్యాలు తలుచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్ధంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా..ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కర లేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. అనేకమార్లు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేసింది. భారత్‌తో గిల్లి కజ్జాలు పెంచు కుంటోంది. భారత్‌లో ఉన్న అరుణాచల్ తమదే అంటోంది. టిబెట్‌ను అప్పనంగా ఆక్రమించుకుని చాలక, పాక్‌ను ఎగదోస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్రరాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగబడుతూనే వచ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో ఆఫ్ఘనిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా ఆఫ్ఘన్‌లో పాగా వేసి చేయి కాల్చు కుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం చూపేందుకు అది అదపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి. అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ప్రపంచం ఇప్పుడు ఆలోచించాలి. వియత్నాం, ఇరాక్‌లో అమెరికా, అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ యూనియన్ ఇటువంటి దుస్సాహసాలకే పాల్పడ్డాయి. ఆ మూడు సైనిక జోక్యాలు అంతిమంగా విఫలమయ్యాయి. దురాక్రమించుకున్న దేశంలో ప్రజల జీవితాలను ఛిద్రం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పర్యవసానాలకు ఈ దురాక్రమణలు దారితీశాయి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియత్నాంలో అమెరికా జోక్యంతో మొదల య్యింది. అయితే వియత్నాం అమెరికాను నిలువరించడంలో గట్టిగానే పోరాడింది. క్యూబా విషయంలోనూ అమెరికాకు గట్టి ఎదురుదెబ్బే తగిలింది. 1979 డిసెంబర్‌లో ఆఫ్ఘని స్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. ఆఫ్ఘన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠవేసింది. అయితే రష్యాను వ్యతిరేకించే క్రమంలో అమెరికా తాలిబన్లను సృష్టించింది. విషాద మేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం కారణంగా అఫ్ఘాన్ శిథిలం అయ్యింది. వియత్నాం నుంచి అమెరికా నిష్క్రమించినట్టుగానే సోవియట్ అఫ్ఘాన్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా దాడులు చేసింది. ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్ పాలకులు ప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య తప్ప మరోటి కాదు. అలా అక్కడి సద్దాం ప్రభుత్వాన్ని కూలదోయడమే గాకుండా అతడిని ఉరితీసే వరకు నాటి అధ్యక్షుడు బుష్ నిద్రపోలేదు. ఇలా జరిగిన ఘటనలన్నీ ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల కిలోమీటరల్ దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో అగ్రరాజ్యాల దాడులు అన్నీ అహంకారపూరితంగా సాగినవే అని చెప్పాలి. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియన్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. అధికారంలో ఉన్న అమెరికా, రష్యా నేతల అహంకారమే అందుకు పురిగొల్పాయని భావించాలి. తమకంటే చిన్న వైన, సైనికం గా అంతగా శక్తిమంతం కాని దేశాలను ఆక్రమించుకోవడం తమ హక్కుగా అగ్రరాజ్యాలు భావించడం వల్లనే ఇలాంటి విపత్కర పరిస్థితులను ఇప్పుడు ప్రపంచ దేశాలు చూడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ దేశాలు భవిష్యత్ గురించి ఆలోచించాలి. ఐక్యరాజ్య సమితి ఉత్సవ విగ్రహంలా కాకుండా నిర్ణయాత్మక పాత్ర పోషించాలి. ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయడంతో పాటు, అన్ని దేశాలకు సమాన ప్రాతినిధ్యం దక్కేలా చేయాలి.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

మొదటిపేజీ తరువాయి..



తోడ్కొని వెళ్లారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులందరికి కంటే ఎక్కువ మెజారిటీతో విజేందర్ గుప్తా గెలిచారు. తన సమీప ఆప్ అభ్యర్థిపై 37,000 ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. కాగా, సోమవారంనాడు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ అరవింద్ సింగ్ లవ్లీ చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేయగా, క్యాబినెట్ మంత్రులు, ఇతర బీజపీ ఎమ్మెల్యేలు, ఆప్ ఎమ్మెల్యేలు వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. ఒకవైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆప్ ప్రయత్నాలు ప్రారంభించింది. మహిళలకు రూ.2.500 ఆర్థిక సాయం ఇస్తామని ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేఖాగుప్తా కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి అతిషి, ఆప్ ఎమ్మెల్యేలకు నిరసనలకు దిగారు. మార్చి 8వ తేదీన తొలి ఇన్‌స్టాల్‌మెంట్ మహిళా లబ్దిదారులకు చేరాలని డిమాండ్ చేశారు.

## 8 మందిని గుర్తించే ప్రక్రియ
# వేగవంతం



మొదటిపేజీ తరువాయి..

కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి.. అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్ కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజినీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ర్యాట్ హెూల్స్ మైనర్స్‌ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హెూల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గు చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హెూల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హెూల్ టెక్నిక్ ద్వారా బొగ్గు గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే.. ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే అందులో నుంచి వెళ్లడానికి సాధ్యపడుతుంది. కార్మికులు గనులలోకి ప్రత్యేక పనిముట్లతో, నిచ్చెనల సాయంతో, మరింత సురక్షితంగా లోపలికి ప్రవేశించి జాగ్రత్తగా పనులు చేపడుతుంటారు.

శ్రీశైలం కొండను తవ్వుతున్న బోరింగ్ మెషీన్ అటూఇటూగా ఇలాగే ఉంటుంది. %యాదీజ% భూగర్భాన్ని తొలిచేస్తూ, టన్నెల్‌ను నిర్మించడంలో బాహుబలి వంటి ఈ బోరింగ్ మెషీనే కీలకం. శ్రీశైలం దగ్గర దోమలపెంటలో ఉన్న %యాదీజ% టన్నెల్ నిర్మాణానికి వాడుతున్న అర్ధచంద్రాకారంలో ఉన్న సిమెంట్ దిమ్మెలు ఇవే. వీటిని ఉపయోగించి సొరంగాన్ని వృత్తాకారంగా ఇలా పకడ్బందీగా నిర్మిస్తున్నారు. 10 మీటర్ల వ్యాసంతో ఉన్న టన్నెల్ నిర్మించాలంటే, ఈ కొండల్లోని శిలలను తవ్వాలి. ఇది మనుషులు చేసే పనికాదు. భారీ యంత్రాలను ఉపయోగించి తవ్వాలి. అయితే ఇవి మార్కెట్లలో లభించేవి కావు. తవ్వాల్సిన టన్నెల్ కోసం, అక్కడి భూమి, శిలలు వంటి భౌగోళిక స్వరూపానికి తగ్గట్లుగా టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను ప్రత్యేకంగా తయారు చేయాల్సి ఉంటుంది. బోరింగ్ మెషీన్ ఇలా భారీ పైప్‌లా ఉంటుంది. ఇది కొండను తొలుస్తుంది. అతి భారీ నిర్మాణంతో ప్రత్యేకంగా రూపొందించిన ఈ బోరింగ్ మెషీన్ ముందున్న బ్లేడ్స్- బండరాళ్లు, మట్టిని తొలుచుకుంటూ ముందుకు వెళుతుంది. ప్రస్తుతం %యాదీజ% ఇన్‌లెట్ పాయింట్ నుంచి 14 కిలోమీటర్ల వరకు ఇలాంటి యంత్రమే తవ్వింది. ఈ బోరింగ్ మెషీన్ కొండను తొలుస్తున్న సమయంలో వచ్చే మట్టిపెళ్లలు, బండరాళ్లను ఇలాంటి కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తారు. మట్టిని బయటకు పంపించిన తర్వాత, టన్నెల్‌ని నిర్మించడానికి ప్రత్యేకంగా సిమెంట్ బ్లాక్స్‌ను తయారుచేస్తారు. ఆ సిమెంట్ బ్లాక్స్‌ను ఇలా టన్నెల్‌కు కవచంగా ఫిట్ చేస్తారు. తద్వారా భూ ఉపరితలం నుంచి వచ్చే ఒత్తిడిని ఈ సిమెంట్ బ్లాక్స్ తట్టుకునేలా నిర్మాణం సాగుతుంది. అలాగే భూమి పొరల నుంచి లీక్ అయ్యే నీటిని ఇవి అరికడతాయి. నీటి ఊట వల్ల ఈ సొరంగం దెబ్బతినకుండా ఈ సిమెంట్ బ్లాక్స్ రక్షణ కవచంగా నిలుస్తాయి. కాగా.. శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ టన్నెల్ తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. ఈ కెనాల్ పూర్తయితే నల్గొండ జిల్లాకు సాగు నీరు అందించవచ్చు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను కెనాల్ ద్వారా మళ్లించి నల్గొండకు తాగునీరు అందించడం ద్వారా ఆ జిల్లాలో నెలకొన్న ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించాలనేది ఆలోచన. ఈ ప్రాజెక్టు ప్రారంభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి. 2004లో 1925 కోట్ల అంచనాతో శ్రీకారం చుట్టగా 2007లో పనులు ప్రారంభమయ్యాయి. షెడ్యూల్ ప్రకారం నాలుగేళ్లలో పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా 4.15 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. 516 గ్రామాలకు సురక్షిత మంచి నీరు లభిస్తుంది. వాస్తవానికి నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కీలకమైంది 43.93 కిలోమీటర్ల సుదీర్ఘమైన టన్నెల్ మార్గం. ఇదే అత్యంత ముఖ్యమైంది. టన్నెల్ బోరింగ్ మిషన్ నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. 2 చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉన్నాయి. ఇప్పటి వరకూ శ్రీశైలం జలాశయం ఇన్‌లెట్ నుంచి 13.93 కిలోమీటర్లు పనులు పూర్తి కాగా అటు నుంచి అంటే మన్నెవారి పల్లె నుంచి 20.43 కిలోమీటర్లు పూర్తయింది. మధ్యలో 9.55 కిలోమీటర్ల టన్నెల్ తవ్వాల్సి ఉంటుంది. మధ్యలో మిషన్ సాంకేతిక సమస్యలతో కొద్దికాలం ఆగిపోయింది. 2019లో భారీ వర్షాలు, వరదల కారణంగా ఇన్‌లెట్ టన్నెల్‌లో పెద్దఎత్తున నీళ్లు రావడంతో మరోసారి ఆగిపోయాయి. భౌగోళిక కారణలు, మెషిన్ చెడిపోవడంతో పనులు ముందుకు సాగలేదు. తాజాగా ఈ పనులు మరోసారి ప్రారంభమయ్యాయి. చెడిపోయిన మిషన్ బేరింగులను అమెరికా నుంచి కొనుగోలు చేసి ప్రత్యేక నౌక ద్వారా ఇండియాకు రప్పించారు. చెన్నై పోర్టు నుంచి రోడ్డు మార్గం ద్వారా %యాదీజ% ప్రాంతానికి చేర్చాల్సి ఉంది. ఈ క్రమంలో రెండు వైపులా తవ్వకాలు పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు జరుగుతుండగా పైకప్పు కూలిపోయింది. ప్రాజెక్టు ప్రస్తుతం అంచనా వ్యయం 4,637 కోట్లు కాగా ఇప్పటి వరకూ 2,689 కోట్ల పనులు పూర్తయ్యాయి. 2026 నాటికి పూర్తవుతుందని అంచనా ఉంది. భౌగోళిక, సాంకేతిక కారణాలతో ఈ ప్రాజెక్టు నిరంతరం ఆలస్యం అవుతూనే ఉంది.

## మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో కేంద్రం సహకరించకుండా తెలంగాణకు చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మారింది. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆధారపడక తప్పలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి . కిషన్ రెడ్డిపై చేసినవి ఆరోపణలు కాదని, తనకు బీజేపీ మంత్రులతో పరిచాయాలున్నాయని, వాళ్లే చెప్పారని రేవంత్ అనడం మాట్లడటం రాజకీయ దుమారం రేపుతోంది.నిధులు విడుదల చేసి, మెట్రో విస్తరణకు సహకరిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేరు వస్తుందే కానీ, బీజేపీకి రాదు అని కిషన్ రెడ్డి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. అదే హైదరాబాద్‌లో మూసి ప్రక్షాళన ఎందుకు కనిపించడలేదన్నారు. మూసీ సుందరీకరణకు కేంద్రం నుంచి నిధులు రాకుండా, పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా కావాలనే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం సహకారం లేకుండా నిలిచిపోతున్నాయంటే దానికి ప్రధాన కారణం కిషన్ రెడ్డి మాత్రమేనని రేవంత్ ఆరోపించారు.



ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. మెట్రో విస్తరణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా కార్యచరణ మొదలుపెట్టింది. నిధులు కొరత ఉన్నప్పటికీ సొంత నిధులతోనైనా ముందుకు సాగేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. అయితే భూసేకరణతోపాటు మెట్రో విస్తరణకు అవసరమైన వేలకోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయి. అందులోనూ ఉచిత బస్సు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మెట్రోను విస్తరించడం భారంగా మెట్రో ముందుకు వెళ్లకుండా ఆపుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి చెందడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదంటూనే తీవ్ర స్థాయిలో విమర్శించారు.

మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో కేంద్రం నుంచి ఏమాత్రం సహకారం రాకపోవడానికి ప్రధాన కారణం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు రేవంత్. యూపిలో గంగా, గుజరజాత్‌లో సబర్మతి, ఢిల్లో యమున ఇలా అనేక నదులు ప్రక్షాళన చేసిన కేంద్రానికి సిఎం హెూదాలో ఉండి ఓ కేంద్రమంత్రిపై అందులోనూ ఇదే రాష్ట్రానికి చెందిన సినీయర్ బిజెపి నేతపై చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి.

హైదరాబాద్‌లో మూసీ పరివాహక ప్రాంత ఓటర్ల ఓట్లతో గెలిచిన కిషన్ రెడ్డి అదే మూసీ అభివృద్ధిని ఎందుకు ఓర్వలేకపోతున్నారని నిప్పులు చెరిగారు రేవంత్. కేవలం ఆరోపణలు చేయడమే కాదు, అదే పార్టీకి చెందిన మంత్రులు చెప్పారని అనడం మరింత అగ్గి రాజేసింది.

## మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

మొదటిపేజీ తరువాయి..

భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి భూపాలపల్లి లోయర్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని లోయర్ కోర్టు కొట్టివేయడంతో జిల్లా న్యాయస్థానంలో రాజలింగమూర్తి క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజలింగమూర్తి పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్‌రావుతో కలిపి ఆరుగురికి నోటీసులను జారీ చేసింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు పరిధి లేకున్నా పిటిషన్‌ను విచారణకు స్వీకరించిందని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమని కేసీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత విచారణ సందర్భంగా జిల్లా కోర్టు ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. ఫిర్యాదుదారు రాజలింగమూర్తి గత వారం హత్యకు గురయ్యాడు. విచారణ సందర్భంగా ఈ విషయం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెందిన తర్వాత ఇక ఆ పిటిషన్‌ను ఎలా విచారిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా పిటిషన్‌ను విచారించొచ్చని వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పును చదివి వినిపించారు. మేడిగడ్డ బ్యారేజీ వల్ల లక్షా 30వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్న విషయాన్ని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పీపీ వాదించారు. ఇందులో ప్రజాప్రయోజనం ఉన్న దృష్ట్యా పిటిషన్‌ను విచారించొచ్చని పీపీ వాదించారు. గతంలో ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం జిల్లా కోర్టుకు ఉత్తర్వులు జారీ చేసే అధికారం లేదని ఆ ఉత్తర్వులను కొట్టివేయాలని కేసీఆర్, హరీశ్ రావు తరఫు న్యాయవాది కోరారు. ఈ మేరకు హైకోర్టు తీర్పును చదివి వినిపించారు. రాజలింగమూర్తి ఫిర్యాదును భూపాలపల్లి లోయర్ కోర్టు కొట్టివేయగా ఫిర్యాదుదారు జిల్లా కోర్టును ఆశ్రయించారని ఈ పిటిషన్‌పై తీర్పును పున పరిశీలించాలని జిల్లా కోర్టు కింది కోర్టును ఆదేశించి ఉండాల్సిందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

## నిరుద్యోగ యువత
# తీవ్రంగా నష్టపోయింది

మొదటిపేజీ తరువాయి..

బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఊగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. స్థితికి రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.



తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణనను మరింత విస్తృతంగా అమలు చేస్తామని అన్నారు. కేసీఆర్‌పై తన విమర్శలను మరింత తీవ్రతరం చేసిన రేవంత్ రెడ్డి, ప్రజలు ఆయనను తిరస్కరించినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల తీర్పును గౌరవించకుండా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సేవను విడిచిపెట్టి ఫామ్ హౌస్ రాజకీయాల్లో మునిగిపోయారని, తెలంగాణ ప్రజలకు అతనిలో ఇక నమ్మకం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరు కూడా మార్చుకోవడం రాజకీయ దివాళా తీయడమేనని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ప్రజలు వాటిని గమనించి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.

## బీఆర్ఎస్ నేతలకు కనీస మానవత్వం లేదు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): ఎస్ఎల్‌బీసీ ప్రమాద స్థలి దోమలపెంటకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలకు మానవత్వం లేదని.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిరంతరం అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. తూఫ్రాన్ రైలు ప్రమాదంలో స్కూల్ విద్యార్థులు చనిపోతే కేసీఆర్ కనీసం వెళ్లి పరమర్శించలేదని విమర్శించారు. మీరు చేయని పనులు మేము చేస్తున్నామని.. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరం కలిసికట్టుగా ఉండాలన్నారు. ఆపదలో ఉన్నవారికి మనోధైర్యం ఇవ్వాలని, సురక్షితంగా తీసుకురావడానికి సలహాలు ఇవ్వాలన్నారు. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదని.. అందరినీ బయటకు తెచ్చిన తర్వాత మళ్లీ పనులు మొదలు పెడతామని.. ఆ తర్వాత బీఆర్ఎస్ వాళ్ల సంగతి చెబుతామన్నారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) ఎస్ఎల్‌బీసీని నిర్లక్ష్యం చేసిందని, మేము దాన్ని పూర్తి చేయాలని భావిస్తే ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందులో చిక్కుకున్న 8 మంది క్షేమంగా బయటకు రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. సొరంగం గురించి, ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదన్నారు. పదేళ్లు సొరంగాన్ని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని.. కాళేశ్వరంలో చిన్న చిన్న సొరంగం పనులకు ఎంతో మంది చనిపోయారని, కాళేశ్వరంలో చనిపోతే బీఆర్ఎస్ నేతలు ఏమైనా రెస్క్యూలు చేశారా అని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

## హరే కృష్ణ హెరిటేజ్ టవర్ ప్రాజెక్టుకు శ్రీ నర్సింగ్ క్లాత్ ఎంపోరియం ఉదారంగా విరాళం

హైదరాబాద్, ఫిబ్రవరి 24 , 2025 : హరేకృష్ణ హెరిటేజ్ టవర్ ప్రాజెక్ట్, హరే కృష్ణ మూవ్మెంట్, హైదరాబాద్ (%ఎఖవీ-ఎ%) ద్వారా రూపొందించబడిన రాబోయే సాంస్కృతిక మరియు వారసత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్, శ్రీ నర్సింగ్ క్లాత్ ఎంపోరియం ప్రైవేట్ లిమిటెడ్ నుండి విరాళాన్ని అందుకుంది. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంజయ్ సింఘానియా మరియు డైరెక్టర్ రవికాంత్ సింఘానియా నేతృత్వంలోని ప్రసిద్ధ మరియు ప్రముఖ వ్యాపార సంస్థ ఈ ప్రాజెక్ట్ కోసం ఉదారంగా రూ. 17,00,000 (పది హేడు లక్షల రూపాయలు) విరాళంగా ఇచ్చింది. సామాజిక మరియు సాంస్కృతిక అభివృద్ధికి తోడ్పాటునందించడంలో తమ సంస్థ యొక్క అంకితభావాన్ని తెలియచేస్తూ, ఈ విరాళాన్ని హరే కృష్ణ మూవ్మెంట్ హైదరాబాద్ ప్రెసిడెంట్ శ్రీ సత్య గౌర చంద్ర దాస ప్రభుజీ (%వీ.ఎవఎష్ట్ర, ××ు% చెన్నై) గారికి అందించారు. తాజా విరాళంతో కలిపి మొత్తం 42 లక్షల రూపాయలను నర్సింగ్ క్లాత్ సంస్థ వారు ఆర్థిక సంవత్సరం 2024-2025కి గాను, హరే కృష్ణ హెరిటేజ్ టవర్ ప్రాజెక్ట్ కోసం అందించారు.

హరేకృష్ణ మూవ్మెంట్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ సత్య గౌర చంద్ర దాస ప్రభుజీ, శ్రీ నర్సింగ్ క్లాత్ ఎంపోరియం ప్రైవేట్ లిమిటెడ్ వారి ఉదార విరాళానికి తన హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లడంలో ఇటువంటి సేవల యొక్క అమూల్యమైన పాత్రను శ్రీ సత్య గౌర చంద్ర దాస ప్రభుజీ కొనియాడారు. భారతదేశం యొక్క గొప్ప ఆధ్యాత్మిక వారసత్వాన్ని పెంపొందించి, సంరక్షించడంలో సమిష్టి బాధ్యతను నొక్కి చెప్పారు.

## వంటనూనెల వినియోగం తగ్గించండి

### ఊబకాయంపై ప్రధాని మోడీ ఆందోళన
### ప్రజల్లో అవగాహన కోసం పదిమంది నామినేట్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(సాక్ష్యం): దేశంలో ఊబకాయ సమస్య పెరిగిపోతుందని.. దీనిపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే.. వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పది మంది ప్రముఖులను నామినేట్ చేశారు. వారిలో ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్, గాయకురాలు శ్రేయోఘోషల్ కూడా ఉన్నారు. ఆదివారం జరిగిన మన్‌కీబాత్ 119వ ఎపిసోడ్ కార్యక్రమంలో మోడీ ఊబకాయ సమస్య గురించి ప్రస్తావించారు. 'గత కొన్నేళ్లుగా దేశంలో ఊబకాయ సమస్య పెరిగిపోతుంది. ముఖ్యంగా చిన్నారుల్లో ఈ సమస్య పెరిగిపోతోంది. ఈ సమస్యను అధిగమించాలంటే తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. గత కొన్నేళ్లుగా ఊబకాయం కేసులు రెట్టింపయ్యాయి. ఈ గణాంకాలు ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఎనిమిది మందిలో ఒక్కరైనా ఊబకాయ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే ప్రతినెలా పదిశాతం వంట నూనె వినియోగాన్ని తగ్గించాలి. ఈ చిన్న మార్పు ప్రజారోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతుంది. మీ ఆహారపు అలవాట్లు మిమ్మల్ని ఫిట్‌గా ఉంచుతాయి. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు.. ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించేందుకు క్యాంపెయిన్ నిర్వహించాలి' అని ఆయన అన్నారు. ఌగా, ఈ క్యాంపెయిన్‌కు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా, జమ్మూ కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా, యువ షూటర్ మను బాకర్, వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, ప్రముఖ నటులు దినేశ్‌లాల్ యాదవ్, ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్, మాధవన్, గాయకురాలు శ్రేయా ఘోషల్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, రాజ్యసభ ఎంపి సుధామూర్తి అను ప్రధాని మోడీ నామినేట్ చేశారు. ఈ మేరకు వీరి పేర్లను మోడీ ఎక్స్ పోస్టులో వెల్లడించారు.

## దంపతులపై దాడి.. బంగారం చోరీ

కరీంనగర్,ఫిబ్రవరి24(సాక్ష్యం): కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో భారీ చోరీ జరిగింది. ఓ ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు దంపతులపై దాడి చేసి.. దాదాపు 70 తులాల బంగారం, రూ.8 లక్షల నగదు దోచుకెళ్లారు. ఈ ఘటన ప్రతాపవాడలో చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లోకి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించారు. ఇంట్లోని దంపతులపై కత్తితో దాడి చేసి సొమ్ముతో పరారయ్యారు. ఈ దాడిలో మహిళ గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. బాధితురాలిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## కెసిఆర్ ఇంటర్‌నెట్ సెంటర్ ఏర్పాటు

### మానుకోట జిల్లాలో ఎమ్మెల్సీ కవిత ప్రారంభం

మహబూబాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): మాజీ సీఎం కేసీఆర్ వీరాభిమాని, దివ్యాంగుడైన చిర్రా సతీశ్ జిరాక్స్ సెంటర్‌ను ఎమ్మెల్సీ కవిత సోమవారం ప్రారంభించారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగుడైన సతీశ్‌కు ఆర్థికంగా చేయూతనందించిన కవిత.. నేడు 'కేసీఆర్' ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్‌ను ఆరంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, మాజీ ఎంపీ మలోత్ కవిత పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామానికి చెందిన ఉద్యమ కారుడు చిర్ర



లింగన్న కుమారుడు సతీష్. సతీశ్‌కు చిన్నప్పటి నుంచి కేసీఆర్ అంటే ప్రాణం. 2001లో టీఆర్ఎస్ స్థాపించిన నాటి నుంచి కార్యకర్తగా ఉన్నాడు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. ఆర్థిక ఇబ్బందులు, అంగవైకల్యాన్ని ఎదిరించిన సతీష్ డిగ్రీ పూర్తి చేశారు. బీఆర్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. 2025 ఫిబ్రవరి 17న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా.. ఇంటర్నెట్ సెంటర్ ద్వారా తనకు స్వయం ఉపాధికి కల్పించాలని ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు. సతీష్ విజ్ఞప్తికి కవిత వెంటనే స్పందించి.. సాయం చేస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల్లోనే సొంతం ఖర్చులతో ఇంటర్నెట్ సెంటర్‌ను ఏర్పాటు చేయించారు. ఈ ఇంటర్నెట్ సెంటర్‌కు కేసీఆర్ పేరును సతీశ్ పెట్టుకున్నాడు. జిల్లా పర్యటనలో భాగంగా నేడు 'కేసీఆర్' ఇంటర్నెట్ సెంటర్‌ను ప్రారంభించారు. ఇంటర్నెట్ సెంటర్ ఏర్పాటుపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. 'కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టు. కార్యకర్తలకు అండగా ఉండడం కేసీఆర్ గారు మనకు నేర్పిన బాధ్యత. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త, కేసీఆర్ గారి వీరాభిమాని చిర్రా సతీష్ గారికి స్వయం ఉపాధి కల్పించడం నా బాధ్యతగానే భావించా. కార్యకర్తలు, వారి కుటుంబాలకు అన్ని రకాల మద్దతు ఇవ్వడంలో ముందుండే ఏకైక పార్టీ బీఆర్ఎస్. సతీష్ కేసీఆర్ ఇంటర్నెట్-జిరాక్స్ సెంటర్‌ను ప్రారంభించే అవకాశం నాకు కలగడం సంతోషంగా ఉందని కవిత పేర్కొన్నారు. తనకు ఇంత పెద్ద సాయం చేసిన కవితకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్, కవితలకు తన కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని చెప్పుకొచ్చాడు.

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

మొదటిపేజీ తరువాయి..

నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందున్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్‌లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ - జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.



## షెడ్యూల్ వచ్చేసింది

మొదటిపేజీ తరువాయి..

షెడ్యూల్‌ను విడుదల చేసింది. మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్‌లు బీఆర్ఎస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎగ్గె మల్లేశం మాత్రం కొద్ది నెలల క్రితమే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా సహన్ ఎమ్ఐఎమ్ నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యేల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. తెలంగాణలోనూ ఐదుగురు ఎమ్మెల్సీలు పదవీ కాలం ముగుస్తోంది. మహమ్మూద్ ఆలీ, సత్యావతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యగ్గే మల్లేశం, మీర్జా రియాజుల్ హస్సేన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. వీరిలో నలుగురు బీఆర్ఎస్ కు చెందిన వారు.. ఒకరు మజ్లిస్ కు చెందిన వారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బలా బలాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఒక సీటును మజ్లిస్ సాయంతో గెలుచుకోవచ్చు. అంటే బీఆర్ఎస్ ఒక్క సీటు లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడం ఆ పార్టీకి మైనస్. మజ్లిస్ కు కాంగ్రెస్ పార్టీ ఓ సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అద్దంకి దయాకర్ , జీవన్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, బస్వరాజ్ సారయ్య పేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ తరపున ఎవరికి చాన్సిస్తారన్న దానిపై ఇంకా ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరగడం లేదు. కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. యనమల, జంగా కృష్ణమూర్తి , డి.రామారావు, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు పదవీకాలం మ్మగుస్తోంది. వీరిలో ఒక్క జంగా కృష్ణమూర్తి తప్ప అందరూ టీడీపీకి చెందిన వారే. అయితే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. ఐదుగురు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీల పదవి కాలం ముగుస్తోంది. ఇప్పుడు ఐదు ఎమ్మెల్సీ సీట్లు కూటమికే దక్కనున్నాయి. ఐదు సీట్లలో ఒకటి జనసేన పార్టీకి ఇంతకు ముందే ఖరారు చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి, పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఈ ఎమ్మెల్సీ సీటును ప్రకటించారు. తర్వాత ఆయనను మంత్రి వర్గంలోకి కూడా తీసుకోనున్నారు. బీజేపీకి ఏమైనా ఎమ్మెల్సీ సీట్లను కేటాయిస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఇటీవల రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి రాజ్యసభ సీటును బీజేపీకి కేటాయించే అవకాశం ఉంటే.. మిగిలిన నాలుగు ఎమ్మెల్సీ సీట్లను తెలుగుదేశం పార్టీ నాయకులకు కేటాయించే అవకాశం ఉంది.

## రాష్ట్రంలో ఆమ్జెన్ రూ.1600 కోట్ల పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు.2025 నాటికి




కంపెనీ విస్తరణలో భాగంగా %వి%200 మిలియన్ల (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో ఆమ్జెన్ మరిన్ని పెట్టుబడులకు ప్లాన్ చేస్తోంది. అమెరికాలో అతిపెద్ద కంపెనీ అయిన ఆమ్జెన్ బయో ఫార్మా రంగంలో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టింది. అమ్జెన్ తమ మెడిసిన్ శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐ, డేటా సైన్స్ తో డిజిటల్ సామర్థ్యాలను ఈ కొత్త సైట్ అందిస్తుందని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు

### 3 రోజులపాటు వైన్స్ షాపులు, బార్లు బంద్

హైదరాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): తెలంగాణలోని మందు బాబులకు షాకింగ్ న్యూస్. రేపట్నుంచీ మూడు రోజులు పాటు వైన్స్ షాపులు, బార్లు క్లోజ్ చేయనున్నారు. ఫిబ్రవరి 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27న సాయంత్రం 4 గంటల వరకు లిక్కర్ షాపులు మూసివేయనున్నారు. మెదక్ %-% నిజామాబాద్ %-% ఆదిలాబాద్ %-% కరీంనగర్ లలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా.. నల్గొండ -ఖమ్మం - వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27న జరగనున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా పోలింగ్ జరిగే ఉమ్మడి ఏడు జిల్లాల పరిధిలో మద్యం దుకాణాలు బంద్ అవుతాయి. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనుంది ఈసీ. హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో మినహా మిగిలిన చోట మద్యం షాపులు యథాతథంగా తెరుచుకుంటాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కారణంగా కేవలం కొల్లూరు, ఆర్సీ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ మూడు రోజులపాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులలో పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా మద్యం విక్రయించినా, మద్యం సరఫరా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మద్యం షాపుల నిర్వాహకులను పోలీసులు హెచ్చరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధి లోని కొన్ని పోలీస్ స్టేషన్లు సైతం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి వస్తాయని తెలిసిందే.

## ప్రభుత్వ ఉద్యోగులకు సాధారణ సెలవు

### ఎన్నికల వేళ రిటర్నింగ్ అధికారి కీలక ఆదేశాలు

హైదరాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): తెలంగాణలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో.. ఈ నెల 27న .. మెదక్ - నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగుల కోసం రిటర్నింగ్ అధికారి కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో వెల్లడించారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని ఆదేశాలలో వెల్లడించారు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి ఇవ్వాలని, ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పనిచేస్తున్న వారికి వెసులుబాటు ఇవ్వాలని కూడా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పమేలా సత్పతి కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా.. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు చేయాలని ఆదేశించారు. డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.అయితే.. ముఖ్యంగా.. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ.. తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకొవాలని కలెక్టర్ పమేలా సత్పతి కీలక ఆదేశాలు జారీ చేశారు. దీని కోసం ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొవాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.

## కుంభమేళా తిరుగు ప్రమాణంలో ప్రమాదం

### మృత్యువాత పడ్డ జహీరాబాద్ ఇరిగిషన్ డిఇ దంపతులు
### ప్రమాదంలో కారు డ్రైవర్ కూడా మృతి

వారణాసి/సంగారెడ్డి,ఫిబ్రవరి24(సాక్ష్యం): మహాకుంభమేళాకు వెళ్లివస్తూ తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. వీరంతా సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తించారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకోవడంతో ఎంతో మంది భక్తులు తరలివెళ్లి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేస్తున్నారు. అందరిలాగే సంగారెడ్డి జిల్లాకు చెందిన కొందరు భక్తులు మహాకుంభమేళాకు వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాలు ఆచరించారు. మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించడంపై వారంతా ఎంతో భక్తిపారవశ్యంతో మునిగిపోయారు. తిరిగి సొంత జిల్లాకు వెళ్లేందుకు పయనమయ్యారు. కానీ అంతలోనే అనుకోని ఘటన పెను విషాదాన్ని నింపింది. వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారణాసి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సంగారెడ్డి జిల్లా వాసులు మృత్యువాతపడ్డారు. కుంభమేళాకు వెళ్లి వస్తుండగా భక్తులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. రోడ్డుపై వస్తుండగా వారికి ఎదురుగా ఉన్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే సమయంలో అటుగా వస్తున్న టిప్పర్‌ను కారు బలంగా ఢొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో జహీరాబాద్ ఇరిగేషన్ డీఈ వెంకటరామిరెడ్డి (46), భార్య విలాసిని (40) మృతి చెందారు. అలాగే కారు డ్రైవర్ మల్లారెడ్డికి కూడా మృత్యువాతపడ్డారు.

## రైతుల కష్టాలు చూస్తుంటే బాధేస్తుంది

### రైతుల కష్టాలపై కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర : హరీశ్‌రావు

హైదరాబాద్,ఫిబ్రవరి24(సాక్ష్యం): రాష్ట్రంలో రైతుల కష్టాలు చూస్తుంటే బాధ కలుగుతుందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న మహబూబాబాద్ జిల్లాలో యూరియా పంపిణీ కోసం పోలీసులు టోకెన్లు జారీ చేస్తే.. నేడు జగిత్యాలలో రైతులు పాస్ బుక్కులు, ఆధార్ కార్డులు క్యూలో పెట్టిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని రైతుల కన్నీళ్ల కడగండ్లను కాంగ్రెస్ సర్కార్ పునరావృతం చేస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో రైతే రాజుగా ఉన్న తెలంగాణలో రైతన్నను నట్టేట ముంచి, నడి రోడ్డు మీదకు తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని హరీశ్‌రావు విమర్శించారు. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. యూరియా కోసం రైతులు మండుటెండల్లో తంటాలు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్ అని దగా చేసి, రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పేరుతో మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కంట నీరు పెట్టిస్తున్నరని అన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతాంగానికి అవసరమైన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

మొదటిపేజీ తరువాయి..

తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రోటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. అంతేకాకుండా. .'ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు



ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి. 90? కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వలేని కారణంగా కాలేజీల సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు పెరగడంతో ఆయా కాలేజీల నిర్వహణ కూడా భారంగా మారింది. సరైన వేతనాలు చెల్లించలేకపోవడంతో..విద్యా ప్రమాణాలు కూడా దెబ్బతింటున్నాయి. ఇది రాష్ట్ర విద్యావ్యవస్థకే పెనుసవాల్‌గా మారే పరిస్థితులను సృష్టిస్తోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంవల్ల సామాన్య, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా.. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరపకుండా కాలేజీ యాజమాన్యాలను పాలకపార్టీ నాయకులు చుట్టూ తిప్పుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్లియర్ చేస్తామని మీరు హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మీరు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసింది. మీ సభలకు పెద్దమొత్తంలో తరలిరావాలని, కళాశాలలు మూసేసి.. సిబ్బందిని తీసుకురావాలని, లేకుంటే ఇబ్బంది పడతారని ఆయా జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మీ ప్రభుత్వ అసమర్థత కారణంగా ఇప్పటికే తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్న కాలేజీ యాజమాన్యాలు.. ఇప్పుడు మీ కార్యక్రమం కోసం బెదిరింపులు ఎదుర్కొంటుండటం దురదృష్టకరం అన్నారు.

ఇది కాకుండా.. ఏప్రిల్, మే నెలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామని మీరు కాలేజీ యాజమన్యాలను మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ పార్టీ గట్టెక్కడానికే.. మీరు ఇలాంటి చర్యలకు పూనుకోవడం ముఖ్యమంత్రి పదవికి ఏ మాత్రం శోభను ఇవ్వదని గుర్తుంచుకోవాలి. మీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలి. అదే విధంగా.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఖఖీఅ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలి. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను.' అని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి ఆశ చూపి 14 నెలలుగా ఒక్కొక్కరికి రూ.56 వేలు బకాయిపడి యువతను దగా చేశారు. ఏమాత్రం నిజాయతీ ఉన్నా యుద్ధ ప్రాతిపదికన ఆ బకాయిలు విడుదల చేయాలి. నేడే రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును కాలేజీ యాజమాన్యాల ఖాతాల్లో జమ చేయాలి. ఇవన్నీ విడుదల చేసిన తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల ఫిబ్రవరి 24(సాక్ష్యం);** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం లో ఇటీవల కాలంలో మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించి పాకాల నరేష్ 20వేలు,జనపాల చిన్న ముత్తమ్మ పది వేలు,మర్రి రాములమ్మ పది వేలు,అంతటి చంద్రయ్య పది వేలు, దోటి మల్లమ్మ పది వేలు,బిస్మిల్లా భీ పది వేలు చొప్పున అరు కుటుంబాలకు 70 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఈ కార్యక్రమమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి,మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్,
ఉద్యమ నాయకులు జనపాల శ్రీను,యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను,కురుపటి లింగయ్య, పాకాల దినేష్,మర్రి రమేష్,నడింపల్లి గోపాల్, వెలిమి నేటి హరీ ప్రసాద్, మేడబోయున శ్రీను,ట్రస్ట్ సభ్యులు ఉ య్యాల నరేష్,నడింపల్లి నర్సింహ,అనంతుల శంకర్, మందుగల కుమార్,జనపాల జానయ్య,కోరబోయున లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూకల రంగారావును పరామర్శించిన పోదెం





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 24 ,(సాక్ష్యం న్యూస్ ):** పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు మాతృమూర్తి నూకల వీరరాఘువమ్మ సోమవారం మృతి చెందారు . విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పో దేం వీరయ్య , ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మానుకోట పార్లమెంట్ ఇంచార్జి ఆరీఫ్ పాషా ఆయన కుటుంబాన్ని పరామర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని అన్నారు. వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరారు.

ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అ ధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వర రావు , నియోజకవర్గ నాయకులు య డవల్లి కృష్ణ, జిల్లాఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి వీర బాబు, భద్రాద్రి జిల్లా ఎన్ ఎస్ యు ఐనాయకులు పొ డుతూరి ఈశ్వర్ నందు , యువసైన్యం సభ్యులు ,తది తరులు, పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్:నియోజకవర్గంఫిబ్రవరి 24(సాక్ష్యం న్యూస్ )** శంకరంపేట్ మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ గ్రామం లో శివాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోల్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిచారు.అనంతరం ఎమ్మెల్యే గారికి సత్తేగామ మల్లయ్య మనేయ్య గారు ఎమ్మెల్యే గారిని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు మక్త లక్ష్మాపూర్ ఏక్స్ ఎంపీటీసీ స్వప్న శ్రీనివాస్ మరి యు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాళ్ గౌడ్. సంతు సెట్. అంజి రెడ్డి. గోవిందరావు పటేల్. పోచయ్య. సత్య నారాయణ. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పల్గొనడం జరిగింది

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




### డీఈఓ ఆఫీసుల ముందు పిడిఎస్ యు ధర్నా

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తుగా అడ్మిషన్లు, అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆలువా నరేష్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్, హన్మకొండ డీఈవో ఆఫీసు ల ముందు పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వరంగల్ డిఈఓ ఎం. జ్ఞానేశ్వర్, హన్మకొండ డిఇఓ ఆఫీసులో సూపరింటెండెంట్ కు అందజేశారు.ఈ సందర్భంగా నరసింహారావు, అలువాల నరేష్ లు మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార దృక్పథమే ధ్యేయంగా ప్రభుత్వా నిబంధనలను ఉల్లంఘించి ముందస్తు అడ్మిషన్లు, అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం అరికట్టకుండ ఉండటంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఒక స్కూల్ పేరిట పర్మిషన్ తీసుకొని అదనపు బ్రాంచీలు అదనపు సెక్షన్లను ఏర్పాటు చేసుకొని వాటికి టెక్నో ఈ-టెక్నో మెడిసిన్ ఐఐటి ఫౌండేషన్ అంటూ తోక పేర్లు పెట్టుకొని విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతు న్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముందస్తు అడ్మిషన్ల కు, అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు రాష్ట్ర నాయకులు కావ్య , జిల్లా నాయకులు వినయ్ అజహారుద్దీన్ , గణేష్ , ప్రదీప్ , రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కను వినియోగించుకున్న ఉద్యోగులు



**మెదక్ జిల్లా ప్రతినిధి 24 ఫిబ్రవరి సాక్ష్యం:** పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో 118 ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించాల్సి ఉండగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో 65 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఓటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను నోడల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ నవీన్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మహా జాతరకు రాజన్న క్షేత్రం ముస్తాబు







* రూ.2.39 కోట్లతో భారీ ఏర్పాట్లు పూర్తి జరుగుతున్నాయి
* 1500 మంది పోలీసులు, భారీగా సీసీ కెమెరాలతో బందోబస్తు
* మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు
* తరలిరానున్న లక్షలాది భక్తులు
* స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు

**వేములవాడ, ఫిబ్రవరి 24, (సాక్ష్యం):** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుండి మహాశివరాత్రి జాతర ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆలయాధికారులు రూ.2.39 కోట్లతో ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఆధ్యాత్మికతకు అద్దం పట్టేలా మహా జాతర వేడుకలను నిర్వహించనున్నారు. దేవాదాయశాఖ, జిల్లా ఉన్నతాధికారులు జాతరను అత్యంత ప్రతిష్టగా తీసుకుని విజయవంతం చేయడానికి సిద్ధమయ్యారు. మహా జాతరలో 4 లక్షలమందికి పైగా భక్తులు వస్తారనే అంచనాలతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రాజన్న ఆలయంలో భక్తులకు దర్శనాల కోసం ఆలయంలో ఉన్న కిలోమీటర్ల మేర క్యూలైన్లు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఆలయ గోపురాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణం గుడి చెరువు ప్రాంతాల్లో భక్తులకు నీడ కల్పించేందుకు షామియానాలు వేయించారు.
అన్ని ప్రభుత్వశాఖల సమన్వయంతో జాతర వేడుకలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. భక్తులకు వైద్యం, శాంతిభద్రతలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వసతిగదులు, రవాణా సౌకర్యాలు, దర్శనాలు ఇతర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి చేపట్టారు.జాతరకు వచ్చే భక్తులకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలను అందించనున్నారు. ప్రాథమిక వైద్యచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తిప్పాపూర్, జగిత్యాల ప్రయాణ ప్రాంగణాలు, నాంపల్లిగుట్ట, అమ్మవారి కాంప్లెక్స్, ఈవో కార్యాలయం, ఆలయ ప్రధానద్వారం, వైద్యశాలలో అత్యవసచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 104, 108 వాహనాలతో పాటు రెండు బైక్ అంబులెన్స్లను ఆలయపరిసరాల్లో అందుబాటులో ఉంచుతున్నారు. రాజన్న ఆలయ యంత్రాంగం ఏడు చోట్ల భక్తులకు సహాయకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తిప్పాపూర్ బస్టాండ్, వంతెన వద్ద, జగిత్యాల బస్టాండ్, ఆలయం ముందు, ఆలయం ప్రచారశాఖ, పార్కింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల వద్ద సహాయకేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.జాతరకు వచ్చే భక్తులకు వాహనాలు నిలిపేందుకు పలుచోట్ల ఖాళీ స్థలాలను సిద్ధం చేశారు. గుడిచెరువులో 25 ఎకరాల విస్తీర్ణంలో వీఐపీ, సాధారణ భక్తులకు వేర్వేరుగా పార్కింగ్లు ఏర్పాటు చేశారు. జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో, మున్నూరు కాపుసత్రం పక్కన, శాత్రాజుపల్లిరోడ్డులో, వేములవాడ మార్కెట్ యార్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బైపాస్ రోడ్డులో పలు స్థలాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు.భక్తుల దాహార్తిని తీర్చేందుకు రద్దీగా ఉండే ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడకు ఆర్టీసీ బస్సులను నడిపేందుకు రవాణాశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల కోసం జగిత్యాల బస్ స్టాండ్ ప్రాంతం, వేములవాడ ప్రధాన బస్టాండ్ల నుంచి ఆర్టీసీ సేవలను అందించనున్నారు. సికింద్రాబాద్ బస్టాండ్ నుంచి రోజూ ఒక్కబస్సు, జాతర ప్రత్యేకబస్సులు, సాధారణ బస్సులను నడిపిస్తారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, బోధన్, కామారెడ్డిల బస్టాండ్ల నుంచి నిర్విరామంగా నడిపించనున్నారు.

### మహాశివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత

ఈ నెల 25,26,27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతర సందర్భంగా పోలీస్ శాఖ తరుపున సుమారు 1500 పోలీస్ అధికారులు, సిబ్బంది తో ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో బందోబస్తు లో ఉంటే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వివిధ శాఖల సమన్వయంతో సుదూర ప్రాంతాల నుండి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో రాజన్న దర్శన అయ్యేలా చర్యలు చేపట్టారు. పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉండే అధికారులు ,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.

### మహాశివరాత్రి ప్రత్యేక పూజలు

25 మంగళవారము ఉ 5-00 గం లకు శ్రీ లక్ష్మి గణపతిపూజ, ప్రాతఃకాల పూజరా 7-00 గం॥లకు రాష్ట్ర ప్రభుత్వం వారిచే శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రముల సమర్పణ.రా 7-30 ని॥లకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రముల సమర్పణ.రా 9-00 గం॥లకు నిశీపూజ అనంతరము భక్తుల సౌకర్యార్థములఘు దర్శనము, కోడెమొక్కుబడి కొనసాగించబడును.తేది: 26-02-2025 బుధవారము మహాశివరాత్రి పర్వదినము రోజున భక్తులకు శ్రీస్వామి వారి లఘు దర్శనమురా 11-00 గంల నుండి తె 1-30 ని॥ల వరకు పురజనులకు సర్వదర్శనం. తెగం॥01-30 నిల నుండి తె 2-30 ని॥ల వరకు దాతలు, స్థానిక అధికారులకు దర్శనం.తెగం 03-30 ని ల నుండి తె 3-40 గం॥ల వరకు ఆలయ శుద్ధి-మంగళవాయిద్యాలు.తెగం॥03-40 నిల నుండి తె 4-20 ని ల వరకు వరకు సుప్రభాతం.ఉగం 04-30 ని ల నుండి ఉ 6-00 గంల వరకు ప్రాతఃకాల పూజ అనువంశిక అర్చకుల దర్శనము.సాగం॥06-05 ని॥లకు శ్రీ స్వామివారి కళ్యాణమండపంలో మహాలింగార్చన.రాగం 11-35 నిలకు : లింగోద్భవ కాలమందు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించనున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓటు వేయండి

* న్యాయవాదులకు ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ కోసం కృషి చేస్తా
* మీ అందరి కృషి, సహకారంతోనే ఎమ్మెల్యేగా గెలుపొందాను
* న్యాయవాదుల ఇండ్ల స్థలాలు, భవన నిర్మాణం కొరకు కృషి చేస్తా
* అభివృద్ధిని చూసి వూట్కూరి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి
* మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 సాక్ష్యం :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 14 నెలల్లోనే చేసిన అభివృద్ధి మీరందరు చూస్తున్నారని... 14 నెలల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయిన తరువాత వచ్చిన ఎన్నికలు ఎమ్మెల్సీ ఎన్నికలు కావడం... ఈ ఎన్నికలు ఎంతగానో కీలకంగా కానున్నాయని... ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి పట్టభద్రుల ఎన్నికల్లో మేధావులు ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మెదక్ కోర్ట్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయవాదులకు ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ కోసం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతానని ఆయన పేర్కొన్నారు. అందరి కృషి, సహకారంతోనే నేను ఎమ్మెల్యేగా గెలుపొందానని, గెలుపొందిన 14 నెలల్లోనే మెదక్ జిల్లాకు మెడికల్ కళాశాలను, నర్సింగ్ కళాశాలతో పాటు ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి కొరకు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. అంతే కాకుండా న్యాయవాదుల ఇండ్ల స్థలాలు, న్యాయవాదుల సముదాయ భవనం నిర్మాణం కొరకు కృషి చేస్తానని ఆయన హామినిచ్చారు. ఈ నెల 27న జగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీరందరూ మొదటి ప్రాధాన్యత ఓటుగా రెండవ నెంబర్ అయినటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, సెక్రేటరీ శ్రీపతి రావు, సీనియర్ న్యాయవాదులు పోచయ్య, రవీందర్, న్యాయవాదులు జీవన్ రావు, బాలయ్య, లక్ష్మణ్ కుమార్, గణేశ్, చిరంజీవి, శ్రీనివాస్ శోభన్ గౌడ్, ఫజల్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి, పరుశురాం గౌడ్, శేరి మహేందర్ రెడ్డి, హఫీజ్ మోల్సాబ్, శంకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై బీరప్ప,మల్లన్న స్వాముల ఆశీస్సులు ఉండాలి



నీలం మధు ముదిరాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి 24 ఫిబ్రవరి సాక్ష్యం:** బీరప్ప, మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ బీరప్ప, మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు పుల్ల కృష్ణ, చిల్వారి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు అశోక్, సంజీవ్, దానయ్య, సందీప్ యాదవ్, ప్రవీణ్, కృష్ణ చారి, మల్లేష్,రాజు,కాలి,శంకర్, ప్రవీణ్, దత్తు, నందు, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండును సందర్శించిన ఎమ్మెల్యే

### డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి..



**నారాయణఖేడ్ నియోజకవర్గం ఫిబ్రవరి 24(సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మంగల్ పేట్ లో బస్టాండును సందర్శించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే ప్రయాణికులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ప్రయాణికులకు కావలసిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేయాలని, మరియు బస్టాండ్ ఆవరణ మొత్తం శుభ్రంగా ఉంచుకోవాలని బస్టాండ్ సిబ్బందులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, పండు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ దేశాల సివిల్ సర్వీస్ అధికారులకు అతిధి ఉపన్యాసం



**మెదక్ జిల్లా ప్రతినిధి 24 ఫిబ్రవరి సాక్ష్యం** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (NCGG) ఆధ్వర్యంలో సౌత్ ఈస్ట్ ఆసియా మరియు ఇండియన్ ఓసియన్ రీజన్ కు సంబంధించిన దేశాల యొక్క సివిల్ సర్వెంట్స్ కు స్థానిక పాలనలో సామర్థ్యాల పెంపు అనే అంశంపై శిక్షణను ను ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఆహ్వానించి స్థానిక పాలన లో సమర్థ్యాల పెంపుపై వివిధ దేశాల సివిల్ సర్వెంట్లకు అతిధి ఉపన్యాసం ను ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ మన రాష్ట్రంలో అమలవుతున్న స్థానిక పాలన పై సుదీర్ఘంగా తన అనుభవాలను పంచుకో వడం జరిగిందన్నారు. ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.వాళ్లందరికీ కొన్ని విలువైన సలహాలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.గత సంవత్సరం కూడా జిల్లా కలెక్టర్ బంగ్లాదేశ్ స్థాయి సివిల్ సర్వీస్ అధికారులకు ఢిల్లీ లోమరియు ట్రైనీ సివిల్ సర్వీసు అధికారులు కు ముస్సోరి ఐఏఎస్ అకాడమీ లో అతిథి ఉపన్యాసం ఇస్తూ తన అనుభవాలను పంచుకోవడం జరిగిందని తెలిపారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన బేడ బుడగజంగాలు

**చిట్యాల ఫిబ్రవరి 24(సాక్ష్యం);** బేడ బుడగజంగాల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించి బేడ బుడగ జంగాలను బీసీ ఏ లో చేర్చేందుకు కృషిచేసిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను శాలువా తో సత్కరించి ధన్యవాదాలు తెలియజేసిన నకిరేకల్ నియోజకవర్గం బేడ బుడగజంగాల నాయకులు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సల్ల రాజు,సల్ల నరేష్,సల్లా లక్ష్మణ్,కళ్లెం మైసయ్య,ఎడవల్లి నరేష్,స్వామి, సల్ల రామచంద్,శిరిశాల రామాంజనేయు లు,పర్వతం స్వాములయ్య,పర్వతం సతీష్, శిరీషాల వెంకట్,కళ్లెం రామస్వామి, సల్ల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# నలందా విద్యాలయ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్న ఘనంగా వేడుకలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా పట్టణంలోని నలంద విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.2008-09 బ్యాచ్ విద్యార్థులు 16 ఏళ్లు పూర్తి కావడంతో, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు.వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన 48 మంది పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలుసుకొని అల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి జ్యోతిని వెలిగించి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దివంగత గురువులు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి సార్ తోటి విద్యార్థి లక్ష్మి నారాయణ ల ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు.దివంగత గురువుల జ్ఞాపకాలను నెమరేసుకుని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు భావోద్వేగానికి గురయ్యారు. పలువురు విద్యార్థులు గతంలో చదువుతో పాటు సంస్కారాన్ని నేర్పించిన గురువులకు ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఉపాధ్యాయులందరిని విద్యార్థులు అందరూ శాలువాలు, బహుమానాలతో సన్మానించి ప్రతి ఉపాధ్యాయునికి ఒక మొక్కను అందించడం జరిగింది.

## నూతన రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



సాక్ష్యం న్యూస్, శివంపేట. శివంపేట మండల కేంద్రంలోనీ ఉసిరిక పల్లి నుంచి వెల్దుర్తి వరకు నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా మాజీ కోఆప్షన్సభ్యులు మన్సూర్, శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, శివంపేట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్ బాయ్, మండల బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహేందర్ రెడ్డి, యాదగౌడ్, మరియు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాంబండ యాదవుల సంఘం కోరిక మేరకు

# బోరు మోటర్ అందజేసిన సంఘ సేవకులు



* తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!
* ఎమ్మెల్యే చేతుల మీదుగా బోరు మోటర్ ప్రారంభోత్సవం!!

సాక్ష్యం న్యూస్, శివంపేట: శివంపేటమండల కేంద్రంలోని పాంబండా గ్రామంలో యాదవుల సంఘం కోరిక మేరకు మల్లన్న గుడి దగ్గర, ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి, పబ్బ మహేష్ గుప్తా, వారి సొంత నిధుల నుండి,నూతన బోరు మోటర్ ను, నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా మల్లన్న గుడి ఆవరణలో బోరు మోటర్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాల చైర్మన్ చంద్ర గౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, జిల్లా కో ఆప్షన్ నెంబర్ ఎండి మన్సూర్, మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ భూమయ్యా, పెద్ద గొట్టిముక్ల మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, భీమ్లా తాండ మాజీ సర్పంచ్ చేన్న నాయక్, డీలర్ రాజశేఖర్ గౌడ్, తూప్రాన్ నాగరాజు, గుమ్ముల భాస్కర్, పెద్ద గొల్ల మల్లేష్, అక్కమొల్ల మల్లేష్, అక్కమొల్ల మైసయ్యా, గ్రామ యాదవ్ సంగం సభ్యులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోసం తెలంగాణ విశ్వవిద్యాలయం పట్టభద్రుల మద్దతు కోరిన

*న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా నిజాంబాద్, తెలంగాణ విశ్వవిద్యాలయంలో పట్టభద్రుల మరియు పూర్వ విద్యార్థుల మద్దతు కోరిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ పేరుతో ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయమును సుందర వందరముగా తీర్చిదిద్దుటకు మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ కరీంనగర్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి క్రమ సంఖ్య రెండు పై ప్రథమ ప్రాధాన్యతో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అందర్నీ పేరుపేరునా కోరారు. ఇట్టి విషయంలో తెలంగాణ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి సంపూర్ణ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని తెలంగాణ విశ్వవిద్యాలయం అభివృద్ధికి పట్టభద్రుల యొక్క సంక్షేమానికి ఉపయోగిస్తామని తెలియజేశారు. ఈ యొక్క ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ జి సాయ గౌడ్, మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్యా, యువ నాయకులు జయరాజ్ మరియు పట్టబద్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చద్దన్నం ఆరోగ్యం మూట




రాత్రిపూట అన్నం మిగిలింది. అందులో నీళ్లు పోసో లేదా పాలు పోసి తోడు పెట్టో చద్దన్నం చేసుకోవటం పరిపాటే. మర్నాడు ఉల్లిపాయో, పచ్చిమిర్చో నంజుకొని తింటే అల్పాహారం పూర్తవుతుంది. రాత్రిపూట అన్నం మిగిలింది. అందులో నీళ్లు పోసో లేదా పాలు పోసి తోడు పెట్టో చద్దన్నం చేసుకోవటం పరిపాటే. మర్నాడు ఉల్లిపాయో, పచ్చిమిర్చో నంజుకొని తింటే అల్పాహారం పూర్తవుతుంది. మిగిలిన అన్నాన్ని చాలామంది మర్నాడు పోపన్నంగా చేసుకొని తినటమూ తెలిసిందే. పోపులో పల్లీలు, సెనగల వంటివి చేర్చితే ప్రొటీన్ కూడా లభిస్తుంది.రాత్రి చపాతీలను ఉదయం తిరిగి వేడి చేసో లేదూ టీ, కాఫీ, పాలలో ముంచుకునో తింటుంటాం.

ఇది ఆహారం వృథా కాకుండా చూసుకోవటానికే కాదు, ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. పేగులు ఆరోగ్యంగా ఉండటానికి, రక్తంలో గ్లూకోజు మోతాదుల నియంత్రణకు, చివరికి బరువు తగ్గటానికీ తోడ్పడుతుంది. వండాక కొద్ది గంటల సేపు చల్లారిన లేదా ఫ్రిజ్‌లో పెట్టి చల్లారిన తర్వాత అన్నం, చపాతీల వంటి వాటిల్లోని సరళ పిండి పదార్థం సంక్లిష్టంగా, కఠినంగా (రెసిస్టెన్స్ స్టార్చ్) మారటమే దీనికి కారణం. మన శరీరానికి అవసరమైన మూడు స్థూల పోషకాల్లో పిండి పదార్థం ఒకటి. గ్లూకోజు రూపంలో శక్తిని అందించేది ఇదే. పిండి పదార్థాలను సరళ, సంక్లిష్ట అని రెండు రకాలుగా విభజించుకోవచ్చు. సరళ పిండి పదార్థాల నిర్మాణం తేలికగా ఉంటుంది. ఇవి త్వరగా జీర్ణమవుతాయి. తిన్న వెంటనే రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరుగుతాయి. పాలిష్ పట్టిన తెల్ల బియ్యం, పొట్టు తీసిన గోధుమ పిండితో చేసే బ్రెడ్డు వంటివి వీటి కోవలోకి వస్తాయి. అదే సంక్లిష్ట పిండి పదార్థాల నిర్మాణం కఠినంగా ఉంటుంది. వీటిని జీర్ణం చేసుకోవటానికి శరీరానికి ఎక్కువ శక్తి అవసరం. ఇవి ఆలస్యంగా జీర్ణమవుతాయి కాబట్టి రక్తంలో గ్లూకోజు మోతాదులూ నెమ్మదిగా పెరుగుతాయి. దంపుడు బియ్యం, చిక్కుళ్లు, పొట్టు తీయని గోధుమ బ్రెడ్డు లేదా పాస్తా, పప్పులు, జీడిపప్పు, అరటికాయ, ఓట్స్ వంటివి సంక్లిష్ట పిండి పదార్థాలకు ఉదాహరణలు. అయితే ఎక్కువ పిండి పదార్థం గల అన్నం, చపాతీ, పాస్తా, బంగాళాదుంప వంటివి వండిన తర్వాత చల్లార్చితే వాటిల్లోని సరళ పిండి పదార్థం కఠినంగా మారటం విశేషం. దాదాపు 50% పిండి పదార్థం కఠినంగా మారుతున్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంటే సంక్లిష్ట పిండి పదార్థం విషయంలో క్యారట్ వంటి వాటితో సమాన స్థాయికి చేరుతోందన్నమాట.

### ఏంటీ దీని ప్రత్యేకత?

అన్నం, చపాతీల వంటివి చల్లబడినప్పుడు వాటి పిండి పదార్థంలోని అణువులు దగ్గర దగ్గరకు చేరుకొని, అతుక్కుంటాయి. ఈ ప్రతిచర్యే పిండి పదార్థం కఠినంగా మారటానికి తోడ్పడుతోంది. తిరిగి వేడి చేసినా అది అలాగే ఉండటం గమనార్హం.

కఠిన పిండి పదార్థం త్వరగా అరగదు. అందువల్ల వెంటనే రక్తంలో గ్లూకోజు పెరగదు. ఉన్నట్టుండి గ్లూకోజు మోతాదులు పెరిగే ముప్పు దీంతో 40-50% తక్కువని పరిశోధనలు చెబుతున్నాయి. సంక్లిష్టంగా మారిన పిండి పదార్థం చిన్న పేగుల్లో జీర్ణం కాకుండా పెద్ద పేగులోకి వెళ్తుంది. అక్కడ విచ్ఛిన్నమై, పులిసిపోతుంది. ఇది మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా మారుతుంది. ఇందులో కేలరీలూ తక్కువే. మామూలు పిండి పదార్థంలో ఒక గ్రాముకు 4 కేలరీలుంటే కఠిన పిండి పదార్థంలో 2.5 కేలరీలు మాత్రమే ఉంటాయి. మరోవైపు ఇది ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. కాబట్టి తక్కువగా తినేలా చేస్తుంది. ఇలా బరువు తగ్గటానికి, బరువు అదుపులో ఉండటానికి తోడ్పడుతుంది.ఇది శరీరం ఇన్సులిన్‌కు స్పందించే సామర్థ్యాన్నీ పెంచుతుంది. దీంతో కణాలు గ్లూకోజును బాగా సంగ్రహిస్తాయి. ఫలితంగా మధుమేహం, గుండెజబ్బుల వంటి ముప్పులు తగ్గుతాయి. కఠిన పిండి పదార్థం మలాన్ని మృదువుగా చేసి మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఫలితంగా మొలల వంటి జబ్బుల ముప్పూ తగ్గుతుంది.

కఠినం నాలుగు రకాలు

### సాధారణంగా సంక్లిష్ట, కఠిన పిండి పదార్థం నాలుగు రకాలుగా కనిపిస్తుంటుంది.

టైప్ 1: దంపుడు బియ్యం వంటి తవుడుతో కూడిన ధాన్యాలు, పప్పులు, బాదం వంటి గింజ పప్పులు, నూనె గింజల్లో ఉంటుంది. ఇలాంటి రకం పిండి పదార్థం పీచుతో కూడిన కణ గోడల్లో కనిపిస్తుంది. మర పట్టి, పొట్టు తీస్తే తప్ప జీర్ణం కాదు.

టైప్ 2: అరటికాయ, పచ్చి బొప్పాయి, పచ్చి బంగాళాదుంప, క్యారట్, చిలగడ దుంప, బఠానీలు, చిక్కుళ్లు, జామ, పనస పండు వాటిల్లో లభిస్తుంది. ఓట్స్, గోధుమ అటుకులు, కార్న్ ఫ్లేక్స్, ఉడికించని బియ్యం వంటి వాటిల్లోనూ ఉంటుంది. ఈ పిండి పదార్థం దట్టంగా ఉండటం వల్ల ఎంజైమ్‌లు త్వరగా జీర్ణం చేయలేవు.

టైప్ 3: ఇది ఉడికించి, చల్లార్చిన అన్నం, చపాతీ, బంగాళాదుంప వంటి వాటిల్లో ఉంటుంది. చల్లబడే క్రమంలో వీటిల్లోని కొంత పిండి పదార్థం సంక్లిష్టంగా మారుతుంది.


టైప్ 4: పిండి పదార్థాన్ని రసాయనికంగా మార్చటం ద్వారా దీన్ని తయారుచేస్తారు. సాధారణంగా బ్రెడ్, కేక్స్, పాస్తా వంటి వాటిల్లో పీచును కలపటానికి దీన్ని వాడతారు.

చలువ, బలం!

రాత్రిపూట నీటిలో లేదా తోడు పెట్టిన పాలలో అన్నాన్ని వేసినప్పుడు అది కాస్త పులుస్తుంది. దీన్ని ఉదయాన్నే తింటే ఒంటికి చలువ చేస్తుంది. త్వరగా ఆకలి, దాహం వేయకుండానూ చూస్తుంది. ఇది ఏ కాలంలోనైనా మేలే గానీ ఎండాకాలంలో మరింత బాగా ఉపయోగపడుతుంది. మరో మంచి గుణం- పేగుల్లో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేయటం. ఇలా పేగులను ఆరోగ్యంగా ఉంచటంతో పాటు రోగనిరోధకశక్తిని కూడా పెంపొందిస్తుంది. శరీరానికి మంచి బలాన్ని కలగజేస్తుంది. చెమట పొక్కులను నివారిస్తుంది. జీర్ణాశయంలో ఆమ్ల గుణాన్ని తగ్గిస్తుంది. పేగుల కదలికలను మెరుగు పరుస్తుంది. చద్దన్నంతో పాటు ఉల్లిపాయనూ నంజుకుంటుంటారు. దీంతో తగినంత పీచూ లభిస్తుంది. ఫలితంగా మలబద్ధకమూ దరిజేరదు. పులిసిన ఆహారం కావటం వల్ల మానసిక ఆందోళనా తగ్గుముఖం పడుతుంది.

### ప్రత్యేకించి చల్లార్చాల్సిన అవసరం లేదు

మిగిలిపోయిన అన్నం, చపాతీల్లోని కఠిన పిండి పదార్థం మీద మనదగ్గర పెద్దగా అధ్యయనాలు జరగలేదు. అలాగని వీటిని పూర్తిగా కొట్టిపారేయనూలేం. వీలైనంతవరకూ సంక్లిష్ట పిండి పదార్థంతో కూడిన దంపుడు బియ్యం వంటి ధాన్యాలు, పప్పులు పండ్లు, కూరగాయల వంటివి తినటమే మంచిది. వీటిల్లో సంక్లిష్ట పిండి పదార్థాలే కాదు.. పీచూ దండిగా ఉంటుంది. మలబద్ధకం, రక్తంలో ఉన్నట్టుండి గ్లూకోజు మోతాదులు పెరగటం వంటి ఇబ్బందులు ఉండవు. మధుమేహం, ఊబకాయులకివి బాగా ఉపయోగపడతాయి. ఇలాంటి సహజ సంక్లిష్ట పిండి పదార్థాలు తినటం వీలు కానప్పుడే చల్లబడిన ఆహారంలోని కఠిన పిండి పదార్థాల గురించి ఆలోచించాలి. ప్రత్యేకించి అన్నం, చపాతీలను చల్లబరచుకొని, తింటే ఉపయోగాలున్నట్టు శాస్త్రీయ ఆధారాలు ఎక్కువగా కనిపించలేదు. కాబట్టి వీటి విషయంలో జాగ్రత్త అవసరం. రాత్రి మిగిలిన అన్నాన్ని ఫ్రిజ్‌లో భద్రపరిస్తే ఇబ్బందేమీ ఉండదు. కానీ ఎక్కువసేపు బయట పెడితే పాచిపోయే ప్రమాదముంది. దీంతో వాంతులు, విరేచనాల వంటి లేనిపోని సమస్యలు వస్తాయి. ముఖ్యంగా వేసవి కాలంలో అన్నం త్వరగా చెడిపోతుంది. అంటే సరైన పద్ధతిలో భద్రపరచకుండా రాత్రిపూట వండినవి మర్నాడు తింటే ఇబ్బందులు కొని తెచ్చుకున్నట్టే అవుతుందన్న మాట. దీంతో మంచి కన్నా కీడే ఎక్కువని గుర్తించాలి.



## వారికి మెకానికల్ కవాటమే మేలు!

గుండె కవాటం బాగా దెబ్బతిన్నవారికి కృత్రిమ కవాటాలతో మార్పిడి చేస్తుంటారు. ప్రస్తుతం మెకానికల్, బయాలాజికల్ వాల్వ్‌లు అందుబాటులో ఉన్నాయి.గుండె కవాటం బాగా దెబ్బతిన్నవారికి కృత్రిమ కవాటాలతో మార్పిడి చేస్తుంటారు. ప్రస్తుతం మెకానికల్, బయాలాజికల్ వాల్వ్‌లు అందుబాటులో ఉన్నాయి. కార్బన్ లేదా టైటానియం, ఇతర దృఢమైన పదార్థాలతో మెకానికల్ వాల్వ్ తయారు చేస్తారు. అదే జీవ కవాటాలనైతే జంతు కణజాలంతో రూపొందిస్తారు. 50-70 ఏళ్ల మధ్య వయసువారిలో జీవ కవాటం కన్నా మెకానికల్ వాల్వ్ అమర్చుకున్నవారు ఎక్కువ కాలం జీవిస్తున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్ అధ్యయనంలో తేలింది. 50 ఏళ్లలోపు వారికి మెకానికల్ కవాటం, 65-70 ఏళ్ల వారికి జీవ కవాటం అమర్చటం మంచిదని ప్రస్తుత మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. అయితే 50 నుంచి 70 ఏళ్ల మధ్య వయసువారి విషయంలో నిర్ణయాన్ని శస్త్రచికిత్స నిపుణులకే విడిచిపెట్టాయి. వీరికి ఏది మంచిదో తెలుసుకోవటానికే పరిశోధకులు ప్రయత్నించారు. గుండె కవాటాలు మార్పిడి చేయించుకున్నవారిని 27 ఏళ్ల పాటు పరిశీలించారు. స్వల్ప కాల ప్రయోజనాలు ఒకేలా ఉన్నప్పటికీ దీర్ఘకాలంలో మెకానికల్ వాల్వ్‌తో ఎక్కువ ప్రయోజనం కలుగుతున్నట్టు బయటపడింది. దీన్ని అమర్చుకున్నవారు దాదాపు 13 ఏళ్ల వరకూ ఎక్కువగా జీవిస్తున్నట్టు గుర్తించారు.

## నిశ్శబ్ద ప్రశాంతత

ప్రస్తుతం నిశ్శబ్దం కరవైంది. ఇంటా బయటా ఎక్కడ చూసినా శబ్ద ప్రపంచమే రాజ్యమేలుతోంది. ఒక్కసారి కళ్లు మూసుకొని చుట్టుపక్కల శబ్దాలను విని చూడండి. ఏదో ఒక చప్పుడు వినిపిస్తూనే ఉంటుంది.ప్రస్తుతం నిశ్శబ్దం కరవైంది. ఇంటా బయటా ఎక్కడ చూసినా శబ్ద ప్రపంచమే రాజ్యమేలుతోంది. ఒక్కసారి కళ్లు మూసుకొని చుట్టుపక్కల శబ్దాలను విని చూడండి. ఏదో ఒక చప్పుడు వినిపిస్తూనే ఉంటుంది. సోషల్ మీడియా రాకతో ఇది మరింత ఎక్కువైంది కూడా. ఏమాత్రం సమయం దొరికినా మొబైల్ ఫోన్లలో తల దూర్చటమే. వీడియోలు చూడటమో, పాటలు వినటమో ఏదో ఒకటి చేస్తూనే ఉంటాం. కొన్నిసార్లు ఇది రోజువారీ పనులకూ విఘాతం కలిగిస్తుంది. నిరంతం రకరకాల చప్పుళ్లకు గురవుతూ వస్తుంటే ఒత్తిడి, మానసిక అలసట, ఇతరులతో కలవక పోవటం వంటి విపరీత పరిణామాలకూ దారితీస్తుంది. ఇక్కడే నిశ్శబ్దం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. దీంతో మనసును ప్రభావితం చేసే బాహ్య ప్రేరకాల నుంచి తప్పించుకోవచ్చు. కోల్పోయిన ఏకాగ్రతను తిరిగి పొందొచ్చు. లోతైన ఆలోచనలతో మమేకం కావొచ్చు. ఇది మానసిక ప్రశాంతతకే కాకుండా వ్యక్తిగతంగా ఎదగటానికీ తోడ్పడుతుంది.

### మనసుంటే మార్గముంది

ప్రయత్నించాలే గానీ నిశ్శబ్దంగా, ప్రశాంతంగా ఉండటానికి చాలా మార్గాలే ఉన్నాయి.

ఉదయం లేవగానే కొద్దిసేపు ప్రశాంతంగా కూర్చొని గాఢంగా శ్వాస తీసుకోవాలి. ఆరోజు ఉద్దేశాన్ని నిర్ణయించుకోవాలి.నిశ్శబ్దంగా గడపటాన్నీ ముఖ్యమైన పనిగా భావించాలి. దీన్ని క్యాలెండర్‌లో సెట్ చేసుకోవచ్చు కూడా. కొద్ది నిమిషాలు నిశ్శబ్దంగా ఉన్నా పెద్ద మార్పే కనిపిస్తుంది. ఉదయం కాఫీ తాగేటప్పుడో, రాత్రి పడుకోబోయే ముందో.. వీలైన సమయాన్ని ఎంచుకొని కచ్చితంగా అప్పుడు నిశ్శబ్దంగా గడపటానికి ప్రయత్నించాలి.ఇంట్లో ఒక ప్రత్యేక స్థలాన్ని ఎంచుకోవటమూ మేలే. కిటికీ పక్కనో లేదా ఏదో ఒక మూలనో కుర్చీ వేసుకొని నిశ్శబ్దాన్ని పాటించాలి. ఈ స్థలం ప్రశాంతంగా ఉండటానికే ప్రత్యేకమని మనసులో నిర్ణయించుకోవాలి. ఇంట్లో వాళ్లకు తాము ఆయా సమయాల్లో మౌనాన్ని పాటిస్తున్నామనే సంగతిని తెలియజేయాలి. ఇది ఒంటరిగా ఉండటం కాదని, నిశ్శబ్దంగా ఉండటానికి విలువైన సమయాన్ని కేటాయించటమేనని స్పష్టంగా చెప్పాలి. దీంతో అనవసరంగా జోక్యం చేసుకోవటం తగ్గుతుంది. ప్రశాంతత అవసరాన్ని అర్థం చేసుకోవటానికి, గౌరవించటానికి తోడ్పడుతుంది.ధ్యానం చేస్తున్నప్పుడు, యోగాసనాలు వేస్తున్నప్పుడు చుట్టుపక్కల చప్పుళ్లేవీ లేకుండా చూసుకోవాలి. శ్వాస మీద ధ్యాస పెట్టటం, శరీర అవయవాలను గమనించటం ద్వారా అప్పటి క్షణాలను ఆస్వాదించాలి.ప్రశాంతంగా గడిపే సమయాన్ని వాస్తవిక దృష్టితో నిర్ణయించుకోవాలి. ఉరుకుల పరుగుల వ్యవహారాలతో గడిపేవారు తక్కువ సమయంతో ఆరంభించాలి. రోజును మొదలు పెట్టటానికి ముందు లేదా పని పూర్తయ్యాక ఒక్క నిమిషం ప్రశాంతంగా గడిపినా సానుకూల ప్రభావం చూపుతుంది.పార్కులోనో, తోటలోనో సహజ నిశ్శబ్దాన్ని సాధన చేయాలి. ఆ క్షణం మీద దృష్టి సారించాలి.కుర్చీలో కూర్చొని కాల్పనిక కథలు చదవాలి. దీంతో సానుభూతి, భావోద్వేగ వివేచన పెంపొదుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.రాత్రి పడుకునే ముందు ప్రశాంతంగా ఎంత సేపు గడిపామో పరిశీలించుకోవాలి. ఆ సమయంలో కలిగిన అనుభూతులను నెమరు వేసుకోవాలి. వీలైతే డైరీలోనూ రాసుకోవాలి. పెందలాడే నిద్రకు ఉపక్రమించాలి. హాయిని చేకూర్చే సాగదీత వ్యాయామాలు లేదా మంచం మీద వేసే ఆసనాలు సాధన చేయాలి. స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, ల్యాప్‌టాప్‌ల వంటి వాటికి వీలైనప్పుడల్లా విరామం ఇవ్వాలి. వీటికి బదులు పుస్తకం చదవటం, చెట్ల మధ్య నడవటం, ప్రశాంతంగా కూర్చోవటం, చుట్టుపక్కలను గమనించటం వంటి పనులు చేయాలి. నిరంతరం వచ్చి పడే నోటిఫికేషన్లు, ఇబ్బడి ముబ్బడి సమాచారాన్ని కాస్త పక్కన పెడితే మానసిక ప్రశాంతత చేకూరుతుంది.కష్టంగా అనిపించినప్పటికీ కారును నిశ్శబ్ద ప్రాంతంగా పరిగణించటమూ మేలు చేస్తుంది. శబ్ద, నిశ్శబ్ద ప్రపంచాలను వేరు చేసుకోవటానికిది తోడ్పడుతుంది. అన్ని అలవాట్ల మాదిరిగానే నిశ్శబ్దంగా ఉండటాన్నీ నెమ్మదిగానే ఆరంభించాలి. ఆచరణకు వీలైన చిన్న మార్పులతోనే మొదలెట్టాలి.

# సంతోషం.. రహస్యం తెలుసా..?


సంతోషం ఎక్కడో ఉంటుంది అనుకుంటాం కానీ.. మన జీవితంలోని చాలా చిన్న చిన్న విషయాల్లోనే మనకు అపరిమితమైన సంతోషం లభిస్తుంది. మనకు నచ్చిన వారితో కాసేపు సరదాగా గడపడం.. పాత స్నేహితులను కలవడం.. చిన్ననాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకోవడం.. మనసుకు నచ్చిన ఆహారం తీసుకోవడం..
సంతోషం ఎక్కడో ఉంటుంది అనుకుంటాం కానీ.. మన జీవితంలోని చాలా చిన్న చిన్న విషయాల్లోనే మనకు అపరిమితమైన సంతోషం లభిస్తుంది. మనకు నచ్చిన వారితో కాసేపు సరదాగా గడపడం.. పాత స్నేహితులను కలవడం.. చిన్ననాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకోవడం.. మనసుకు నచ్చిన ఆహారం తీసుకోవడం.. మన శరీరాన్ని, మనసుని సంరక్షించుకోవడానికి మనకంటూ కాస్త సమయాన్ని కేటాయించుకోవడం... ఎప్పటినుంచో చేయాలనుకుంటున్న పనులను పూర్తి చేయడం.. లేదా కాసేపు అలా నడుస్తూ ప్రకృతి సౌందర్యాన్ని ఆరాధించడం.. ఇలా ఏదైనా సరే.. మనసుకు నచ్చిన పని చేస్తున్నప్పుడు వెంటనే - హ్యాపీ హార్మోన్లు విడుదలైపోతాయి.. అందుకే- ఎంత బిజీగా ఉన్నా సరే- మన మనసుకు నచ్చిన పనులు చేసేయాలి.. అపరిమితమైన సంతోషాన్ని సొంతం చేసుకోవాలి..!అయితే ఈక్రమంలో- సంతోషానికి కారణమయ్యే కొన్ని రసాయనాలు, వాటి ప్రత్యేకత, అవి ఏ సమయంలో విడుదలవుతాయి.. మొదలైన విషయాలను తెలుసుకుందాం రండి..

**ఏది.. ఎప్పుడు?**

డోపమైన్: (రివార్డ్ కెమికల్), ఏదైనా పనిని పూర్తి చేసినప్పుడు,స్వీయ సంరక్షణకు సంబంధించిన పనులు చేసినప్పుడు (శారీరక లేదా మానసిక సంరక్షణకు అవసరమైనవి),నచ్చిన ఆహారం తీసుకున్నప్పుడు, చిన్న చిన్న విజయాలను సెలబ్రేట్ చేసుకున్నప్పుడు,ఆక్సిటోసిన్ (లవ్ హార్మోన్), చిన్నపిల్లలు, పెట్స్‌తో ఆడుకుంటున్నప్పుడు,ఆత్మీయులను, కుటుంబ సభ్యులను ఆలింగనం చేసుకున్నప్పుడు; ఆప్యాయంగా చేతులు పట్టుకున్నప్పుడు,ఇతరులను ప్రశంసించినప్పుడు, సెరటోనిన్ (మూడ్‌ని నియంత్రణలో ఉంచుతుంది),ధ్యానం, రన్నింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటివి చేసినప్పుడు, సూర్యరశ్మిలో ఉన్నా, పచ్చని ప్రకృతిలో నడిచినా, అరటి పండ్లు తిన్నా ఈ రసాయనం విడుదలవుతుంది. ఎండార్ఫిన్: (నొప్పులను తగ్గిస్తుంది),కామెడీ వీడియోలు చూసినప్పుడు, బాగా నవ్వినప్పుడు;ఎసెన్షియల్ నూనెలు వాడినప్పుడు,వ్యాయామం చేసినప్పుడు డార్క్ చాక్లెట్ తిన్నప్పుడుమొత్తంమీద ఇలా - మనం చేసే చిన్న చిన్న పనులతోనే ఎంతో సంతోషంగా ఉండచ్చు. కాబట్టి వీటిలో మీకు నచ్చిన వాటిని చేస్తూ సంతోషంగా ఉండండి..!



# అదే మూలం.. నిర్లక్ష్యం వద్దు..!



చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రాధాన్యం గురించి మనకు తెలిసిందే. అయినా సరే- ఈ విషయంలో ఒక్కోసారి అశ్రద్ధ చేస్తుంటాం. బయటి నుంచి వచ్చాక, ఆహారం తీసుకునే ముందు.. ఏదో పేరుకి పైపైన చేతులు కడుక్కుంటాం. ఫలితంగా చేతులకు అంటుకున్న క్రిములు, బ్యాక్టీరియా మనం తీసుకునే ఆహారం ద్వారా మన శరీరంలోకి చేరతాయి.
చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రాధాన్యం గురించి మనకు తెలిసిందే. అయినా సరే- ఈ విషయంలో ఒక్కోసారి అశ్రద్ధ చేస్తుంటాం. బయటి నుంచి వచ్చాక, ఆహారం తీసుకునే ముందు.. ఏదో పేరుకి పైపైన చేతులు కడుక్కుంటాం. ఫలితంగా చేతులకు అంటుకున్న క్రిములు, బ్యాక్టీరియా మనం తీసుకునే ఆహారం ద్వారా మన శరీరంలోకి చేరతాయి. సమస్త ఆరోగ్య సమస్యలకు ఇక్కడే బీజం పడుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో చేతుల శుభ్రత విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికి రాదని సూచిస్తున్నారు.

**ఏటా పది లక్షల మంది!**

ఓ అధ్యయనం ప్రకారం.. సరిగ్గా చేతులు కడుక్కోకపోవడం వల్ల ఏటా పది లక్షల మంది వివిధ అనారోగ్యాలతో ప్రాణాలు కోల్పోతున్నారట.
చేతులు శుభ్రం చేసుకోకపోతే చేతిపై ఉన్న వ్యాధికారక క్రిములన్నీ మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరంలోకి వెళతాయి. ఇక అపరిశుభ్ర చేతులతో ఇతరులను తాకితే వారి చేతులకు కూడా ఆ క్రిములన్నీ అంటుకుంటాయి.
ఇక మొబైల్, టీవీ రిమోట్, డైనింగ్ టేబుల్, తలుపులు, కిటికీలపై కూడా వ్యాధికారక క్రిములుంటాయి. ఒక టాయిలెడ్ కమోడ్ పైనే లక్షల సంఖ్యలో క్రిములు దాగి ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. కాబట్టి తరచూ చేతులు శుభ్రం చేసుకుంటే మీతో పాటు మీ కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉంటారు.
చేతులు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల డయేరియా, హెపటైటిస్, జలుబు.. వంటి వివిధ రకాల అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఎక్కువ.
చేతులు అపరిశుభ్రంగా ఉండడం వల్ల ప్రమాదకర కంటి సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి సబ్బు, హ్యాండ్‌వాష్, శానిటైజర్‌తో కనీసం 20 సెకన్ల పాటు చేతులు శుభ్రం చేసుకుంటే ఇలాంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

**చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ!**

చిన్నారులు, ఇంకా స్కూలుకు వెళ్లే పిల్లల ఆరోగ్యంపై వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పిల్లల చేతులు శుభ్రంగా లేకపోతే వారికి జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. డయేరియా లాంటి అతిసార వ్యాధుల కారణంగా ఏటా సుమారు 1.5 మిలియన్ల మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. అందులో ఐదేళ్ల లోపు చిన్నారులు ఎక్కువగా ఈ వ్యాధులకు బలవుతున్నారు. పిల్లల చేతులు పరిశుభ్రంగా ఉంచడం వల్ల 10 మంది చిన్నారుల్లో కనీసం నలుగురు చిన్నారులను ఈ వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి.



# పిల్లలకు పోషకాలు అందకపోతే..!

కొన్ని లక్షణాల ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా సమస్యను ముందే పరిష్కరించుకోవచ్చని సూచిస్తున్నారు.
కొన్ని లక్షణాల ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా సమస్యను ముందే పరిష్కరించుకోవచ్చని సూచిస్తున్నారు.
కుంగుబాటు ఈ రోజుల్లో చాలామందిని ఆందోళన, కుంగుబాటు వంటి సమస్యలు వేధిస్తున్నాయి. వీరిలో పిల్లలూ ఉంటున్నారు. అయితే ఈ సమస్యలకు పోషకాహార లోపం కూడా కారణమంటున్నారు. ప్రొటీన్లు మెదడు పనితీరును కూడా ప్రభావితం చేస్తుంటాయి. మనం తీసుకునే ఆహారంలో ఇవి లోపించినప్పుడు ఆందోళన, కుంగుబాటు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి పిల్లలకిచ్చే ఆహారంలో ప్రొటీన్లు తగినంతగా ఉండేలా జాగ్రత్తపడాలి.

**హుషారుగా ఉన్నారా..?**

కొంతమంది పిల్లలు చాలా హుషారుగా ఉంటారు. ఎంతసేపైనా అలుపు లేకుండా ఆడుకుంటారు. కానీ ఆహారం దగ్గరకు వచ్చేసరికి తక్కువగా తింటుంటారు. అయితే యాక్టివ్‌గా ఉన్నారని తల్లిదండ్రులు కూడా పెద్దగా పట్టించుకోరు. కానీ, ఇలాంటి వారిలో అరుగుదల సమస్యలు ఉండే అవకాశం ఉంది. దీనికి కారణం వారి శరీరం పోషకాలను గ్రహించలేకపోవడమే. ఫాస్ట్‌ఫుడ్, ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు ఉపయోగించడం వల్ల కూడా ఈ సమస్యలు రావచ్చు. కాబట్టి, వాటిని సాధ్యమైనంత మేరకు తగ్గించి పెరుగు, మజ్జిగ, బొప్పాయి వంటి ఆహార పదార్థాలను అందించాలంటున్నారు నిపుణులు.

**తరచుగా ఫ్లూ వస్తుంటే...**

కొంతమంది పిల్లలు రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం వల్ల తరచూ ఫ్లూ సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తుండాలి. అంతేకాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలను సమపాళ్లలో తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు బయటి ఆహారానికి దూరంగా ఉండాలని, తద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

**ఊబకాయం...**

ఈ రోజుల్లో పిల్లలు కూడా ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి పోషకాహార లోపం కూడా కారణమంటున్నారు నిపుణులు. తీసుకునే ఆహారంలో సరిపడ పోషకాలు లభించకపోతే ఎప్పుడూ ఆకలిగానే ఉంటుంది. తద్వారా ఎక్కువ మొత్తంలో ఆహారం తీసుకుంటారు. ఫలితంగా ఊబకాయం వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కాబట్టి, పిల్లలకు అందించే ఆహారంలో సరిపడ పోషకాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**నీరసపడుతున్నారా?**

పోషకాల్లో క్యాల్షియం, విటమిన్ డి.. ఎంతో ముఖ్యమైనవి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంటాయి. ఇవి సరిపడ మోతాదులో శరీరానికి అందకపోతే కండరాల నొప్పి, ఎముకలు బలహీనంగా మారడం.. వంటివి జరుగుతుంటాయి. అలాగే చిన్న పనికే నీరసపడిపోతుంటారు. విటమిన్ డి ఆహార పదార్థాల్లో కంటే సూర్యరశ్మి ద్వారానే శరీరానికి ఎక్కువగా లభిస్తుందన్న విషయం చాలామందికి తెలిసే ఉంటుంది. ఎదిగే పిల్లలకు ఇది ఎంతో అవసరం కూడా. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్త వహించాలంటున్నారు నిపుణులు.



# సలాడ్ డిటాక్స్!

శరీరంలో పెరిగిన కొవ్వు, పిండి పదార్థాలు లేదా చక్కెరను తగ్గించకపోతే పలు అనారోగ్యసమస్యలు దరిచేరతాయి. అలాగే శరీరంలో పేరుకున్న మలినాలను బయటకు పంపితేనే ఆరోగ్యంగా ఉంటాం.
శరీరంలో పెరిగిన కొవ్వు, పిండి పదార్థాలు లేదా చక్కెరను తగ్గించకపోతే పలు అనారోగ్యసమస్యలు దరిచేరతాయి. అలాగే శరీరంలో పేరుకున్న మలినాలను బయటకు పంపితేనే ఆరోగ్యంగా ఉంటాం. ఇందుకోసం 'సలాడ్ డిటాక్స్' మంత్రం పాటిద్దామా !సలాడ్స్ అంటేనే... పోషకాల పవర్‌హౌస్‌లు. తక్కువ క్యాలరీలున్న వీటితో ఎక్కువ శక్తినీ పొందొచ్చు. రుచిగానూ చేసుకోవచ్చు. శరీరంలోని మలినాలను తేలికగా బయటకు పంపే బచ్చలి, పాలకూర తదితర ఆకుకూరలు, క్యారెట్, క్యాబేజీ, బ్రొకలీ వంటివి సలాడ్స్‌కు మంచిది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగానూ ఉంటాయి. వీటిలోని పీచు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. సలాడ్స్‌లో గుమ్మడి, పొద్దు తిరుగుడు గింజలతోపాటు మొలకెత్తిన విత్తనాలను కలిపితే విటమిన్లు, ఖనిజలవణాలను పొందొచ్చు. ఇవి కాలేయ సామర్థ్యాన్ని పెంచుతాయి. రక్తంలో చక్కెర స్థాయులను స్థిరీకరించడానికి సాయపడతాయి. ఆవిరిపై ఉడికించిన చికెన్, గుడ్లు, శనగలు వంటి లీన్ ప్రొటీన్లను సలాడ్‌కు ఉపయోగిస్తే మరిన్ని పోషకాలను పొందొచ్చు. అవకాడో, దానిమ్మ గింజలు, నారింజ ముక్కలు, వాల్‌నట్స్‌తోపాటు రెండుమూడు చుక్కల ఆలివ్‌నూనె కలిపితే చాలు. ఆరోగ్యకరమైన కొవ్వులు అంది హృద్రోగసమస్య ఉండదు. ఆకు కూరలు, టొమాటోలు, కీర కలిపిన సలాడ్‌లోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. ఒమేగా-3 కోసం గింజధాన్యాలను సలాడ్‌లో చేర్చుకుంటే మంచిది. కొత్తిమీర, తులసి...వంటివి మంచి ఫ్లేవర్‌నిస్తాయి. ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. డ్రైఫ్రూట్స్ ముక్కలతో యాంటీఆక్సిడెంట్లు అందుతాయి. కీరదోస, క్యారెట్, బెల్‌పెపర్‌లోని పీచు మెరుగైన జీర్ణశక్తినిస్తుంది.

**అందంలో...**



తగినంత నీరు అంది చర్మం పొడిబారదు. విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. చర్మకణాల పునరుత్పత్తికి ఆకుకూరల్లోని విటమిన్-ఎ తోడ్పడితే, నిమ్మరసంలోని సి-విటమిన్ కొల్లజెన్ ఉత్పత్తికి సాయపడుతుంది. ముందస్తు వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. జుట్టు ఆరోగ్యానికి కావాల్సిన ఇనుము, బయోటిన్‌సహా అవసరమైన విటమిన్లు, ఖనిజాలను సలాడ్స్ నుంచి పొందొచ్చు. వారంలో కనీసం ఒక రోజు పూర్తిగా సలాడ్స్ తీసుకుంటే డిటాక్స్‌తో అధికబరువు సమస్యను దూరం చేసుకోవచ్చు. అందంగానూ మెరిసిపోవచ్చు.

## షోటో ఖాన్ కరాటే పోటీల్లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 24 (సాక్ష్యం న్యూస్)

జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో తుంగపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. రంజిత తెలిపారు. మండల పరిధిలోని తుంగపాడు గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను ఆమె, పాఠశాల అధ్యాపక బంధం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండలో



ఈనెల 23వ తేదీన జపాన్ కరాటే అసోసియేషన్ ఎస్ఎస్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ నల్లగొండ ఆధ్వర్యంలో ఫోటో ఖాన్ తెలంగాణ స్టేట్ చాంపియన్షిప్ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులైన సిహెచ్, జ్యోతిక, వర్షిని, ఎల్ అంజలి లు ప్రథమ స్థానంలో రాణించి బంగారు పతకాలు సాధించారు. అదేవిధంగా సాత్విక, భావన, అక్షయ, రితిక లు ద్వితీయ స్థానంలో రాణించి వెండి పథకాలు, సర్టిఫికెట్లు సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలన్నారు. విద్యార్థినిలు కరాటే లో చక్కని ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ బంటు రామారావును ప్రత్యేకంగా అభినందించారు. కరాటే మాస్టర్ బంటు రామారావు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల పోస్టర్ విడుదల

### దేవాలయ కమిటీ చైర్మన్ యాదా శ్రీనివాసరావు

కోదాడ ఫిబ్రవరి 24 (సాక్ష్యం)

కోదాడ మండలం, తొగర్రాయి గ్రామంలో వేంచేసి ఉన్న ప్రాచీన భ్రమరాంబిక సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలకు సంబంధించిన కరపత్రము, పోస్టర్



ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈనెల 25 నుండి మార్చి 1 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలు సంబంధించిన సకల ఏర్పాట్లు, దేవాలయం రంగులతో ముస్తాబు చేయటం పూర్తి అయిందని, భక్తుల సౌకర్యార్థం మంచి నీటి వ్యవస్థ, ప్రసాదాలు ఏర్పాటు చేస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ యాదా శ్రీనివాసరావు తెలిపారు. రుద్రాభిషేకాలు, రుద్ర హొమము కల్యాణోత్సవంలో పాల్గొనేవారు దేవాలయ అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మను సంప్రదించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పులేశ్వర శర్మ, విష్ణువర్ధనాచార్య, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, మునగ మధు, అమరబోయిన ఎర్రయ్య, నాగరాజు, యాదగిరి, గోపి, యాదా రమేష్, జూలూరి వెంకన్న చారి పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

కోదాడ ఫిబ్రవరి 24 (సాక్ష్యం)

రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోదాడ పట్టణం సిఐటియు కార్యాలయంలో టైలరింగ్ వర్కర్స్



యూనియన్ నూతన వేతన ఒప్పందంపై సమావేశం జరిగింది. అనంతరం టైలరింగ్ యాజమాన్యంతో కార్మిక సంఘ నాయకులు చర్చలు జరిపి అనంతరం పెరిగిన రేట్ల వేతన ఒప్పంద పత్రాన్ని యాజమాన్యానికి అందించడం జరిగింది. సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు. యాజమాన్యం షేక్ చాంద్ పాషా, సూర్యం, నాగ చారి, పురుషోత్తం, యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ కార్యదర్శి ఎం నాగయ్య. షేక్ కాజా షేక్ పాషా మస్తాన్ వీరారెడ్డి పుల్లాచారి పాల్గొన్నారు

## తెలంగాణ కోసం అమరురాలైన అనితకు ఘనమైన నివాళి

కోదాడ ఫిబ్రవరి 24 (సాక్ష్యం)

కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన అన్యం అనిత గత 14 సంవత్సరాల క్రితం తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసినటువంటి అనిత 14వ వర్ధంతి సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్యం పాపిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఈరోజు రామ లక్ష్మిపురం గ్రామంలో అనితకు ఘనమైన నివాళులర్పించడం జరిగినది. కాంగ్రెస్ సీనియరునాయకులు అన్యం నరసింహారెడ్డి సంజీవరెడ్డి



రాములు, రామ సీతమ్మ ,మాధవరెడ్డి సైదిరెడ్డి శంబిరెడ్డి పాల్గొన్నారు

## తెలంగాణ జానపద కళాకారులకు హరి నామ సంకీర్తన అఖండగా చేసే అవకాశం కల్పించాలి

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 24 (సాక్ష్యం న్యూస్)

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం హౌసింగ్ బోర్డ్ మిర్యాలగూడ దేవాలయంలో తెలంగాణ



తిరుపతిగా పేరుందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్ట క్షేత్రంలో తిరుమల తిరుపతి తరహాలో తెలంగాణ జానపద కళాకారులకు హరి నామ సంకీర్తన అఖండగా చేసే అవకాశం కల్పించాలని సంకల్పంతో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సంయుక్త నిర్వహణలో శ్రీ శ్రీ విజయ శంకర స్వామి శ్రీ అన్నమాచార్య కళాక్షేత్రం పీఠాధిపతులు తిరుపతి వారి ఆశీస్సులతో ఏర్పాటు చేయనైనది. సోమవారం రోజున ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అఖండ హరినామ సంకీర్తన లో భాగంగా భజన కోలాటం నృత్య కార్యక్రమాలు జరిగినవి. ఈ మొత్తం 19 గ్రూపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షు



కార్యదర్శులు సూదిని వెంకటరెడ్డి-రంగయ్య, ఉపాధ్యక్షులు వేణుగోపాలరావు, సత్యం, దేవాలయ అర్చకులు కారంపూడి రాఘవాచార్యులు మరియు మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం అధ్యక్షులు పరిమి రామావతారం, ఉపాధ్యక్షులు దుర్గి శ్రీనివాసశర్మ, కార్యదర్శి పులి కృష్ణమూర్తి ఆర్గనైజింగ్ కార్యదర్శి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్, వీరప్రతాప్, సత్యనారాయణ, జానీ, వేణుగోపాల శర్మ, నరసింహామూర్తి,కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

### విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల అహల్లాదకర వాతావరణంలో విద్యార్థుల బోధన

చిట్యాల ఫిబ్రవరి 24(సాక్ష్యం)

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల లో చందన,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోకుల సహస్ర విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉ



స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారారు పలువురు విద్యార్థులు ముఖ్య మంత్రిగా ఎమ్మెల్యేలుగా ఉన్నత అధికారులుగా మారారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపటానికి ఉపాధ్యాయులు ఏ విధంగా చేస్తున్నారని ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకుమని , సమాజం భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని తెలియజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కె వి ప్రకాష్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన విధులు హొదాల మాదిరిగానే భవిష్యత్తులో కూడా గొప్ప స్థానాలలో విద్యార్థులు ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ముఖ్యమంత్రిగా మెండే సాత్విక్, విద్యాశాఖ మంత్రిగా నారగోని నాగరాజ్,కలెక్టర్ కొత్త సృజన,డీఈవోగా మేడి ఆకాంక్ష,ఎంఈవోగా చెరుపల్లి



పాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషా అతుల్య అక్షయ,అనంతుల వెంకన్న,నర్రా బిక్షం రెడ్డి,శాలిని,పందిరి శ్రీలక్ష్మి,సబిత, సుచరిత,జ్యోతి,పూర్ణకళ,లావణ్య, లలిత,విజయలక్ష్మి,రా ంజీ,సోసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు..

### రెక్కాడితే గానీ డొక్కాడని కూలీ బతుకులు
### ఈశ్వర్ ది పూట గడవని నిరుపేద కుటుంబం
### పాగే మల్లయ్య 5వేల రూ. ఆర్థిక సహాయం అందజేత

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 24(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా ఏటురునాగారం మండలంలోని మనసపల్లి గ్రామానికి



చెందిన పాగే ఈశ్వర్ అనే వ్యక్తి పేగులు డ్యామేజీ కావడంతో ఆపరేషన్ చేయడం జరిగింది రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో కూలి పనికి పోతేగాని పూట గడవని పేదరికం ఆ కుటుంబాన్ని వెంటపడి వేదిస్తుంది. కుటుంబానికి పెద్ద దిక్కు మంచం పట్టేసరికి కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది పాగే ఈశ్వర్ కు ఇద్దరు చిన్న పిల్లలు మరియు ఆడపిల్లలు కావడంతో ఈశ్వర్ భార్య తన భర్తను కాపాడుకోవడానికి ఆసుపత్రీలా చుట్టూ తిరుగుతూ శతప్రయత్నాలు చేసింది కానీ లక్షలు ఖర్చవుతాయని వైద్యులు చెప్పడంతో పాగే ఈశ్వర్ ది సామాన్య నిరుపేద కుటుంబం కావడంతో చేసేది ఏమి లేక అందిన కాడికి అప్పులు తెచ్చి వైద్యం చేయిస్తూ దాతల సాయం కోసం ఎదురుచూశారు కానీ సహాయం ఎవరు చేయలేదు ఈశ్వర్ భార్య అష్టకష్టాలు పడుతూ స్థోమతకు మించి అప్పులు చేసి వైద్యం చేయించారు లక్షలు ఖర్చయ్యాయని ఈశ్వర్ భార్య పిల్లలు వాపోతున్నారు. ఇన్నాళ్లు ఎలాగోలా అప్పుచేసి నెట్టుకొచ్చామని, ప్రస్తుతం అప్పులిచ్చేవారు కూడా లేరని తన భార్య ఆవేదన చెందుతున్నారు.

ఆపరేషన్ అయినా ఈశ్వర్ మనసపల్లి గ్రామంలోని ఇంటికి చేరుకున్న అనంతరం నేతకాని కులస్థుల ఆధ్వర్యంలో మనసపల్లి నేతకాని గూడెం పెద్ద మనషి పాగే మల్లయ్య 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఇంకా దాతలు ముందుకు వచ్చి సాయం చేసి ఆదుకోవాలని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.తండ్రిని కాపాడుకోవడం కోసం పిల్లలు భర్త బతికించుకోవడం కోసం భార్య ఆత్రుత పడుతూ తనకు ఎంతోకొంత సహాయం చేయిస్తారని మీ అందరికీ చేతులెత్తి దండం పెడుతున్నాము అని వేడుకున్నారు

## రాజబాబు మరణం కాంగ్రేస్ పార్టీకి తీరనిలోటు

### రాజబాబు మరణం చాలా బాధాకరం

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 24 (సాక్ష్యం న్యూస్)

రాజబాబు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్ని కష్టాలలోనైనా కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుంది అని కన్నాయి గూడెం మండల కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు సోమవారం మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారగోని రాజబాబు గత వారం రోజుల క్రితం బైక్ అదుపుతప్పి రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది రాజబాబు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అనుక్షణం నిరంతరం పేదల సంక్షేమ పథకాల కోసం పేద ప్రజలకు అందేలా మన పార్టీ అధికారం రావాలని ఎన్నికలో ఎంతో కష్టపడి అధికారం తీసుకరావడానికి మండలంలో చాలా కష్టపడ్డారు అలాంటి రాజబాబు చనిపోవడం చాలా బాధాకరం వారికీ వారి కుటుంబానికి అర్హత అయినా ప్రతి సంక్షేమ పథకాలు అందేలా మంత్రిగారు మన సీతక్క కాంగ్రెస్ పార్టీ పక్షణ అండగా ఉంటాం అని,మారగోని రాజబాబు కుటుంబానికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సునార్కని నారాయణ, మండల ఇంచార్జి జాడి రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, మండల సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్



సునార్కని సాంభశివ, యూత్ కాంగ్రేస్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ దుర్గం బైరేష్, మండల నాయకులు సునార్కని జెలందర్,గ్రామ సీనియర్ నాయకులు తాటి లచ్చులు సునార్కని ఆనందరావు, తాటి రాజు, కోరుకొప్పుల లచ్చలు, సునార్కని నారాయణ, జనగాం మహేష్, ముక్కెర రాజు, మారగోని కిష్టయ్య చంటి, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి కి రామప్పలో ఏర్పాట్లు పూర్తి.

### జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలి. కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 24 (సాక్ష్యం న్యూస్)

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో కొలువు దీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. సోమవారం సాయంకాలం రామలింగేశ్వర రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి జరిగే జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పటు చేయడం జరిగిందని మూడు



రోజులలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. సాయంకాలం ఐదు గంటల అనంతరం రామప్ప కట్ట పైకి ఎవర్ని అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మహా జాతరను పురస్కరించుకొని సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు స్వచ్ఛమైన మంచినీటి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఎం సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, డి.ఎస్.పి రవీందర్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, సరఫరా ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో కబడ్డీ విజేతగా భద్రాద్రి బాలికల జట్టు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 24 ,(సాక్ష్యం న్యూస్ )

వికారాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 34వ సబ్ జూనియర్





అంతర్రాష్ట్ర బాలబాలికల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీల్లో ఫైనల్ మ్యాచ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు సత్తా చాటింది. సోమవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి జిల్లాలోని క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటేలా చేసేందుకు కృషి చేస్తున్నామని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులకు సింథటిక్ మ్యాట్ తో కూడిన కబడ్డీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో భవిష్యత్ లో మంచి హొదాతో కూడిన ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, జాతీయ స్థాయిలో రాణించి భద్రాద్రి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ - భద్రాద్రి జిల్లా సెక్రటరీ కె స్వాతిముత్యం, ట్రెజరర్ నరేష్, కోచ్ సిహెచ్ రాంబాబు, వెంకట్, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, కుంచం వెంకటేష్ , తదితరులు ,పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపండి: సీఐ అశోక్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 24 ,(సాక్ష్యం న్యూస్ )

వీధులలో, నివాస గృహాలలో, దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అశ్వాపురం సీఐ గూడ అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ఆరుబయట పడుకునేవారు నగదు, నగల భద్రతవిషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలిపారు.మీరు ఇంటికి తాళాలు వేసి వెల్లే సందర్భాలలో నగలను, విలువైన వస్తువులను ఇంట్లో వదిలేసి వెల్లకుండా బ్యాంకు లాకర్ లలో భద్రపరుచుకోవాలన్నారు.మీ పరిసరాలలో అనుమానిత



వ్యక్తుల సంచారం, అనుమానించదగిన పరిస్థితులు కనిపించినట్లయితే ఏ మాత్రం సంకోచించకుండా, జాప్యం చేయకుండా తక్షణమే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ భద్రత, మా బాధ్యతగా భావించి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేరాల నియంత్రణలో ప్రజలు, పోలీస్ లు పరస్పర సహకారంతో ముందుకు సాగాలన్నారు.

## డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్.. ఎస్సై నరేష్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 24 ,(సాక్ష్యం న్యూస్ )
డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాల నడిపే వారికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తెలియజేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజా ఐపిఎస్ ఆదేశాల మేరకు లైసెన్సులు లేని వారికి రవాణా శాఖ అధికారులతో సమన్వయం పాటిస్తూ లైసెన్సులు తీసుకునే విధంగా



చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. లైసెన్సులు లేకుండా ఆటోలను నడుపుతున్న రామవరం, సూపర్ బజార్,లక్ష్మీదేవిపల్లి,సుజాతనగర్ అడ్డా లకు చెందిన ఐదుగురు డ్రైవర్లకు జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో లెర్నింగ్ లైసెన్స్ లను ఇప్పించినట్లు ఆయన తెలియ జేశారు.డ్రైవింగ్ లైసెన్సులు పొందడానికి అర్హతలు కలిగి ఉండి లైసెన్సులు తీసుకోకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## అఖిలభారత పద్మశాలి మహాసభను జయప్రదం చేయండి :మాచర్ల

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 24 ,(సాక్ష్యం న్యూస్)
హైదరాబాదులో మార్చి 9న జరిగే 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ ను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు పిలుపునిచ్చారు. సోమవారం మణుగూరు పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశాలిలందరూ ఐక్యతతో ఉంటూ హక్కులను కాపాడుకోవాలంటే చట్ట సభలలో మనం ఉండాలని, రాజకీయంగా ఎదగాలన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా యువ తరం బాపూజీ అడుగుజాడల్లో నడవాలన్నారు. మార్చినెల 9న మహాసభకు సంబంధించి భారీగా కుల బాంధవులు తరలిరావాలని పిలుపునిచ్చారు.అనంతరం పద్మశాలీలకు అందుతున్న ప్రభుత్వ



పథకాలపై చర్చించారు. మార్చి 9న,ఆ 17వ అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభ, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 8వ మహాసభ హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరుగు సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వర రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, చీఫ్ అడ్వైజర్ గుండ్ల వెంకటేశ్వరావు (జి వి), సందా సత్యనారాయణ, చిలకా వెంకట్రామయ్య,కొరివి బసవయ్య, ఎనగాల వెంకన్న, సిరిపురం కోటేశ్వరరావు, తాటి సత్యనారాయణ, జాగరపు కనకయ్య, ఎర్రం రత్నాకర్, కానూరి రామకృష్ణారావు, కొంగర ఏడుకొండలు,దాసరి అనిల్ కుమార్, పద్మశాలి కుల బాంధవులు , తదితరులు,పాల్గొన్నారు

## విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞాన వైఖరులను పెంపొందించాలి...

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భద్రయ్య..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 24 ,(సాక్ష్యం న్యూస్ )బీ
విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞాన వైఖరులను పెంపొందించాలని ప్రభుత్వ



డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భద్రయ్య అన్నారు . సోమవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం పై నిర్వహించిన అవగాహన సదస్సులు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞాన వైఖరులను పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక వారు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. మూఢనమ్మ కాలకు వ్యతిరేకంగా విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, విద్యార్థులలో సైన్సు పై పరిశోధన చేయడానికి ఎంతో ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.భూమి మీద జీవం పుట్టుక జీవులలో పరిణామ దశలను వివరించారు. జాతులు అంతరించిపోవడానికి గల కారణాలు, శాస్త్ర సిద్ధాంతాలకు ఉన్న పరిమితులను వివరించారు. వక్తగా మే రెడ్డి ఇంద్రసేనారెడ్డి జనవిజ్ఞాన వేదిక ద్వారా విద్యార్థులకు వైజ్ఞానిక వైఖరులను పెంపొందించుటకు చేస్తున్న కృషిని, చెకుముకి మాసపత్రిక ద్వారా విద్యార్థులకు విజ్ఞానాన్ని ప్రతినెల అందిస్తున్న విధానాన్ని వివరించారు. విద్యార్థులు కూడా సైన్సులో తమ రచనలను ప్రశ్నలను శాస్త్రీయ పరిశోధనలను చెకుముకి మాసపత్రికకు పంపవచ్చున్నారు. విద్యార్థులు నిరంతరం సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల ప్రెసిడెంట్ బొల్లు అయిలయ్య, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ప్రతినిధి నాగుల జ్యోతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్స్, విద్యార్థిని విద్యార్థులు , తదితరులు,పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### టిడబ్ల్యూ జెఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్

### టి డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన

ములుగు ప్రతినిధి,ఫిబ్రవరి 24, (సాక్ష్యం న్యూస్)
జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యుఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఈవో అల్లం రాజకుమార్ కు సమస్యలతో కూడిన వివిధ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబడే పాత్రికేయుల పరిస్థితి రాష్ట్రంలో దారుణంగా తయారైందని అన్నారు. ప్రతినిత్యం అనేక రకాల ఒడిదుడుకుల మధ్య వృత్తి బాధ్యతలను పాత్రికేయులు సాహసోపేతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా పాత్రికేయుల సమస్యలు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయని అన్నారు. ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ దాటవేత ధోరణిని పాలకులు అవలంబిస్తున్నారని పేర్కొన్నారు.
ప్రభుత్వాలు హామీ ఇచ్చిన అంశాలను వెంటనే పరిగణలోకి తీసుకొని అమలుపరచాలని ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.
ఇళ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ దాఖల చేసి జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి లేకపోతే కొత్త విధానం ద్వారా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు పరచాలని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం అందే విధంగా చర్యలు చేపడుతూ కాంట్రిబ్యూషన్ను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. నూతన అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఇప్పటికే రెండు పర్యాయములు వాయిదా వేయడం జరిగిందని అర్హులైన జర్నలిస్టులందరికీ నూతన అకటేషన్ కార్డులు ఇవ్వాలని పిడబ్ల్యూజేఎఫ్ తరపున కోరుతున్నామని అన్నారు. పక్క రాష్ట్రాల మాదిరిగానే జర్నలిస్టులకు ప్రయాణ ఏర్పాట్లను ప్రభుత్వం ఏర్పరచాలని అన్నారు. పలుచోట్ల జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పై




నాయకులు కోర్టుకు వెళ్లడం జరిగిందని జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చి ఇన్న స్థలాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యుజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ, నాయకులు జలిగపు కిరణ్, గిరిజన జర్నలిస్టు యూనియన్ నాయకులు భూక్య సునీల్ లు మద్దతు పలికారు. టిడబ్ల్యూ జెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్రా రఘువీర్, సామ బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు ఆవుల వెంకన్న, ఎండి రఫీ,గజ్జి రాజేష్, నాగపురి హరినాథ్ గౌడ్, గాదే సుమన్, ఓరుగంటి బిక్షపతి, దొంగరి రాజేందర్, పిట్టల శివతేజ తదితరులు పాల్గొన్నారు.
ప్రభుత్వ పెన్షన్ వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికడుతూ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రివేళ ఆఫీసు నుండి ఇంటికి ప్రయాణించేందుకు అవసరమైన

## ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ డివిజనల్ కమిటీ సభ్యురాలు పుల్సం పద్మ అలియాస్ ఊరే అలియాస్ గంగక్క

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 24 (సాక్ష్యం న్యూస్)
పుల్సం పద్మ అలియాస్ ఊరే, దివంగత కటకం సుధర్శన్ అలియాస్ ఆనంద్ (సెంట్రల్ కమిటీ సభ్యుడు సి సి ఎం, పొలిట్‌బ్యూరో సభ్యుడు – పి బి ఎం యొక్క భార్య, వయస్సు: 52 సంవత్సరాలు, ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం, తుపాకులగూడెం గ్రామానికి చెందిన వారు, సి ఆర్ బి ప్రెస్ టీమ్, డి కె ఎస్ జడ్ సి లో డివిజనల్ కమిటీ సభ్యురాలిగా డి వి సి ఎం పనిచేసిన ఈమె , ములుగు జిల్లా సూపరింటెండెంట్



ఆఫ్ పోలీస్ డా. శబరీష్.ఐపిఎస్ ఎదుట లొంగిపోయింది. మావోయిస్టు సిద్ధాంతాలు వ్యర్థమని గ్రహించి, తన కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని ఈమె ఈ నిర్ణయం తీసుకుంది. ఈమె తన తల్లిదండ్రులకు పెద్ద కుమార్తె, ఈమె కు ముగ్గురు తోబుట్టువులు ఉన్నారు. ఈమె స్వగ్రామం తుపాకులగూడెం. ఇది అధిక సాంద్రత గల అటవీ ప్రాంతంలో ఉంది. ఈమె పేద గిరిజన కుటుంబానికి చెందినది. ఏటూరునాగారం దళం తరచూ వారి గ్రామానికి వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. పి డబ్ల్యూ జిసిద్ధాంతం పట్ల ఆకర్షితురాలై, ప్రేరణ పొందింది.1998లో సీపీఐ ఎంఎల్.పి డబ్ల్యూ జి లో చేరి, 2001 వరకు ఏటూరునాగారం దళంలో పార్టీ సభ్యురాలిగా పని చేసింది. 2001లో మహిళా దళంకి బదిలీ అయ్యి 2004 వరకు అక్కడ పనిచేసింది. 2005లో ఈమె మహిళా దళం కమాండర్‌గా నియమితురాలైనది. అదే ఏడాది కటకం సుధర్శన్ అలియాస్ ఆనంద్ సీసీఎమ్ ను వివాహం చేసుకొని, ఆనంద్ రక్షణ విభాగానికి బదిలీ అయింది.2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న ఒత్తిళ్ల కారణంగా భర్త ఆనంద్ సీసీఎం తో కలిసి డి కె ఎస్ జడ్ సి కి బదిలీ అయ్యింది. అదే సంవత్సరంలో ఈమె ఏరియా కమిటీ సభ్యురాలు గా పదోన్నతి పొంది, ఆనంద్ రక్షణ విభాగంలో డిప్యూటీ కమాండర్‌గా పనిచేసింది.ఈమె తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అనేక హింసాత్మక ఘటనల్లో పాల్గొంది. అందుబాటులో ఉన్న సమాచారం ఈమె స్వయంగా వెల్లడించిన వివరాల ప్రకారం, ఈమె మూడుసార్లు కాల్పులలో పాల్గొంది2002 – రెడ్డిపల్లి పోలీసు మరణం.2017 – నేషనల్ పార్క్ పోలీసు మరణం.2020 – వెస్ట్ బస్తర్ ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.
సీపీఐ (మావోయిస్టు) పార్టీలో అనేక మంది సీనియర్ క్యాడర్లు 60 ఏళ్లు దాటడంతో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం వల్ల తగిన చికిత్స అందడం లేదు. ముఖ్యమైన నేతల అరెస్టులు, మరణాలు, లొంగిపోయే సంఘటనలు పార్టీ భద్రత, సామాజిక స్థాయిలో పెద్ద దెబ్బ కొట్టాయి. నాయకత్వ లోపం కారణంగా పార్టీ రాజకీయ విద్యపై దృష్టిని కోల్పోయి, కేవలం మిలిటరీ చర్యలకే పరిమితమైంది. దీని వల్ల సాయుధ దళాలు లొంగిపోవడం రోజురోజుకు పెరుగుతోంది, ఎందుకంటే మావోయిస్టు సిద్ధాంతంపై వారిలో నమ్మకం తగ్గిపోతోంది. కొత్త సేఫ్ క్యాంపుల స్థాపన, కూంబింగ్ ఆపరేషన్లు, కాల్పుల మార్పిడులు, అరెస్టులు లొంగిపోతున్న క్యాడర్ల సంఖ్య పెరగడం వల్ల పార్టీ పట్టు తగ్గిపోతోంది.
జూలై 2024లో, ఈమె ఒక ద్విచక్ర వాహనంపై ప్రమాదవశాత్తు పడిపోవడంతో ఎడమచేతికి తీవ్ర గాయమైంది. ఆరోగ్య సమస్యలు పెరుగడంతో పార్టీ కష్టాలను తట్టుకునేందుకు శారీరకంగా సామర్థ్యం కోల్పోయింది. ఈమె తెలంగాణ ప్రభుత్వ పునరావాస కార్యక్రమాల వైపు ఆకర్షితురాలై మరియు తన కుటుంబంతో ప్రశాంతమైన జీవితం గడపాలని సంకల్పించుకుంది. ప్రస్తుతం మావోయిస్టు మిలిటెంట్ పోరాటానికి ఏ విధమైన మద్దతు లేదు. డిజిటల్ విప్లవం, ప్రభుత్వ ప్రజాస్వామిక సంక్షేమ విధానాల కారణంగా మావోయిస్టు ఉద్యమ ప్రాముఖ్యత పూర్తిగా తగ్గిపోయింది. (మార్క్సిజం–లెనినిజం–మావోయిజం) సిద్ధాంతానికి ఆధునిక కాలంలో ప్రాముఖ్యత లేదని అర్థం చేసుకుంది. నిరర్థకమైన హింసను కొనసాగించడానికి ఎటువంటి కారణం లేదని, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు మావోయిస్టు సిద్ధాంతాన్ని తిరస్కరించారని నొక్కి చెప్పింది. అందువల్ల, మావోయిస్టు క్యాడర్లు అస్త్రాలను వదిలి ప్రధాన స్రవంతిలో చేరాలని ఈమె విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా, మిగతా మావోయిస్టు పార్టీ నాయకులు మరియు పార్టీ సభ్యులు ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి రివార్డ్‌తో పాటు, ప్రభుత్వ పునరావాసం కల్పించి, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ములుగు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డా. శబరీష్ . ఐపిఎస్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఓఎస్డీ గీతే మహేష్ బాబాసాహెబ్ ములుగు రవీందర్ లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారుడికి నేతాజీ వాకర్స్ చేయూత

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 24, (సాక్ష్యం న్యూస్ ) :
జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు అపక సతీష్ కు మణుగూరు నేతాజీ వాకర్స్ ఆధ్వర్యంలో సోమవారం రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా నేతాజీవాకర్స్ మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలం, మారాయిగూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచారన్నారు. గత నెల జనవరి కేరళ కున్నాంకులంలో నిర్వహించిన అల్ ఇండియా సీనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 100, 200 మీటర్ల రన్నింగ్



విభాగాల్లో గోల్డ్, లాంగ్ జంప్ విభాగంలో బ్రాంజ్ పతకాలు సాధించాడనీ తెలిపారు. ప్రస్తుతం బెంగుళూరులో జరిగే ఏసియా జాతీయ అథ్లెటిక్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న నేతాజీ వాకర్స్ టీం మణుగూరు లోని భార్గవ ఆటోమొబైల్స్ ఎన్ విజయ భాస్కర్ రెడ్డి, రావులపల్లి రామూర్తి సారధ్యంలో రూ.10 వేలు అందజేయడం జరిగిందన్నారు. అథ్లెటిక్స్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి భద్రాద్రి జిల్లాకు, ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్, సామ శ్రీనివాస రెడ్డి, కటకం సతీష్, వడ్డాణం రమేష్, మైత్రి శంకర్ రెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొరిమిల్ల శ్రీనివాస్ ,తదితరులు, పాల్గొన్నారు.

## బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

పాట్నా,ఫిబ్రవరి24(సాక్ష్యం): బీహార్‌లో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాట్నాలోని మసౌర్హిలోని నూరా వంతెనపై ట్రక్కు, టెంపో వాహనాలు రెండు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై మసౌర్హి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డిపిఒ) సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆదివారం రాత్రి నూరా బ్రిడ్జిపై జరిగిన ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాము. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదం

# బిజెపి నేతలు తప్పుడు ప్రచారాలతోనే వస్తున్నారు

### బరిలో లేని బి అర ఎస్ కాంగ్రెస్ ను ఓడించాలంటున్న ఎవరికి ఓటు వేయాలో చెప్పాలి

నిజామాబాద్, సాక్ష్యం,
బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రభుత్వాన్ని బలహీనపర్చాలని చూస్తున్నాయని, నాలుగు కోట్ల ప్రజల ఆలోచనలతో ఎన్నికైన ప్రజాప్రభుత్వమని దీనిని కూల్చడం ఎవరి తరం కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాలులో సోమవారం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ కుట్రలు మానడం లేదని, తెలంగాణతో బీఆర్ఎస్ కు పేరు తప్ప ఇంకేమి లేదని, ముందు మీ పరిస్థితిని మరు అంచనా వేసుకోవాలని హితవు పలికారు. అభ్యర్థి లేని ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ నిలిచిందన్నారు. నెలల పాలనలో కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్న బీఆర్ఎస్ వాళ్లు తమ పదేళ్ల పాలనలో ఏం చేశారోచెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల ఉ ద్యోగాల నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తూ హైదరాబాద్ లోని అశోక్ నగర్, దిల్ సుఖ్ నగర్, అమీర్ పేట్ చౌరస్తాల్లోని కోచింగ్ సెంటర్ల చుట్టూ పదేళ్లు తిరగడానికే సరిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ ఇచ్చినట్టే ఇచ్చి వాళ్లే కోర్టులకు వెళ్లారని, పదేళ్లు ఉద్యోగార్థులను కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారన్నారు. ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో 55,163 ఉద్యోగాలను భర్తీ చేశామని, ఇందులో 11వేల టీచర్లు, 15వేల పోలీసులు, 6వేల మెడికల్ సిబ్బందితోపాటు ఇతర ఉద్యోగాలను భర్తీ చేసింది వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. ఇన్ని చేశాం కాబట్టే తాము పట్టభద్రులను అడుగుతున్నామన్నారు. టీచర్ల ఓట్లు సమోషన్లను పూర్తి చేశామని, తండాలు, ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు వేస్తున్నామని, మేము చెప్పింది నిజాం కాబట్టే మేము ఓట్లు అడుగుతున్నామన్నారు. టీచర్ల ప్రమోషన్లను పూర్తి చేశామని, తండాలు, గూడెంలలో టీచర్లను భర్తీ చేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామన్నారు. టాటా కంపెనీతో ఒప్పందం చేసుకుని 65 ఐటీఐలను అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రే చేశామని, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని దేశంలో ఎక్కడా లేని విధంగా పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రారంభించామని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివరిటీని ప్రారంభించామని వివరించారు. ఇన్ని చేసిన తమకే ఓటు అడిగే హక్కు ఉందని పేర్కొన్నారు.

నరేంద్ రెడ్డి వారధిగా ఉంటారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడినా ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదని, కానీ పట్టభద్రులు, రైతులు, ఉద్యోగుల తరఫున శాసన మండలిలో మాట్లాడే వ్యక్తి లేకుండా పోతారని రేవంత్ రెడ్డి అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యావేత్త అయిన నరేందర్ రెడ్డిని తమ పార్టీ తరపున బరిలోకి దించామన్నారు. ఆయన మీకు, ప్రభుత్వానికి మధ్య ధిలా పని చేస్తారన్నారు. బీజేపీ వాళ్లు వండిన అన్నంలో ఉప్పు వేసే రకాలని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బండి



సంజయ్ తన కన్నా బడా బీసీ లేడంటున్నాడు. జిల్లా కేంద్రంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాలులో సోమవారం నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. భావోద్వేగాలు రెచ్చగొట్టడం, వీధి నాటకాలు వేయడమే బీజేపి పని అని తాము చేసిన కుల గణనలో తప్పులు ఎక్కడ ఉన్నాయో చూయించి మాటాలడాలని సవాల్ చేశారు. తనకు తెలిసి రాజ్యాంగం ప్రకారం 1960 నుంచి ఎర్కొన్నారు. గుజరాత్ లో ముస్లింల కులాలు బీసీల్లో ఉన్నారని, మధ్య ప్రదేశ్, మహారాష్ట్రలో ముస్లిములు బీసీ రిజర్వేషన్లు పొందుతున్నారన్నారు. కావాలంటే తాను నిజనిర్ధారణ కమిటీలను పంపిస్తానని అన్నారు. తామెవరినీ ఎందులో చేర్చలేదని, కులగణన చేపట్టామని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో బీజేపీ, బీఆర్ఎస్ మిలాఖత్ అయ్యాయని, ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును విదేశాల నుంచి తీసుకురాకుండా బండి సంజయ్, కిషన్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అలాగే గొర్రెలు, ఈ కార్ స్కాముల్లో తాము కేసులు నమోదు చేస్తే ఈడీ వచ్చి ఫైళ్లను తీసుకెళ్లిందని, కేటీఆర్, హరీశ్ రావును కేసుల నుంచి కాపాడేందుకు బండి, కిషన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. మంద కృష్ణ మాదిగను కౌగిలించుకున్న నరేంద్ర మోడీ మాదిగల సమస్యను పరిష్కరించాడా..? సీఎం రేవంత్ పరిష్కరించాడా..? అనేది ఆలోచించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## తన్నెల్లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు స్లీపర్ డాగ్ ల సేవలు

నల్గొండ పిబ్రవరి 24(సాక్ష్యం న్యూస్):
ఎస్ ఎల్ బి సి దోమలపెంట వద్ద జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ, నేవి, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగ



లకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటివరకు ఏడు సార్లు టన్నెల్ లో తనికీలు నిర్వహించాయి. వీరి బృందంలో దాదాపు 584 నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాకండ్ లో జరిగిన విపత్తులలో ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషనలను సమర్ధవంతంగా నిర్వహించాయి. వీరితోపాటు 14 మంది ర్యాట్ (ర్యాట్ హెూల్ టీమ్)మైనర్స్ ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితోపాటు, టన్నెల్ లో ఉన్న వారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిప్పర్ డాగ్స్ లను కూడా రప్పించారు.



అయితే, నీరు ఉన్నందున ఈ స్నిప్పర్ డాగ్స్ లోపలికి వెళ్లలేక పోయాయి. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వీయర్ బెల్ట్ కు మరమ్మత్తులు చేపట్టారు. కాగా, టన్నెల్ లోపలికి పై నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్ ) ప్రతిపాదనను తోసిపుచ్చారు. 5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయిం, పగల్లు పని చేస్తున్నాయి....... కాగా, టన్నెల్ లో సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం ఉదయం నుండి దోమలపెంట ప్రాజెక్టు సైట్ లో ఉండి పర్యవేక్షిస్తున్నారు. సోమవారం సాయంత్రం జెపి కార్యాలయంలో సహాయ కార్యక్రమాలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , స్థానిక ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ, హైడ్రా కమీషనర్ రంగనాధ్, ఆర్మీ, నేవి, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, ఎం ఓ ఆర్ టి హెచ్, నవయుగ, ఎస్ సి సి ఎల్, జేపి సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం విలేకరులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ టన్నెల్ లో చిక్కుకున్నవారిని వెలికితీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికీ వారు సజీవంగా ఉన్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు. టన్నెల్ లో చిక్కుకున్న ఒక అధికారి మొబైల్ ఫోన్ రింగ్ అయిందని, దాని ప్రకారం సిగ్నల్ తో వారి లొకేషన్ గుర్తించామన్నారు.

## నలందా విద్యాలయ విద్యార్థులు

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్న ఘనంగా వేడుకలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా పట్టణంలోని నలంద విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.2008-09 బ్యాచ్ విద్యార్థులు 16 ఏళ్లు పూర్తి కావడంతో, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు.వివిధ ప్రాంతాల్లో



స్థిరపడిన 48 మంది పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి జ్యోతిని వెలిగించి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం దివంగత గురువులు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి సార్ తోటి విద్యార్థి లక్ష్మి నారాయణ ల ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు. దివంగత గురువుల జ్ఞాపకాలను నెమరేసుకుని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు భావోద్వేగానికి గురయ్యారు. పలువురు విద్యార్థులు గతంలో చదువుతో పాటు సంస్కారాన్ని నేర్పించిన గురువులకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఉపాధ్యాయులందరిని విద్యార్థులు అందరూ శాలువాలు, బహుమానాలతో సన్మానించి ప్రతి ఉపాధ్యాయునికి ఒక మొక్కను అందించడం జరిగింది.

## జంగం నాగేశ్వరి వివాహిత దృశ్యమైన ఘటన

సాక్ష్యం న్యూస్ సదాశివపేట



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలో జంగం నాగేశ్వరి అనే వివాహిత దృశ్యమైన ఘటన చోటు చేసుకుంది సిఐ మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా పెద్ద కొడంగల్ మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన జంగం నాగేశ్వరి ఆదివారం ఉదయం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయిందని భర్త శివరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు

# కీలక ఖనిజాల మైనింగ్లో తెలంగాణ ప్రధాన భూమిక పోషిస్తుంది :భట్టి విక్రమార్క..

### 11 రకాల కీలక ఖనిజాల ఉత్పత్తికి పరస్పర సహకారం.. రోస్ బెట్స్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఫిబ్రవరి 24, (సాక్ష్యం న్యూస్ )
భారతదేశంలో కీలక ఖనిజాల మైనింగ్ లో తెలంగాణ రాష్ట్రం ప్రధాన భూమిక పోషిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు





.సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) రాష్ట్ర ఆర్థిక వాణిజ్య ఉపాధి శిక్షణ శాఖ మంత్రి రోస్ బెట్స్ ,రాష్ట్ర అధికారుల బృందంతో నిర్వహించిన కీలక ఖనిజాల ఉత్పత్తి వ్యాపార విస్తరణ అవకాశాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో కీలక ఖనిజాల టెక్నాలజీ, మైనింగ్ రంగంలో పరస్పర సహకారం, భాగస్వామ్యానికి ముందడుగు వేయడం గొప్ప శుభ పరిణామమని, ఇది తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిపోనున్నదనీ రాష్ట్ర ముఖ్యమంత్రి క్వీన్స్ లాండ్ కి తన అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో విద్యుత్ వాహనాలు సోలార్ విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టెమ్ లకు విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ రంగానికి అవసరమైన వనడియం, కోబాల్ట్, ఇండియం, క్రోమియం, టైటానియం వంటి 11 రకాల కీలక ఖనిజాలు ఎంతో అవసరమై ఉన్నాయని, ఇప్పటివరకు ఈ కీలక ఖనిజాలను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. అయితే ఈ ఖనిజాల లభ్యత క్వీన్స్ లాండ్ లో అధికంగా ఉన్నందున వీటి ఉత్పత్తి, విక్రయానికి పరస్పర లబ్ది చేకూరే వ్యాపార ఒప్పందంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. రాష్ట్రం 2029-30 నాటికి 20,000 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యాన్ని సాధించడం ద్వారా దేశానికే అదర్శప్రాయంగా నిలవాలని ప్రణాళికలు అమలు జరుపుతోందని, ఈ విషయంలో క్వీన్ లాండ్స్ సహకారం తీసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం, క్వీన్స్ ల్యాండ్ మధ్య సంయుక్త మైనింగ్ మినరల్ వ్యాపారానికి సింగరేణి సంస్థ ఒక నోడల్ ఏజెన్సీగా నియమిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే క్వీన్స్ లాండ్స్ తో రక్షణకు సంబంధించి సిమ్టార్స్ తో, మైనింగ్ ,టెక్నాలజీకి సంబంధించి సి.ఎస్.ఐ. ఆర్.ఓ. తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకొని సేవలు పొందుతుందని, ఇప్పుడు క్వీన్స్ ల్యాండ్ మంత్రి సమక్షంలో కీలక ఖనిజాల వెలికితీత, భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలు సాంకేతికత, రక్షణ పెంపుదలకు, వెంటిలేషన్ మెరుగుదల, ఎక్కువ లోతులో ఉన్న బొగ్గు నిల్వల తవ్వకానికి సంబంధించి ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై పరస్పర అవగాహనతో వ్యాపార ఒప్పందం కోసం ముందుకు పోతుందన్నారు. త్వరలోనే పై అంశాలపై అధ్యయనం అవగాహన కోసం సింగరేణి నుంచి బృందాన్ని క్వీన్స్ లాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు.
అనంతరం రోస్ బేట్స్ మాట్లాడుతూ మైనింగ్ రంగంలో అపారమైన అనుభవం ఉన్న సింగరేణితో ఇప్పటికీ తమతో గల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. కీలక ఖనిజాలైన కోబాల్ట్, టైటానియం, గ్రాఫైట్, క్రోమియం, టంగ్ స్టన్, యాంటీమోనీ, రీనియం, ఇండియంతో పాటు రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక ఖనిజాలను తమతో కలిసి ఉత్పత్తి చేయడానికి ఉమ్మడి భాగస్వామ్యంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు.
సౌర విద్యుత్, పవన విద్యుత్ రంగాలలో తమ తరపున పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ-క్వీన్స్ లాండ్ రాష్ట్ర తమ మైనింగ్, మినరల్ వనరుల సద్వినియోగ వ్యాపారాలకు నోడల్ అధికారులను నియమిస్తామని తెలిపారు. మార్చి నెలలో క్వీన్స్ లాండ్ లో పెద్ద ఎత్తున నిర్వహించే వ్యాపార సదస్సుకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. అనంతరం సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలు అవకాశాలు అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.
ఈ సమావేశంలో క్వీన్స్ లాండ్ ప్రభుత్వ చీఫ్ ఆఫ్ స్టాఫ్ మైఖేల్ నెగెర విచ్, వాణిజ్య పెట్టుబడుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్టిన్ మెక్ గోవాన్, సౌత్ ఏషియా పెట్టుబడుల సీనియర్ కమిషనర్ అభినవ్ భాటియా, సౌత్ ఏషియా సీనియర్ డైరెక్టర్ మునిష్ కౌశల్, సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జీఎం కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి. పి. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ , డి.రవి ప్రసాద్ , తది తరులు ,పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 24,( సాక్ష్యం న్యూస్)
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులను తెలిపారు.చర్ల మండలం వీరాపురం గ్రామానికి చెందిన కర్ల నాగేశ్వరరావు సన్నాఫ్ బతకయ్య వీరాపురం గ్రామంలో సర్వే నంబర్. 22/2 లో 49-50 సెంట్ల భూమిని సరిహద్దులు తెలుసుకొనుటకు ఇప్పటికే చర్ల తాసిల్దార్ కార్యాలయంలోదరఖాస్తు చేసి వున్నానని కావున వీరాపురం గ్రామంలో నాకు సంబంధించిన భూమిలో సర్వే నిర్వహించి సరిహద్దులు చూపించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం తహసిల్దార్ కు ఎండార్స్ చేశారు.అన్నపురెడ్డి పల్లి మండలం పెంట్లం గ్రామానికి చెందిన బొమ్మ కంటి కుమారి వైఫ్ ఆఫ్ నరసింహ గత (25) సంవత్సరాలుగా పూరి ఇంటిలో నివసించుచున్నామని తాజాగా జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే లిస్టులో నా పేరు నమోదు కాలేదని నాది తాటాకు ఇల్లు కానీ సర్వే చేసేవారు ఇంటి ఫోటో తీయకుండా సిమెంట్ కాంక్రిట్ స్లాబ్ అని తప్పుగా నమోదు చేసినారని ఇందిరమ్మ ఇళ్ల లిస్టు అర్హుల జాబితాలో ప్రాధాన్యత కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ కు ఎండార్స్ చేశారు.బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి వెంకటేశ్వర్లు సన్నాఫ్ వీరయ్య 2008 డీఎస్సీ పరీక్షలు రాసి ఉతీర్ణత సాధించానని కానీ ఇప్పటి వరకు నాకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేవని నాకు ఎస్జిటి కాంట్రాక్టు టీచర్ పోస్ట్ ఇప్పించగలరని మా కుటుంబాన్ని ఆదుకోగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి అందర్స్ చేశారు.కొత్తగూడెం హనుమాన్ బస్తీకి చెందిన పాక వెంకటేశ్వర్లు సన్నాఫ్ మల్లయ్య మా అమ్మ పాక కనకమ్మ అనారోగ్యం కారణంగా గత కొంతకాలం మంచానికే పరిమితమై కొంత కాలం క్రితం మా స్వగృహం లో నే మరణించారని గతంలో మా తల్లి మరణ ధ్రువీకరణ పత్రము తీసుకోలేదని నేను నిరక్షరాసుడైన కారణంగా మరణ ధ్రువీకరణ పత్రం ఎలా పొందాలో తెలియక తీసుకోలేదని అన్నారు.మా అమ్మ బ్యాంకు ఖాతా నందు ప్రస్తుతం రూ .75 వేలు నగదు ఉన్నట్లు బ్యాంకు అధికారులు మాకు తెలియపరచారని అట్టి నగదును వారసుడైన నాకు



చెందాలంటే మా అమ్మ మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని బ్యాంకు అధికారులు తెలిపారని, ధ్రువీకరణ కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని సుమారు మూడు నెలలు గడిచిన ఇప్పటివరకు ధృవీకరణ పత్రం జారీ కాలేదని తెలిపారు.కావున మా అమ్మ మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవోకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం పెంట్రామ్ చెలక గ్రామానికి చెందిన ఈసం కార్తీక్ సన్నాఫ్ భద్రయ్య మా ఊర్లో గ్రంథాలయ భవనం నిర్మించడానికి మా ఊరి పెద్దలు మా ఇంటి స్థలం అడిగారని అందుకు మేము గ్రంథాలయంలో ఏదైనా పని ఇప్పించగలరని ఆ పెద్దలను కోరామని దానికి వాళ్లు అంగీకరించారని కానీ ఆ భవనం కట్టి రెండు సంవత్సరాలు దాటుతున్న కనీసం దాన్ని పట్టించుకోని నాధుడే లేరని మా ఊరి గ్రంథాలయాన్ని ప్రారంభించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గ్రంధాలయ ఛైర్మెన్ కు ఎండార్స్ చేశారు.
ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## నలందా విద్యాలయ విద్యార్థులు

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్న ఘనంగా వేడుకలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా పట్టణంలోని నలంద విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.2008-09 బ్యాచ్ విద్యార్థులు 16 ఏళ్లు పూర్తి కావడంతో, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువులతో కలిసి



వైభవంగా నిర్వహించారు.వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన 48 మంది పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి జ్యోతిని వెలిగించి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం దివంగత గురువులు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి సార్ తోటి విద్యార్థి లక్ష్మి నారాయణ ల ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు. దివంగత గురువుల జ్ఞాపకాలను నెమరేసుకుని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు భావోద్వేగానికి గురయ్యారు. పలువురు విద్యార్థులు గతంలో చదువుతో పాటు సంస్కారాన్ని నేర్పించిన గురువులకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఉపాధ్యాయులందరిని విద్యార్థులు అందరూ శాలువాలు, బహుమానాలతో సన్మానించి ప్రతి ఉపాధ్యాయునికి ఒక మొక్కను అందించడం జరిగింది

# సంత నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి..

### ప్రమాదాలు జరిగితేనే చర్యలు చేపడతారా.....

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 24,( సాక్ష్యం న్యూస్)
బూర్గంపాడు మండలం సారపాక ప్రధాన రహదారి ప్రాంతంలో ఆదివారం రోజు జరిగే సంత వలన మొత్తం ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుందని ఆ ప్రాంతం వాసులు తెలుపుతున్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసారపాక గ్రామపంచాయతీ నిబంధన ప్రకారం నేషనల్ హైవే రహదారి ప్రాంతంలో దుకాణాలు పెట్టడానికి అనుమతులు లేవు, కేవలం రహదారికి లోపలవైపు మాత్రమే దుకాణ సముదాయాలు ఉండాలని చెబుతున్న, నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా ప్రధాన రహదారి ప్రాంతంలో దుకాణ సముదాయాలు ఏర్పాటు చేసే విధంగా నిర్వాహకులు ప్రోత్సహిస్తూ డబ్బులు వసూలు చేసుకుని జోబును నింపుకుంటూన్న రనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి.ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా పాట పాడిన రెండో వారం నుండి నిబంధనలు ఏమాత్రం పాటించకుండా ప్రమాదాలకు చెక్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాల్సిన పాట నిర్వాహకుడు కేవలం వసూళ్లకు పరిమితమయ్యారు తప్ప నిబంధనలు ఎప్పుడు పాటించలేదన్నారు. దీనిపై పలువురు సంబంధిత అధికారులకు సమాచారం అందజేసిన వార్తా పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా తెలియజేసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు.ఇంత జరుగుతున్న ఆదివారం వారు అందుబాటులో లేకపోవడం జరుగుతున్న దానిపై సంబంధిత నిర్వాహకుడికి హెచ్చరికలు జారీ చేయడం గానీ నోటీసులు ఇవ్వడం



కానీ చేయకపోవడం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. సంతలో ఎటువంటి సౌకర్యాలు లేకపోవడం ఎక్కడపడితే అక్కడ దుకాణాలు పెట్టడం రహదారి ప్రాంతంలో నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి పిల్లలు వృద్ధులు మహిళలు అదే ప్రాంతంలో రాకపోకలు సాగిస్తూ ఉంటారు పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే దానికి సమాధానం ఎవరు చెబుతారు బాధ్యులు ఎవరు అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి ,ప్రమాదం , ప్రాణానిష్టం జరిగినాక అప్పుడు చర్యలు తీసుకుంటే



పోయిన ప్రాణం తిరిగి వస్తుందా ఆ కుటుంబానికి జరిగే నష్టం ఎవరు భర్తీ చేస్తారని ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. సదర్ కాంట్రాక్టర్ పాడిన పాటకు మూడు రెట్లు సంపాదించాలని సన్నాహకాలతో ఉన్నారు తప్ప ప్రజల ప్రాణాలకు ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటి అనే అంచనా కూడా వేయకుండా బినామీలను పెట్టి ఈ సంత నిర్వహణ జరుపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు బినామీలుగా ఉపయోగించుకుంటూ బడాబాబులు వారి పేర్లు మీద ఈ సంతలు నిర్వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి. ఇది నిజమా అంటే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అది నిజమేనని తేలుతుంది కానీ అడిగే వారు లేకపోవడం సంబంధిత అధికారులు నిర్వాహకులు చేసే నిర్లక్ష్యంపై పెదవి విప్పకు పోవడం చర్యలు తీసుకోకపోవడం తో అధికారులపై విమర్శలు కూడా వినిపిస్తూ ఉన్నాయి.పాట నిర్వహణ రోజు అసలు ఇక్కడ సంత నిర్వహణ పెట్టరాదని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున సం త ప్రాంతం మార్చాలని ఎన్నో రకాల విమర్శలు పాట రోజే ఎదురయ్యాయి కానీ సంబంధిత అధికారి డి ఎల్ పి ఓ ఆదేశాల మేరకు ఈ సంత పాట పెట్టడం ఎటువంటి నిర్లక్ష్యం వహించిన నిబంధనలు పాటించకపోయిన తక్షణమే చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేసిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రాంత వాసులు కోరుతున్నారు.

## ప్రారంభమైన ఏపి అసెంబ్లీ సమావేశాలు

### తొలిరోజు ఉభయసభల్లో గవర్నర్ ప్రసంగం
### మొక్కుబడిగా హాజరై నిష్క్రమించిన జగన్

అమరావతి,ఫిబ్రవరి24(సాక్షం): ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అయితే జగన్ సహా వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభకు హాజరయ్యారు. వీరంతా గవర్నర్ ప్రసంగానికి అడ్డుతగులుతూ.. నినాదాలు చేశారు. ఐదు నిముషాలు నినాదాలు చేసిన అనంతరం వైఎస్ జగన్ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆయన వెంట వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లిపోయారు. గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగానే వారు నిష్క్రమించారు. గవర్నర్ ప్రసంగానికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు అడ్డుతగులుతూ.. నినాదాలు చేశారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. ప్రతిపక్షాన్ని గుర్తించండి' అంటూ నినాదాలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై గవర్నర్ మాట్లాడారు. ప్రజల గొంతు వినాలంటే ప్రతిపక్షం హోదా ఇవాలంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు.



వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాల మధ్య గవర్నర్ ప్రసంగం కొనసాగించారు. స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేశారు. జగన్ తన సీట్‌లోనే కూర్చొని చూస్తున్నారు. సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేసారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జగన్ పక్క పక్కనే కూర్చొని చూస్తున్నారు. కొద్దిసేపు నినాదాలు చేసి సభ నుంచి వైఎస్సార్‌సీపీ ఎంఎల్‌ఏలు వెళ్లిపోయారు. అసెంబ్లీ బయట వైఎస్సార్‌సీపీ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వానికి చిన్న చూపని, ప్రతిపక్ష హోదా కల్పించాలని మొదటి నుంచి కోరుతున్నామని అన్నారు. ప్రతిపక్షం అంటే ప్రజా పక్షం అని గుర్తుంచుకోవాలన్నారు. రైతుల సమస్యలపై గొంతూ విప్పాలంటే మాకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. రైతు సమస్యలపై పోరాడుతుంటే కేసులు పెడుతున్నారని బొత్స సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో ఉన్నవి రెండే పక్షాలు ఉన్నపుడు.. వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించాలని బొత్స సత్యనారనాయణ అన్నారు. ప్రజల సమస్యలపై గొంతెత్తాలంటే ప్రతిపక్ష హోదా ఉండాలన్నారు. గవర్నర్ ప్రభుత్వానికే కాదు.. ప్రతిపక్షానికి కూడా అండగా నిలబడాలని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. అధికార పక్షానికి 11మందిని ఎదుర్కొనే సత్తా లేదా అని ప్రశ్నించారు.

## మార్చి19 వరకు ఎపి అసెంబ్లీ సమావేశాలు

అమరావతి,ఫిబ్రవరి24(సాక్షం): మార్చి 19వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది.. మొత్తంగా 15 వర్కింగ్ డేస్ లో సమావేశాలు జరగనున్నాయి.. అవసరం అయితే మరో రెండు రోజులు పొడిగించాలని బీఏసీలో నేతలు అభిప్రాయపడ్డారు.. వారానికి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి.. ఏపీ అసెంబ్లీ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో సోమవారం ప్రారంభం అయ్యాయి.. అనంతరం సభ మంగళవారానికి వాయిదా పడింది. సభానంతరం బిఏసి సమావేశమై సమావేవ తేదీలపై చర్చించింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బిఏసి జరిగింది. సిఎం చంద్రబాబు తదితరులు హాజరయ్యారు. సభను వచ్చే నెల 19 వరకు జరపాలని బీఏసీ లో నిర్ణయించారు.. అవసరం అయితే మరో రెండు రోజులు పాటు రిజర్వ్ లో ఉంచారు.

## గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసిన వైకాపా

### ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు విముఖం
### అందుకే సభకు హాజరయ్యేది లేదు
### పార్టీ నేతలతో వైకాపా అధినే జగన్ స్పష్టీకరణ

అమరావతి,ఫిబ్రవరి24(సాక్షం):
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన రోజే సమావేశాలను బాయ్ కాట్ చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. గవర్నర్ ప్రసంగం సమయంలో.. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ నినాదాలు చేసి.. ఆ తర్వాత పోడియం వద్ద నిరసన వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. అనంతరం గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగానే బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయారు.. ఇక, తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన వైఎస్ జగన్.. అసెంబ్లీ సమావేశాలకు హాజరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం లేనందున అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది.. అసెంబ్లీకి వెళ్లినా.. వెళ్లకున్నా.. ప్రజా సమస్యల పై పోరాటం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు..నేనింకా ముప్పై ఏళ్ల పాటు రాజకీయాల్లో వుంటాను అని మరోసారి వ్యాఖ్యానించారు వైఎస్ జగన్.. నాతో పాటు వుండేవాళ్ళు నా వాళ్లు.. 2028 ఫిబ్రవరిలో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఆ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలి.. పేదలకు వైసీపీ ఇచ్చిన ఇళ్ల స్థలాలు వెనక్కి తీసుకోవడం కుదరదు.. ఎక్కడైనా అలాంటి సంఘటనలు జరిగితే వారికి అండగా ఉండాలని సూచించారు.. గతంలో అసెంబ్లీకి చంద్రబాబు రాని సమయంలో కూడా ఆయన సభలో ఉంటే బాగుండేదని చెప్పా.. వాళ్లేమో సభలో వైసీపీ లేకుండా నడపాలని చూస్తున్నారు.. ఏది ఏమైనా ప్రజా సమస్యలపై ప్రజా క్షేత్రంలో పోరాడాలి అంటూ వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..పిలుపునిచ్చారు.క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉంది. మనం యుద్ధ రంగంలో ఉన్నాం, విజయం దిశగా అడుగులు వేయాలి. ప్రజా సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు జగన్.. నిజాయితీగా, చిత్తశుద్ధితో ప్రజల తరఫున పోరాటం చేయాలి. ప్రజలకు తోడుగా, ప్రజల్లో ఉంటే గెలుపు సాధించినట్టే. అందుకనే ప్రజాసమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయొద్దు అన్నారు.. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరికీ నేను భరోసా ఇస్తున్నాను, అండగా ఉంటాను. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశం.. పార్టీకోసం, ప్రజలకోసం గట్టిగా పనిచేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. కళ్లుమూసుకుని, తెరిచేలోగా ఏడాది గడిచిపోతోంది. జమిలి ఎన్నికలు అంటున్నారు. అదే జరిగితే ఎన్నికలు మరింత ముందుగా వస్తాయి. అందుకే ప్రజా సమస్యల విషయంలో ఎక్కడా రాజీ వద్దు.. ప్రజల తరఫున గొంతు విప్పే విషయంలో ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో మనం విలువలు, విశ్వసనీయత పాటిస్తున్నాం. ఎన్నో క్లిష్టపరిస్థితులను అధిగమించాం. ఇంత దూరం ప్రయాణం చేశాం. అసెంబ్లీలో మనం తప్ప వేరే ప్రతిపక్షం లేదన్నారు. అయితే, ప్రతిపక్ష హోదా విషయంలో అధికార పార్టీ వైఖరిని ప్రజలకు తేటతెల్లం చేసేందుకే ఇవాళ అసెంబ్లీకి వెళ్లాం. ప్రతిపక్షహోదా ఇస్తే.. హక్కుగా మనకు సమయం ఇవ్వాల్సి వస్తుంది. సభా నాయకుడికి దాదాపు సమాన స్థాయిలో సమయం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకనే ప్రతిపక్ష హోదాను ఇచ్చేందుకు ముందుకు రావడంలేదని విమర్శించారు వైఎస్ జగన్.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. నేను ఏ అంశంపై మాట్లాడినా నిందలకు, దూషణలకు దూరం. ప్రతి అంశాన్నీ ఆధారాలు, రుజువులతో మాట్లాడతాను. అసెంబ్లీలో ఎలాగూ అవకాశం లేదు కాబట్టి, ప్రెస్‌మీట్లలో ప్రజలకు వివరిస్తున్నాను. కాని కౌన్సిల్‌లో మనకు మంచి మెజార్టీ ఉంది. దీన్ని వినియోగించుకోవాలన్నారు.. మన హయాంలో 31 లక్షలమందికి ఇళ్లపట్టాలు ఇచ్చాం. పార్టీలు చూడకుండా, పక్షపాతం లేకుండా ఇళ్లపట్టాలు ఇచ్చాం. ఎవరైనా ఇళు కట్టుకోకపోతే ప్రభుత్వం వారికి ఇళ్లు మంజూరుచేసి ఇవ్వాలి. పేదలపై కక్ష కట్టి పట్టాలు రద్దుచేయడం ఏంటి. పట్టాలు రద్దు చేస్తే తప్పకుండా కోర్టును ఆశ్రయిస్తాం అని వైఎస్ జగన్ హెచ్చరించారు.

# సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా పయనం

- ఐటి నుంచి ఎఐ రివల్యూషన్ దిశగా అడుగులు
- రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- గత ఐదేళ్ల పాలనలో అన్నీ అధ్వాన్న పరిస్థితులు
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేశాం
- విశాఖ సటీల్ ప్రైవేటీకరణను నిలువరించాం
- పెనషన్లను నాలుగువేలకు పెంచి ఠంచన్‌గా ఇస్తున్నాం
- సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు
- బడ్జెట్ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం
- మధ్యలోనే సభనుంచి నిష్క్రమించిన జగన్,వైకాపా సభ్యులు



అమరావతి,ఫిబ్రవరి24(సాక్షం): సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఎపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారం దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. 'పెన్షన్లు రూ. 4 వేలకు పెంచాం. ఏడాదికి రూ. 3 సిలిండర్లు ఫ్రీగా ఇస్తున్నాం. పోలవరంను పట్టాలెక్కించాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగింది. ఐటీ నుంచి ఏఐ రివల్యూషన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రజలు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం' అని గవర్నర్ తెలిపారు.

సోమవారం ఉదయం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ జస్టిస్ నజీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరిస్తున్నామని.. విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించమని గవర్నర్ అన్నారు. 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు సమకూరేలా చూస్తామన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహిస్తున్నాం. పీఎం సూర్య ఘర్ యోజన కింద.. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గానే ప్రారంభ మయ్యాయి. గవర్నర్ ప్రసంగంపై నిరసనలకు దిగారు వైసీపీ సభ్యులు. తమకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ అధినేత జగన్ సహా అందరూ గవర్నర్ ప్రసంగానికి నిరసన తెలిపారు. కొద్దిసేపు నినాదాలు చేసిన అనంతరం సభ్యులంతా వాకౌట్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన



అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష అని తెలిపారు. గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించారు. ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుంది. అవకాశమిస్తే బయటకు వస్తుంది. సమాజ అభివృద్ధికి సంక్షేమం, అభివృద్ధి కలిసి కట్టుగా వెళ్లాలి. మా ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. 22 కొత్త విధానాల ద్వారా సుస్థిర వృద్ధికి బాటలు వేశాం. పోలవరం, అమరావతి మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చాం. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలకు ఆకర్షించాం. ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. తలసరి ఆదాయం కూడా రూ. 2.68 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టాం. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువ. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నాం. పీపుల్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశాం. దేశంలోనే తొలిసారిగా మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ నిర్వహించాం. తల్లులకు చేయూత నిస్తూ 'తల్లికి వందనం' అమలు చేయబోతున్నామని గవర్నర్ వెల్లడించారు. సమావేశాలు ప్రారంభమైన 11 నిమిషాలకే ఇక చాల్లే పోదం పదండి అన్నట్లు వైకాపా సభ్యులతో కలిసి జగన్ బయటకు వచ్చేశారు. గవర్నర్ ప్రసంగం సాగుతుండగా సభలో గందరగోళం సృష్టించేందుకు వైసీపీ సభ్యులు యత్నించారు. ప్రతిపక్షంగా గుర్తించాలని ఆ పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.

# జగన్‌కు ఝులక్ ఇచ్చిన అసెంబ్లీ

### గవర్నర్ ప్రసంగం సెషన్ డే కాదని ప్రకటన
### తొలిరోజు అసెంబ్లీ సమావేశాలు లెక్కలోకి రావు
### మరోమారు జగన్ అసెంబ్లీకి హాజరైతేనే లెక్క

అమరావతి,ఫిబ్రవరి24(సాక్షం): అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకుబడ్జెట్ సమావేశాలకు హాజరైన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అసెంబ్లీ అధికారులు గట్టి ఝులక్ ఇచ్చారు. సోమవారం ఉదయం ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మాత్రమే చేశారని ఉన్నతాధికారులు వెల్లడించారు. అంటే తొలి రోజు సోమవారం జరిగిన సెషన్ వర్కింగ్ డే కాదని అసెంబ్లీ ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు. పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం సమావేశాల ప్రారంభానికి ముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఆ క్రమంలో సోమవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం కస్టమరీ సెషన్ మాత్రమేనని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అయితే మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు సాంకేతికంగా ప్రారంభం కానున్నాయని వారు సోదాహరణగా వివరించారు. అసెంబ్లీ సమావేశాలంటే స్పీకర్ అధ్యక్షతన జరిగే సమావేశాన్నే వర్కింగ్ డేగా పిలుస్తారని వారు తెలిపారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సెషన్‌కు హజరైన.. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసినవి తాము పరిగణలోకి తీసుకోమని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అదీకాక రాజ్యాంగంలోని ఆర్టికల్ 101 క్లాజ్ 4లో వరుసగా 60 రోజులు సభ్యుడు.. సమావేశాలకు హజరు కాకపోతే సీటు వేకెంట్ అంటూ డిక్లేర్ చేసే అధికారం స్పీకర్‌కు ఉందని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు గుర్తు చేశారు. మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని వైసీపీ నిర్ణయించింది. దీంతో జగన్ మెడపై 60 రోజుల సభకు గైర్హాజర్ అనర్హత కత్తి వేలాడుతున్నట్లు అయింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగం ప్రారంభమైన కేవలం నిమిషాల వ్యవధిలోనే తాను అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. తనకు ప్రతిపక్ష హోదా కేటాయించని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఆయనతోపాటు మిగిలిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే సమావేశాలు ఈ రోజు అంటే.. ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభమైనా.. సోమవారం కేవలం గవర్నర్ ప్రసంగం మాత్రమే జరిగిందని అసెంబ్లీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. కానీ టెక్నికల్‌గా రేపు అంటే.. మంగళవారం ప్రారంభమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ అసెంబ్లీని బాయ్ కాట్ చేసిన నేపథ్యంలో ఈ రోజు.. వైసీపీ సభ్యులు రికార్డులో చేసిన సంతకాలు పరిగణలోకి రావని వారు తెలిపారు. అలాంటి వేళ.. 60 రోజుల పాటు వైఎస్ జగన్‌కు అసెంబ్లీలో హాజరు లేకుంటే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వచ్చే అవకాశం లేకపోలేదని సుస్పష్టమవుతోందిఇక జగన్ పార్టీకి కేవలం 11 స్థానాలు మాత్రమే వచ్చాయి. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఆయన స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. అయితే సభలో మీ పార్టీకి సంఖ్య బలం లేకుంటే ఈ హోదా కేటాయించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. దాంతో ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ వైఎస్ జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.



## ప్రతిపక్షనేత హోదా కోసం అడిగాం

**అయినా స్పందించని స్పీకర్**
**ప్రజా సమస్యలపై మాట్లాడాటంలే హోదా కావాలి**
**వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

అమరావతి,ఫిబ్రవరి24(సాక్షం): మొదటి నుంచి అసెంబ్లీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షంగా గుర్తించాలని కోరామని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. తమ నేత ప్రజా సమస్యలపై మాట్లాడాలని అడిగామన్నారు. అందరూ సభ్యులలాగే అసెంబ్లీలో అవకాశం ఇస్తే తమ నేత వైఎస్ జగన్ కు కూడా కేవలం ఒకటి, రెండు నిమిషాల సమయం మాత్రమే



ఇస్తారన్నారు. అందుకే ప్రతిపక్ష హోదా కోసం స్పీకర్ ను అడిగామని.. కోర్టును కూడా ఆశ్రయించామన్నారు. కానీ, వారు ఇంత వరకు స్పందించలేదన్నారు. ప్రభుత్వం తమ అభ్యర్థనకు పాజిటివ్ స్పందిస్తుందనే నమ్మకం లేదన్నారు పెద్దిరెడ్డి.. అయితే, ప్రతిపక్ష హోదా వచ్చే వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామంటున్న వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి .. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించగా.. గవర్నర్ ప్రసంగం సమయంలోనే.. సభలో ఆందోళనకు దిగిన వైసీపీ సభ్యులు.. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసిన విషయం విదితమే..

# ప్రతిపక్షహోదా అడిగితే వచ్చేది కాదు

### ప్రజలు ఇస్తేనే అది వస్తుంది

### జగన్ తీరుపై మండిపడ్డ పవన్ కళ్యాణ్

అమరావతి,ఫిబ్రవరి24(సాక్షం):
ఆరోగ్యం బాగాపోయినా గవర్నర్ సభకు వచ్చి ప్రసంగిస్తే వైసీపీ అడ్డుకోవాలనుకోవటం హేయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా అడిగితే వచ్చేది కాదు ప్రజలు ఇస్తేనే వస్తుందన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి



గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ నేతలు నినాదాలు చేస్తూ.. కాసేపటికి సభ నుంచి వాకౌట్ చేశారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. సభలో వైసీపీ వ్యవహారశైలిపై మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ.. శాసనసభలో గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు. గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యక్రమాల గురించి చెప్పారని తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పుకొచ్చారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హోదా వైసీపీకి వచ్చేదన్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని వైసీపీ గుర్తించాలన్నారు. 11 సీట్లు మాత్రమే ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హోదా వస్తుందని ఎలా ఊహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు అని.. అది నిశ్చయం అయిపోయిందని స్పష్టం చేశారు. ఈ 5ఏళ్ళు ప్రతిపక్ష హోదా తమకు రాదని వైసీపీ మానసికంగా ఫిక్స్ అయితే మంచిదని హితవుపలికారు. హోదా అనేది సీఎం , స్పీకర్ ఇచ్చేది కాదన్నారు. వైసీపీ హుందాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. వైసీపీ నేతలు సభకు వస్తే, ఆ పార్టీకి ఉన్న బలం బట్టి ఎంత సమయం కేటాయించాలో కేటాయిస్తారని తెలిపారు.డిప్యూటీ సీఎంగా నేనేమీ బ్రేక్ చేయడం లేదు. ఉదయం గవర్నర్‌ను ఆహ్వానించే సమయంలో నన్ను పిలిచినా ప్రోటోకాల్ కాదని నేను సున్నితంగా తిరస్కరించా. ఓట్ల శాతం గురించి మాట్లాడే వైసీపీ నాయకులు జర్మనీకి వెళ్లిపోవచ్చు. మన దేశ నిబంధనల మేరకు వారికి ప్రతిపక్ష హోదా సాధ్యం కాదని స్పష్టం చేశారు. సనాతన ధర్మం కోసం తమిళనాడు ప్రభుత్వం కూడా పోరాడుతోందన్నారు. వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు సనాతన ధర్మం బోర్డు ఉంటే తప్పా అని ప్రశ్నించారు. సనాతన ధర్మంపై మార్చి 14 న మాట్లాడతానని తెలిపారు. రాష్ట్రంలో మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎంతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. తన యూపీ పర్యటనపై వస్తున్న ఆరోపణలపై అంతగా స్పందించాల్సిన అవసరం లేదన్నారు. 'వెనక ఉండి మాట్లాడటం కాదు నేరుగా ముందుకు వచ్చి మాట్లాడాలి. నేనేంటో చూపిస్తా . రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అన్నిటికీ సిద్ధపడి రావాలని పవన్ పేర్కొన్నారు.

# విరాట్ కోహ్లీ రికార్డుల మోత

## అత్యధిక వన్డే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు సొంతం

ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్‌పై సెంచరీతో చెలరేగిన విరాట్ కోహ్లీ చెప్పుకోదగ్గ రికార్డులను తన సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్ లో పాకిస్థాన్ 241 పరుగులు చేయగా.. భారత్ 42.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. విరాట్ కోహ్లీ 111 బంతుల్లో 100 పరుగులు చేసి చివరి వరకు నాటౌట్ గా నిలిచాడు. చాలా కాలం తర్వాత విరాట్ కోహ్లీ వన్డేల్లో సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా లభించింది. వన్డేల్లో విరాట్ కోహ్లీకి ఇది 42వ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. టీమిండియా తరఫున అత్యధిక వన్డే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్నాడు. అగ్రస్థానంలో ఉన్న సచిన్ టెండూల్కర్ 62 మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. కోహ్లీ 42 మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు.విరాట్ కోహ్లీ మరో అరుదైన రికార్డును కూడా సొంతం చేసుకున్నాడు. ఐసీసీ ఈవెంట్లలో ఒకే జట్టుపై అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు సాధించిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కోహ్లీ పాకిస్థాన్ పై ఐదు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లు అందుకోవడం గమనార్హం. విరాట్ కోహ్లీ 2012 టీ20 వరల్డ్ కప్ లో, 2015 వన్డే వరల్డ్ కప్ లో, 2016 టీ20 వరల్డ్ కప్ లో, 2020 టీ20 వరల్డ్ కప్ లో, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో దాయాది జట్టుపై ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అందుకున్నాడు. మరే ఇతర ఆటగాడు ప్రత్యర్థి జట్టుపై మూడు కంటే ఎక్కువ అవార్డులు సాధించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా..ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ అనే మూడు వేర్వేరు వన్డే సిరీస్ లలో పాకిస్థాన్ పై సెంచరీ చేసిన ఏకైక ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఇంతవరకు మరే ఇతర ఆటగాడు ఈ ఘనతను సాధించలేదు. అంతర్జాతీయ క్రికెట్ లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ రికార్డును సమం చేయడానికి విరాట్ కోహ్లీ ఇప్పుడు దగ్గరగా ఉన్నాడు. సచిన్ టెండూల్కర్ 782 ఇన్నింగ్స్ లలో 100 సెంచరీలు సాధించాడు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం 614 ఇన్నింగ్స్ లలో 82 అంతర్జాతీయ సెంచరీలు సాధించాడు. మరో వైపు అంతర్జాతీయ క్రికెట్ లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ ప్రస్తుతం అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ82 సెంచరీలతో అగ్రస్థానంలో, జో రూట్ 52 సెంచరీలతో రెండో స్థానంలో, రోహిత్ శర్మ 49 సెంచరీలతో మూడో స్థానంలో, స్టీవ్ స్మిత్ 48 సెంచరీలతో నాలుగో స్థానంలో, కేన్ విలియమ్సన్ 47 సెంచరీలతో ఐదో స్థానంలో ఉన్నారు. ఐసీసీ నిర్వహించిన వన్డే సిరీస్ లలో అత్యధికంగా అర్ధ శతకాలు(50ం) చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ సచిన్ టెండూల్కర్ తో కలిసి అగ్రస్థానాన్ని పంచుకున్నాడు. వారిద్దరూ ఐసీసీ వన్డే సిరీస్ లలో 23 సార్లు 50ం పరుగులు చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీ సిరీస్ లో పాకిస్థాన్ పై అత్యధిక పరుగులు చేసిన రికార్డు కూడా విరాట్ కోహ్లీ పేరిట ఉంది. అంతకు ముందు శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య ఛాంపియన్స్ ట్రోఫీ సిరీస్ లోని పాకిస్థాన్ పై 188 పరుగులు చేశాడు. ఆ రికార్డును ఇప్పుడు విరాట్ కోహ్లీ బద్దలు కొట్టాడు.ఇది మాత్రమే కాకుండా.. ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ 14,000 పరుగుల మైలురాయిని కూడా సాధించాడు. అత్యంత వేగంగా 14,000 పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ప్రస్తుతం కేవలం ముగ్గురు ఆటగాళ్లు మాత్రమే వన్డే ఇంటర్నేషనల్స్ లో 14 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు. సచిన్ టెండూల్కర్ 18,426 పరుగులు చేయగా.. శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర 14,234 పరుగులు సాధించాడు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం 14,085 పరుగులు సాధించాడు.కోహ్లీ త్వరలోనే సంగక్కర రికార్డును బద్ధలు కొట్టే అవకాశం ఉంది. అంతర్జాతీయ వన్డేల్లో భారత్ తరఫున అత్యధిక క్యాచ్ లు పట్టిన క్రికెటర్ గానూ విరాట్ కోహ్లీ నిలిచాడు. ఇప్పటివరకు వన్డేల్లో విరాట్ కోహ్లీ 158 క్యాచ్ లు పట్టాడు. ఈ క్రమంలో మహ్మద్ అజారుద్దీన్(156) రికార్డును కోహ్లీ అధిగమించాడు. ఓవరాల్ గా వన్డేల్లో అత్యధిక క్యాచ్ లు పట్టిన మూడో క్రికెటర్ గా విరాట్ కోహ్లీ నిలిచాడు. తొలి స్థానంలో శ్రీలంక క్రికెటర్ మహేల జయవర్ధనే(218) ఉండగా.. రెండో స్థానంలో రికీ పాంటింగ్ (160) ఉన్నాడు.



# క్రికెట్‌లో నిజమైన కింగ్ విరాట్ కోహ్లీయే

## విరాట్ కోహ్లీ బిగ్ మ్యాచ్ విన్నర్
## కోహ్లీపై మహ్మద్ హఫీజ్ ప్రశంసలు

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై పాకిస్థాన్ మాజీ ప్లేయర్ మహ్మద్ హఫీజ్ ప్రశంసలు కురిపించాడు. క్రికెట్‌లో నిజమైన కింగ్ విరాట్ కోహ్లీయే అని అన్నాడు. ఆ ట్యాగ్ కు ఎవరైనా అర్హులు ఉన్నారా అంటే, అది విరాటేనని, అంతేకానీ బాబర్ అజామ్ కాదని హఫీజ్ అన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ అనంతరం హఫీజ్ ఓ స్పోర్ట్ ఛానెల్ చిట్‌చాట్‌లో ఈ వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ బిగ్ మ్యాచ్ విన్నర్ అని హఫీజ్ పేర్కొన్నాడు. కోహ్లీ ప్రపంచవ్యాప్తంగా అనేక పరుగులు సాధించాడని అన్నాడు. 'విరాట్ హై స్టేజ్ పెర్ఫార్మర్. అతడు పెద్ద మ్యాచ్‌ల్లో మంచి ప్రదర్శన చేస్తాడు. భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌ల్లో మీకు స్టార్‌గా మారే ఛాన్స్ ఉంటుంది. షోయబ్ మాలిక్ భారత్‌పై బాగా బౌలింగ్ చేశాడు. అక్కడే అతడు స్టార్ అయ్యాడు. భారత్‌పై సిక్సర్లు బాది షాహిద్ అఫ్రిది స్టార్ అయ్యాడు. విరాట్ కోహ్లీ ఇలాంటి మ్యాచ్‌ల కోసం ఎదురుచూస్తూ, వాటిని సద్వినియోగం చేసుకొంటాడు' 'అతడు పాజిటివ్ మైండ్‌సెట్‌తో ఉంటాడు. 'నేను భారత్ కోసం మ్యాచ్ గెలుస్తాను. నేను ఆడటమే కాదు, నా దేశం కోసం మ్యాచ్ గెలుస్తాను' అని అనుకుంటాడు. అందుకే అతడు ప్రపంచలోనే అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడిగా నిలిచాడు. అందుకే ఎవరినైనా 'కింగ్' అని పిలవాలంటే దానికి విరాట్ మాత్రమే అర్హుడు. బాబర్ కాదు. అతడు ప్రపంచవ్యాప్తంగా పరుగులు సాధించి 'కింగ్' అయ్యాడు. పీఆర్ ఏజెన్సీలను నియమించుకొని కాదు' అని హఫీజ్ అన్నాడు. కాగా, ఈ మ్యాచ్‌లో టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ విజయంలో విరాట్ సెంచరీతో కీలక పాత్ర పోషించాడు. వన్ డౌన్‌లో క్రీజులోకి వచ్చిన విరాట్ మ్యాచ్ పూర్తి చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్‌లో 52వ సెంచరీ నమోదు చేశాడు. ఓవరాల్‌గా విరాట్‌కు ఇది 82వ అంతర్జాతీయ శతకం. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ విఫలమయ్యాడు. ఓపెనర్‌గా క్రీజులోకి వచ్చిన బాబర్ పెద్దగా ప్రభావం చూపలేదు. 26 బంతుల్లో 23 పరుగులు బాది పెవిలియన్ చేరాడు.





# పాకిస్తాన్ మేనేజ్మెంట్ పై దుమ్మెత్తి పోసిన షోయబ్ అక్తర్

"మేనేజ్మెంట్ కి వ్యూహం లేదు.. కెప్టెన్ కి బుర్ర లేదు " పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ ఛాంపియన్ ట్రోఫీ లో ఓటమి తర్వాత పాకిస్తాన్ టీం పై విరుచుకుపడిన తీరు. స్వయంగా ఈసారి టోర్నమెంట్ నిర్వహిస్తూ పాకిస్తాన్, దుబాయ్ పిచ్ లపై అవగాహన లేకపోతే ఎలా అంటూ పాకిస్తాన్ మేనేజ్మెంట్ పై దుమ్మెత్తి పోశాడు. పిచ్ లు దృష్టిలో పెట్టుకుని టీం ని ఎంపిక చేయాలి గానీ తమకు నచ్చిన వాళ్ళను సెలెక్ట్ చేసి పంపిస్తే ఫలితం ఇలాగే ఉంటుందని అక్తర్ సహా మాజీ లందరూ పిసిబిని ఏకుతున్నారు. ఒకవైపు ఇండియన్ టీం పూర్తి ఆధిపత్యం చెలాయిస్తుంటే పాక్ టీం మాత్రం ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయిందని పాక్ మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ వాపోయారు. మరో బెటర్ రమీజ్ రాజా అయితే మెంటల్ గా టెక్నికల్ గా ఇండియన్ టీం స్ట్రాంగ్ గా ఉంటే పాకిస్తాన్ పూర్తిగా దానికి విరుద్ధంగా ఉందని అన్నారు. దుబాయ్ పిచ్ పై ఇండియన్ టీం ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగితే పాక్ కెప్టెన్ రిజ్వాన్ మాత్రం ఒక్క స్పిన్నర్ తోటే టీంని రెడీ చేయడం పూర్తిగా తప్పని విశ్లేషించారు. పాకిస్తాన్ పై ఇండియా గెలిస్తే ఇండియన్ ఫాన్స్ సైతం పెద్దగా సెలబ్రేట్ చేసుకోవడం లేదని ఎందుకంటే ఇండియా గెలుస్తుందని వాళ్లకు ముందే తెలుసని పాకిస్తాన్ టీం ప్రదర్శన కొన్నేళ్లుగా ఇండియా పై ఎంత అధ్వాన్నంగా ఉందో చెప్పడానికి ఇదే ఉదాహరణ అని ఆయన అన్నారు. ఇండియన్ ఫ్యాన్స్ పాక్ తో కంటే బంగ్లాదేశ్ తో ఆడినప్పుడు ఇంట్రెస్టింగ్ గా మ్యాచ్ చూస్తున్నారని రమీజ్ అన్నారు. ఇంత పెద్ద టోర్నమెంట్లో కనీసం 50 ఓవర్ల పాటు బ్యాటింగ్ పూర్తి చేయలేకపోవడాన్ని మించిన అవమానం ఇంకొకటి లేదని రమీజ్ పాకిస్తాన్ టీం పై ఫైర్ అయ్యారు. మరో పాకిస్తాన్ లెజెండ్ ఇంజమామ్ -ఉల్ -హక్ అయితే ఛాంపియన్ ట్రోఫీలో ఆడుతున్న దేశాల్లో కేవలం ఒకే ఒక్క స్పిన్నర్ తో బరి లోకి కి దిగింది పాకిస్తాన్ మాత్రమే అని ఇది అస్సలు ముందు చూపు లేని ఆలోచనని విమర్శించాడు. అసలు పాకిస్తాన్ టీం కి రెగ్యులర్ ఓపెనర్ లేదని మూడో నెంబర్ లో స్థిరంగా ఆడుతున్న బాబర్ ఆజాం ను సడన్ గా ఓపెనింగ్ కు తీసుకు రావడం బుద్ధి తక్కువ పని అని తిట్టి పోశాడు. టీం ప్రదర్శన కన్నా ముందు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు, సెలక్షన్ కమిటీ కి బుర్ర లేదని ఆల్టర్నేటివ్ ఓపెనర్ లేకుండానే అంత పెద్ద టోర్నీ కి టీని ఎలా సెలెక్ట్ చేశారంటూ మండిపడ్డాడు. మరో మాజీ ఆటగాడు మహమ్మద్ ఆఫీజ్ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్లానింగ్ గట్టిగానే చేస్తుంది కానీ ఆట లోకి వచ్చేసరికి ఆడదని అన్నాడు. పాకిస్తాన్ దగ్గర అసలు విన్నింగ్ మంత్రానే లేదని దుబాయ్ పిచ్ లపై 240 వరకూ పరుగులు చేస్తే గెలవడానికి అది సరిపోతుందని కానీ స్పిన్నర్లు టీం లో ఉండాలని అది లేకపోవడం వల్లే పాక్ ఇంత ఘోరంగా ఓడిపోయిందని అభిప్రాయపడ్డాడు. షోయబ్ మార్క్ సైతం పాక్ టీం పై మండి పడ్డాడు. ఇది ఒక వేకప్ కల్ అని టి20 ఫార్మాట్ ఇమేజ్ నుండి పాక్ టీం బయటపడాలని 4 ఓవర్ల బ్యాటింగ్.. 4 ఓవర్ల బౌలింగ్ చేస్తే చాలనే మైండ్ సెట్ నుండి ఆటగాళ్లు బయటికి రావాలని సూచించారు. మరోవైపు సెంచరీ తో ఫామ్ లోకి వచ్చి చేజ్ మాస్టర్ గా ఇంకోసారి నిరూపించుకున్న విరాట్ కోహ్లీ పై పాక్ మాజీలు ప్రశంసలు కురిపించారు.

# టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ధావన్

టీమ్ఇండియా మాజీ ప్లేయర్ శిఖర్ ధావన్ తాజాగా జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో సందడి చేశాడు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో మ్యాచ్ అనంతరం, బెస్ట్ ఫీల్డర్ విన్నర్‌ను ప్రకటించడానికి కోచ్ దిలీప్ శిఖర్ ధావన్‌ను టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లోకి ఆహ్వానించారు. భారత ఆటగాళ్లు చప్పట్లు కొడుతూ ధావన్‌ను స్వాగతం పలికారు. హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా అతడిని హాగ్ చేసుకున్నారు. అనంతరం శిఖర్ ఆటగాళ్లతో ముచ్చటించాడు. ముందుగా ఘన విజయం సాధించిన టీమ్ఇండియాకు శుభాకాంక్షలు తెలిపాడు. ముఖ్యంగా బంతితో అదరగొట్టిన బౌలింగ్ యూనిట్‌ను, బ్యాటింగ్‌లో అదరగొట్టిన విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్‌ను ధావన్ అభినందించాడు. జట్టులోని సీనియర్లు, సపోర్టింగ్ టీమ్‌ను కూడా మెచ్చుకున్నాడు. ఇక తనను డ్రెస్సింగ్ రూమ్



లోకి ఆహ్వానించినందుకు థాంక్స్ చెప్పాడు. చివరకు అక్షర్ పటేల్‌ను బెస్ట్ ఫీల్డర్‌గా ప్రకటించి మెడల్‌ను బహుకరించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆదివారం పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్‌లో అక్షర్ పటేల్ ఒక వికెట్ తోపాటు ఓ క్యాచ్ పట్టి రెండు రనౌట్‌లు చేశాడు. ఇమామ్ ఉల్ హక్ (10) షార్ట్ కవర్స్ వైపు బంతిని ఆడి కొంచెం నెమ్మదిగా కదిలాడు. అక్షర్ చురుగ్గా కదిలి వికెట్ల పైకి డైరెక్ట్ త్రో విసరడం వల్ల ఇమామ్ పెవిలియన్ చేరాడు. తర్వాత రిజ్వాన్ (46)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. కాసేపటికే హార్దిక్ బౌలింగ్ బౌలింగ్‌లో సౌద్ షకీల్ (62) ఇచ్చిన క్యాచ్‌ను అందుకున్నాడు. హారిస్ రవూఫ్ (8) రనౌట్‌లోనూ అక్షర్ కీలకంగా వ్యవహరించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ (100ని) సెంచరీతో అదరగొట్టగా, శ్రేయస్ అయ్యర్ (56) హాఫ్ సెంచరీ, శుభ్‌మన్ గిల్ (46) రాణించారు. తాజా విజయంతో టీమ్ఇండియా సెమీఫైనల్ బెర్తు దాదాపు ఖరారైనట్లే! అటు వరుసగా రెండో ఓటమితో పాకిస్థాన్ టోర్నీ నుంచి దాదాపు నిష్క్రమించింది.


# పాండ్యా వాచ్ ఖరీదు రూ.7 కోట్లు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఫిబ్రవరి 23న దుబాయ్‌లో భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత స్టార్ ఆటగాడు హార్దిక్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 8 ఓవర్లలో 31 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్ సందర్భంగా, హార్దిక్ ఒక ప్రత్యేకమైన, ఖరీదైన వాచ్ ధరించి కనిపించాడు. దానికి సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ గడియారం ఖరీదు కోట్లలో ఉంటుందని చెబుతున్నారు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా పాకిస్తాన్‌తో ధరించిన వాచ్ రిచర్డ్ మిల్లె రాసిన రాఫెల్ నాదల్ స్కెలిటన్ డయల్ ఎడిషన్. మీడియా నివేదికల ప్రకారం, ఈ గడియారం ధర భారతీయ రూపాయలలో దాదాపు రూ.7 కోట్లు. హార్దిక్ పాండ్యా ఇంత ఖరీదైన వాచ్ ధరించడం ఇదే మొదటిసారి కాదు. మ్యాచ్ సమయంలో హార్దిక్ ఈ వాచ్ ధరించి కనిపించగానే, అభిమానులు దాని ధర తెలుసుకోవాలని ఆసక్తిగా చూశారు. హార్దిక్ పాండ్యా తన విలాసవంతమైన జీవనశైలికి, ఖరీదైన గడియారాల పట్ల మక్కువ చూపిస్తాడని తెలిసిందే. ఇది కాకుండా, హార్దిక్ పాండ్యా దగ్గర చాలా లగ్జరీ వాచీలు కూడా ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో, పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. పాక్ జట్టు ప్రారంభం చాలా సాధారణంగా ఉంది. రిజ్వాన్, సౌద్ షకీల్ భాగస్వామ్యం పాకిస్తాన్‌ను 200 దాటించింది. భారత బౌలర్లు అద్భుతంగా రాణించి మొత్తం పాకిస్తాన్ జట్టును 241 పరుగులకే ఆలౌట్ చేశారు.




# ఇండియా-పాక్ ఫ్యాన్స్ హృదయాలను కొల్లగొట్టిన సుందరి?

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆదివారం(ఫిబ్రవరి 23) దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో భారత్, పాకిస్థాన్ మధ్య కీలక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ కోసం అభిమానుల్లో చాలా ఉత్సాహం నెలకొంది. రెండు జట్ల మధ్య హోరాహోరీ పోరు జరుగుతుందని అభిమానులు ఆశించారు. కానీ రోహిత్ శర్మ కెప్టెన్సీలోని భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్ ను సునాయాసంగా ఓడించింది. ఈ మ్యాచ్ లో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ కోసం రెండు దేశాల అభిమానులు తమ జట్టుకు మద్దతు ఇవ్వడానికి దుబాయ్ వచ్చారు. మ్యాచ్ సమయంలో స్టేడియంలో చాలా మంది ప్రముఖులు కూడా కనిపించారు. మ్యాచ్ సమయంలో ఓ అందమైన మిస్టరీ గర్ల్ కూడా కనిపించింది. ఆమె అందం అందరినీ వెర్రివాళ్లను చేసింది. ఆ అందమైన అమ్మాయి ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో వైరల్ అవుతోంది. చాలా మంది ఆ అమ్మాయి ఎవరో అని ఆరా తీస్తున్నారు. కొంత మంది నెటిజన్లు ఆమె పాకిస్థానీ అని అనుకుంటున్నారు. మరికొందరు ఆమె భారతీయురాలు అని అంటున్నారు. ఇప్పటివరకు ఆ మిస్టరీ అమ్మాయి ఎవరు అనేది ఇంకా తెలియరాలేదు. కానీ ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్ తర్వాత మాత్రం ఆమెకు అభిమానుల సంఖ్య మాత్రం కచ్చితంగా పెరిగిందనేది మాత్రం వాస్తవం. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ భారత్ కు 242 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్య ఛేదనలో విరాట్ కోహ్లీ తనను చేజ్ మాస్టర్ అని ఎందుకు పిలుస్తారో మరోసారి నిరూపించాడు. విరాట్ కోహ్లీ బ్యాటింగ్ కు వచ్చేసరికి భారత్ స్కోరు ఒక వికెట్ కోల్పోయి 31 పరుగులు చేసింది. ఆ తర్వాత కోహ్లీ తన ఇన్నింగ్స్ ను ప్రారంభించి.. సెంచరీతో భారత్ గెలిచిన తర్వాతే డ్రెస్సింగ్ రూమ్ కు తిరిగి వచ్చాడు. కోహ్లీ 111 బంతులలో తన అజేయ సెంచరీని సాధించాడు. కోహ్లీకి ఇది వన్డే కెరీర్ లో 51వ సెంచరీ కాగా.. అంతర్జాతీయ కెరీర్ లో 82వ సెంచరీ. ఈ సెంచరీతో కోహ్లీ అనేక రికార్డులు సృష్టించాడు.



# ఇంటర్నెట్‌లో అనుష్క రియాక్షన్ వైరల్




ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం నమోదు చేసింది. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు విరాట్ అద్భుత శతకంతో సమాధానమిచ్చాడు. విరాట్ మళ్లీ ఫామ్ అందుకోవడంతో అభిమానులు జోష్‌లో ఉన్నారు. ఈ క్రమంలోనే తన సతీమణి, నటి అనుష్క శర్మ కూడా కింగ్ సెంచరీపై ఆనందం వ్యక్తం చేసింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఫొటో షేర్ చేసింది. ఇండో-పాక్ మ్యాచ్‌ను ఇంటి నుంచే వీక్షించిన అనుష్క, టీవీలో విరాట్ సెంచరీ సంబరాలను ఫొటో తీసి షేర్ చేసింది. దానికి 'లవ్', 'హైఫై' ఎమోజీలను జత చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఇక సెంచరీ చేసిన తర్వాత కోహ్లీ తన మెడలోని గొలుసుకున్న వెడ్డింగ్ రింగ్‌ను ముద్దాడాడు. అనుష్కకు సందేశమిచ్చేలా కెమెరాకు విజయసంకేతం చూపించాడు. ప్రస్తుతం అనుష్క పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో విరాట్ అద్భుత ఇన్నింగ్స్‌ను పాకిస్థాన్ కెప్టెన్ రిజ్వాన్ ప్రశంసించాడు. తమ నుంచి కోహ్లీ మ్యాచ్ లాగేసుకున్నాడని అన్నాడు. 'విరాట్ హార్డ్ వర్క్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ మ్యాచ్ కోసం అతను చాలా కష్టపడి ఉంటాడు. చాలా ఈజీగా బంతిని బాదేశాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి చాలా ప్రయత్నించాం. మేం అతడికి పరుగులు ఇవ్వొద్దనుకున్నాం' 'కానీ, సునాయసంగా పరుగులు చేస్తూ మా నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. కోహ్లీ ఫిట్‌నెస్ లెవల్, అతను కష్టపడిన తీరును కచ్చితంగా మెచ్చుకుంటాను. ఎందుకంటే అతను క్రికెటర్. మేమూ క్రికెటర్లమే.

# పాక్‌కు సెమీస్ అవకాశాలు సంక్లిష్టం

## గ్రూప్ ఎ పాయింట్ల పట్టికలో అట్టడుగున పాకిస్తాన్



నిజంగానే పాకిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి నిష్క్రమించాల్సిందేనా లేదా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. న్యూజిలాండ్, ఇండియాపై వరుస పరాజయాలతో పాక్ పరిస్థితి ఘోరంగా మారింది. అయితే కొన్ని సమీకరణాలు వర్కవుట్ అయితే పాకి సెమీస్ అవకాశాలు ఇంకా మిగిలి ఉంటాయంటున్నారు క్రీడా పండితులు. న్యూజిలాండ్, ఇండియాపై వరుస పరాజయాలతో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గ్రూప్ ఎ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న పాకిస్తాన్ టోర్నీ నుంచి అవుట్ అనే వార్తలు వస్తున్నాయి. అటు మహీంద్ర సింగ్ ధోనీ సైతం అదే మాట చెబుతున్నాడు. న్యూజిలాండ్ ఒక మ్యాచ్ గెలిచి 2 పాయింట్లతో ఉంటే బంగ్లాదేశ్ ఒక మ్యాచ్ ఓడి సున్నా పాయింట్లతో ఉంది. అయితే న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లకు ఇంకా రెండేసి మ్యాచ్‌లు ఉన్నాయి. పాకిస్తాన్, ఇండియాలకు ఒకే మ్యాచ్ మిగిలి ఉంది. అందుకే అత్యధిక విశ్లేషకులకు పాక్ సెమీస్ అవకాశాలు లేవని, టోర్నీ నుంచి అవుట్ అని అంటున్నారు. అయితే పాకిస్తాన్‌కు ఇంకా సెమీస్ అవకాశాలు మిగిలి ఉన్నాయని, అది పూర్తిగా ఇతర జట్ల జయాపజయాలు, రన్ రేట్ బట్టి ఉంటుందని చెబుతున్నారు. వాస్తవం కూడా అదే. పాకిస్తాన్‌కు ఇంకా సెమీస్ అవకాశాలు పూర్తిగా మూసుకుపోలేదు. కొన్ని సమీకరణాలు సాధ్యమైతే పాక్ సెమీస్ చేరుకోవచ్చు. 1. ఫిబ్రవరి 24 ఇవాళ న్యూజిలాండ్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించాలి. 2. ఫిబ్రవరి 27 బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. 3. మార్చ్ 2 ఆదివారం న్యూజిలాండ్‌పై ఇండియా భారీ తేడా విజయం సాధించాలి. ఇలా జరిగితే ఇండియా 6 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంటుంది. మిగిలిన మూడు జట్లు రెండేసి పాయింట్లతో మిగులుతాయి. అప్పుడు ఏ జట్టుకు రన్‌రేట్ ఎక్కువగా ఆ జట్టు రెండో స్థానంలో నిలిచి ఇండియాతో పాటు సెమీస్ చేరుతుంది. అయితే న్యూజిలాండ్‌పై బంగ్లాదేశ్, ఇండియాలు గెలవడం, బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ భారీ తేడాతో విజయం తప్పనిసరి. అప్పుడే పాకిస్తాన్‌కు సెమీస్ అవకాశాలు తెర్చుకుని ఉంటాయి. అయితే పైన చెప్పిన సమీకరణాల్లో బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్, కివీస్‌పై ఇండియా గెలిచే అవకాశాలు ఉన్నా న్యూజిలాండ్‌పై బంగ్లాదేశ్ విజయం దాదాపుగా అసాధ్యం. ఇది జరగాలంటే మేజిక్ జరగాల్సిందే. న్యూజిలాండ్ గెలిస్తే మాత్రం ఏ సమీకరణాలు పనిచేయవు. పాకిస్తాన్ టోర్నీ నుంచి నిష్క్రమించే తొలి దేశం అవుతుంది.



# 'హరి హర వీరమల్లు' నుంచి రెండవ గీతం 'కొల్లగొట్టినాదిరో' విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి' గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమా నుంచి రెండవ గీతం విడుదలైంది.

'హరి హర వీర మల్లు' నుంచి రెండవ గీతంగా విడుదలైన 'కొల్లగొట్టినాదిరో' పాట అద్భుతంగా ఉంది. ఈ గీతం సినిమాపై అంచనాలను మరోస్థాయికి తీసుకెళ్ళింది. పాట ప్రారంభం నుంచి ముగింపు వరకు.. ఎంతో వినసొంపుగా, శ్రోతలను కట్టిపడేసేలా సాగింది. ఇక పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రజెన్స్ లిరికల్ వీడియోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ సరసన జంటగా నటించిన నిధి అగర్వాల్ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. తెరపై ఈ జోడి చూడముచ్చటగా ఉంది. అలాగే ఈ పాటలో అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ మెరిసి తమ నృత్యంతో అదనపు ఆకర్షణగా నిలిచారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన 'కొల్లగొట్టినాదిరో' గీతం సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేస్తోంది. బహుళ భాషల్లో విడుదలైన ఈ గీతాన్ని ప్రతిభగల గాయనీ గాయకులు మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల, ఐరా ఉడిపి, మోహన భోగరాజు, వైష్ణవి కన్నన్, సుదీప్ కుమార్, అరుణ మేరీ ఆలపించి పాటకు మరింత మాధుర్యం తీసుకొచ్చారు.
కీరవాణి యొక్క అద్భుతమైన స్వరకల్పనకు తెలుగులో చంద్రబోస్, తమిళంలో పా. విజయ్, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడలో వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు.
హరి హర వీరమల్లు చిత్రం 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో భారీ బడ్జెట్ తో పీరియడ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీ డియోల్, నిధి అగర్వాల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి వంటి ప్రముఖ నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రానికి చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. 2025, మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రం, బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టిస్తుందని చిత్ర బృందం నమ్మకంగా ఉంది.
ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రముఖ వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్, 'బాహుబలి' ఫేమ్ శ్రీనివాస్ మోహన్, హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి పని చేస్తున్నారు.

## రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్

### ప్రభాష్‌కు నేను పెద్ద ఫ్యాన్ : మాళవిక మోహనన్

కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు



పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.

# 'HIT: ది 3rd కేస్'-సర్కార్స్ లాఠీ ఈజ్ నథింగ్ లెస్ దెన్ బ్రూటల్ టీజర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విజనరీ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో HIT సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈరోజు నాని పుట్టినరోజు సందర్భంగా సర్కార్స్ లాఠీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.



పోలీసులను కలవరపెట్టే వరుస రహస్య హత్యల నేపథ్యంలో టీజర్ మొదలౌతుంది. వారు ఎంత ప్రయత్నించినా హంతకుడిని పట్టుకోవడంలో విఫలమవుతారు. చివరి ప్రయత్నంగా టెర్రిఫిక్, బ్రూటల్ ఇన్వెస్టిగేటర్ అర్జున్ సర్కార్ ని ఆశ్రయిస్తారు.
నాని అర్జున్ సర్కార్‌గా పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ కట్టిపడేశారు. బ్రూటల్, కనికరంలేని పాత్రలో ఆదరగొట్టారు. అతని ఇంటెన్స్ ప్రజెన్స్, యాంగర్ టెర్రిఫిక్ గా వున్నాయి. ముఖ్యంగా ఓ సన్నివేశంలో అతను నేరస్థుడిని పొడిచి కత్తిని పైకి లాగడం, రూఫ్ పై రక్తం చిమ్ముడం – అతని పాత్ర క్రూరత్వాన్ని హైలెట్ చేస్తోంది. దర్శకుడు శైలేష్ కొలను HIT సిరీస్‌ను అద్భుతమైన కథనం, గ్రేట్ విజువల్స్‌తో నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళాడు. నాని పెర్ఫార్మెన్స్ సినిమాకి మరింత డెప్త్ ని యాడ్ చేసింది. సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అదిరిపోయింది. మిక్కీ జె మేయర్ నేపథ్య సంగీతం ఇంపాక్ట్ ని మరింత పెంచుతుంది. ప్రశాంతి తిపిర్నేని, నాని ప్రొడక్షన్స్ వాల్యూస్ అత్యున్నతంగా వున్నాయి. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ చేశారు. శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్న HIT: ది 3rd కేస్ మే 1, 2025న థియేటర్లలో విడుదల కానుంది.
బోల్డ్ స్టోరీ టెల్లింగ్, నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో సినిమా ఇప్పటికే భారీ బజ్‌ను క్రియేట్ చేసింది. టీజర్ ఆ అంచనాలని మరింతగా పెంచింది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్ ని ఈ చిత్రం రిడిఫైన్ చేసిన ఆడియన్స్ కు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.

## తకిట తధిమి తందాన" ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల

తెలంగాణా రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ చేతుల మీదుగా "ఫస్ట్ లుక్ పోస్టర్" ఆవిష్కారం జరుపుకుని, భాజపా అగ్రనేత – కేంద్రమంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా టీజర్ విడుదల జరుపుకున్న యూత్ ఫుల్ అండ్ థాట్ ఫుల్ ఎంటర్టైనర్"తకిట తధిమి తందాన" ట్రైలర్ యూనిట్ సభ్యుల చేతుల మీదుగా లాంచ్ అయ్యింది. ఈ చిత్రంపై ఇప్పటికే ఏర్పడిన అంచనాలు మరింత పెరిగేలా ట్రైలర్ ఉండడం విశేషం!!
"మర్డర్" ఫేమ్ ఘన ఆదిత్య – కొత్తమ్మాయి ప్రియ జంటగా.. రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మ్యాంగో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై.. చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన "తకిట తదిమి తందాన" చిత్రం ఈనెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినెటేరియా మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో విడుదల కానున్న "తకిట తధిమి తందాన" రాజ్ లోహిత్ ప్రతిభకు అద్దం పడుతుందని, జల్సాల కోసం అప్పులు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో వినోదాత్మకంగా చూపించామని నిర్మాత చందన్ కుమార్ కొప్పుల పేర్కొన్నారు.



## ఘనంగా 'ప్రేమకు జై' ప్రీరిలీజ్ వేడుక

ఈశ్వర పరమేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అనసూర్య నిర్మించిన చిత్రం 'ప్రేమకు జై'. యంగ్ టాలెంటెడ్ అనిల్ బురగాని, ఆర్. జ్వలిత హీరోహీరోయిన్లుగా, శ్రీనివాస్ మల్లం దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ప్రీరిలీజ్ వేడుక కార్యక్రమం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ లో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఈ వేడుకలో గెస్టుగా పాల్గొన్న దర్శకనిర్మాత సాయి వెంకట్ మాట్లాడుతూ.. "చిన్న బడ్జెట్ సినిమానా? భారీ బడ్జెట్ సినిమానా? అని ప్రేక్షకులు చూడరు. బాగుంటే ఏ సినిమానైనా బ్లాక్ బస్టర్ చేస్తారు. అలాంటి బాగున్న సినిమా లిస్టులోకి వస్తుంది ఈ 'ప్రేమకు జై'చిత్రం. ఈ మూవీ పాటలు, ట్రైలర్, పిక్చరైజేషన్ చాలా బాగున్నాయి. దర్శకుడు మల్లం శ్రీనివాస్ ప్రతిభ కనిపిస్తుంది. నిర్మాణ విలువలు బాగున్న ఈ సినిమా తప్పకుండా హిట్ అవుతుందన్న నమ్మకం ఉంది." అని అన్నారు. దర్శకుడు మల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ.. "ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంలో చోటు చేసుకున్న ఒక యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కించాము. హీరో అనిల్ బురగాని, హీరోయిన్ జ్వలిత చాలా బాగా చేశారు. ప్రతి ఒక్క ఆర్టిస్టు, టెక్నీషియన్స్ కృషి, సపోర్ట్ వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది. క్వాలిటీ విషయంలో నిర్మాత ఎంతో సహకరించారు. 'ప్రేమకు జై' సినిమాను ఆదరించాలని ప్రేక్షకులను కోరుకుంటున్నాం." అని అన్నారు.కో ప్రోడ్యూసర్: మైలారం రాజు మాట్లాడుతూ.. యూత్ కు నచ్చే సబ్జెక్టును దర్శకుడు చాలా బాగా తెరకెక్కించారు. వచ్చే నెలలో థియేటర్లలో విడుదల కానున్న 'ప్రేమకు జై' సినిమాను చూసి ప్రతి ఒక్కరూ జై కొడతారని ఆశిస్తున్నాము." అని అన్నారు.హీరో హీరోయిన్లు అనిల్ బురగాని, ఆర్ జ్వలిత మాట్లాడుతూ.. ఇంత మంచి సినిమాలో తమకు అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.'ప్రేమకు జై' ప్రీరిలీజ్ వేడుకలో నటుడు అధిరే అభి, నిర్మాత ఎమ్ ఆర్ చౌదరి వడ్లపట్ల, నిర్మాత చందర్ గౌడ్, దర్శకుడు లారెన్స్ పలువురు సినీ ప్రముఖులు పాల్గొని చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే నెలలో సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.





# యష్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'

భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లీష్‌లోనూ సమాంతరంగా టాక్సిక్ సినిమాను షూట్ చేస్తున్నారు. ఇలా ఇంగ్లీష్‌లో చిత్రీకరిస్తున్న మొట్టమొదటి భారతీయ చిత్రంగా టాక్సిక్ రికార్డుల్లోకి ఎక్కింది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో సహా పలు భారతీయ, అంతర్జాతీయ భాషల్లోకి డబ్ కానుంది. ఈ ప్రాజెక్టుకి అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు.

కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సమాంతరంగా ఈ చిత్రాన్ని షూట్ చేస్తుండటంతో చిత్ర నిర్మాతల నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ప్రాంతీయ భాషకు వారు ప్రాధాన్యం ఇస్తూనే.. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీని రిలీజ్ చేయాలన్న ఉద్దేశాన్ని ఇలా చెప్పకనే చెప్పేశారు.
గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ..'విభిన్న భాషా, సాంస్కృతిక నేపథ్యాలలో రాబోతోన్న టాక్సిక్ మూవీని అన్ని భాషల, ప్రాంతాల ప్రేక్షకులు ఆస్వాధించేలా రూపొందిస్తున్నాం. అందుకే కన్నడ, ఆంగ్ల భాషల్లో తెరకెక్కిస్తున్నాం. మా ఈ చిత్రం అన్ని సరిహద్దుల్ని చెరిపివేస్తుందని భావిస్తున్నాం. అన్ని భాషల, సాంస్కృతిక ప్రపంచాన్ని కలిపేలా మా చిత్రం ఉంటుంది' అని అన్నారు.
KVN ప్రొడక్షన్స్, యష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌పై వెంకట్ నారాయణ సంయుక్తంగా నిర్మించిన టాక్సిక్ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. సన్‌డాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్, టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌తో సహా అనేక అంతర్జాతీయ వేదికలపై అవార్డులు పొందిన గీతూ మోహన్‌దాస్ ఈ మూవీని గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. జాన్ విక్, ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ ఫ్రాంచైజీలకు పని చేసిన జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్‌లకు గ్లోబల్ ఆడియెన్స్ ఫిదా కానున్నారు. అంతే కాకుండా రీసెంట్‌గా డ్యూన్ పార్ట్ 2 విజువల్ ఎఫెక్ట్స్‌కి గానూ బాఫ్టా ఫిల్మ్ అవార్డుని అందుకున్న డినెగ్ ఈ మూవీకి విజువల్ ఎఫెక్ట్స్‌ను అందిస్తున్నారు.
రాకింగ్ స్టార్ యష్ పుట్టినరోజున సందర్భంగా రిలీజ్ చేసిన 'టాక్సిక్' టీజర్ ఎన్నో రికార్డుల్ని క్రియేట్ చేసింది. టాక్సిక్ ప్రపంచాన్ని ఆ టీజర్ అందరికీ పరిచయం చేసింది. ఈ టీజర్ సినిమా స్థాయిని, అంతర్జాతీయ–ప్రామాణిక నిర్మాణ విలువలను చాటి చెప్పింది. ఈ టాక్సిక్ చిత్రీకరణ గత ఏడాది ఆగష్టులో ప్రారంభమైంది. ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో అత్యంత భారీ ఖర్చుతో నిర్మించిన చిత్రాల్లో టాక్సిక్ ఒకటిగా నిలవనుంది.
నిర్మాత వెంకట్ కే నారాయణ మాట్లాడుతూ.. ''టాక్సిక్' విషయంలో మా లక్ష్యం చాలా స్పష్టంగా ఉంది. భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించే చిత్రంగా టాక్సిక్‌ను రూపొందిస్తున్నాం. మొదటి నుంచీ ఈ కథపై మాకు ఎంతో నమ్మకం ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకర్షించడమే కాకుండా ప్రపంచ వేదికపై భారతీయ సినిమా ప్రతిభను కూడా ప్రదర్శించేలా టాక్సిక్ రాబోతోంది' అని అన్నారు.

# మజాకా' మంచి ఫ్యామిలీ ఎమోషన్ వున్న సినిమా

### కామెడీ హిలేరియస్ గా ఉంటుంది

### ఆడియన్స్ డెఫినెట్ గా ఎంజాయ్ చేస్తారు: నిర్మాత రాజేష్ దండా

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చలమల్లి తర్వాత మీ నుంచి వస్తున్న 'మజాకా'పై మీ అంచనాలు ఏమిటి ?**

–ఒక డిఫరెంట్ సినిమా చేయాలని బచ్చలమల్లి చేశాను. మజాకా మంచి ఎంటర్ టైనర్. ఫ్యామిలీ సినిమా. డైరెక్టర్ త్రినాధ్ రావు, రైటర్ ప్రసన్న గారి స్టయిల్ లో వుండే మాస్ ఎంటర్ టైనర్. ఇకపై కూడా మంచి ఎంటర్టైన్మెంట్ వున్న సినిమాలనే చేస్తాను.

**మజాకా పాటలు ట్రైలర్ పెద్ద గ్యాప్ లేకుండా రిలీజ్ చేశారు కదా.. దీని వలన రీచ్ కి ఏమైనా ఇబ్బంది ఉందా?**

–టీజర్ ముందే రిలీజ్ చేశాం. అది జనాల్లో వుంది. ట్రైలర్ కి కంటే ముందు సోమ్మసిల్లి పాట రిలీజ్ చేశాం, అది టాప్ ట్రెండింగ్ లో వుంది. మాకు రిలీజ్ డేట్ ముఖ్యం. దాని కోసం అందరం కష్టపడి పని చేశాం.

**లైవ్ షూటింగ్ ఇవ్వాలనే ఐడియా ఎవరిది ?**

–అనిల్ గారిది. రిలీజ్ డేట్ కి తక్కువ టైం వుంది. ఏదైనా కొత్తగా ప్లాన్ చేయాలనుకున్నప్పుడు అనిల్ గారు ఆ ఆలోచన చెప్పారు. దానికి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**మజాకా పెయిడ్ ప్రిమియర్స్ ప్లాన్ చేస్తున్నారా ?**

–ప్లానింగ్ లో వున్నాం. రేపు పెయిడ్ ప్రిమియర్ వేయాలని ప్లాన్ చేస్తున్నాం.

**ఆల్రెడీ సినిమా చూసుంటారు కదా.. ఎలా అనిపిస్తోంది ?**

–ఖచ్చితంగా చాలా మంచి సినిమా అవుతుంది. మంచి ఎంటర్ టైన్మెంట్, ఫ్యామిలీ ఎమోషన్ వున్న సినిమా. ఇంటర్వెల్ కి మంచి ట్విస్ట్ వుంటుంది. అది సెకండ్ హాఫ్ ని ఎలా లీడ్ చేస్తోందో చాలా ఇంట్రస్టింగ్ గా వుంటుంది. సందీప్ రావు రమేష్ సీన్స్, సందీప్ రీతు లవ్ స్టోరీ, అలాగే రావు రమేష్ అన్షు ట్రాక్ కూడా చాలా బావుంటుంది. సందీప్ కి భైరవ కోన కంటే బెటర్ సినిమా అవుతుంది.

**ఈ సినిమా బిజినెస్ విషయంలో హ్యాపీగా వున్నారా ?**

–చాలా హ్యాపీ. ఈ సినిమాని ప్రాఫిట్స్ లో రిలీజ్ చేస్తున్నాను. సందీప్ కిషన్ గారి కెరీర్ లో ఇది బిగ్గెస్ట రిలీజ్.

**రావురమేష్ గారి ఛాయిస్ ఎవరిది ?**

–డైరెక్టర్ గారు ఫాదర్ రోల్ కి ముందు నుంచి రావు రమేష్ గారిని అనుకున్నారు. ఆయన పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఇందులో కామెడీ చాలా ఫ్రెష్ గా వుంటుంది.

**టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి ?**

–మంచి ఎంటర్ టైన్మెంట్ వున్న టైటిల్ పెట్టాలని అనుకున్నాం. ఒక సెలబ్రేషన్ వైబ్ వున్న సినిమా ఇది. మాజకా టైటిల్ పర్ఫెక్ట్ అనిపించింది.

**త్రినాథ్ రావు నక్కిన గారితో వర్క్ చేయడం గురించి ?**

–ఆయనతో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. సినిమాని అద్భుతంగా తీశారు. ఆయనతో మరో సినిమా చేయాలని వుంది. ఇదే సినిమాకి సీక్వెల్ చేయాలని ఆలోచన వుంది. సినిమా ఎండ్ లో డబుల్ మజాకా అనే టైటిల్ కూడా వేశాం.



**మజాకాలో మెసేజ్ ఉందా ?**

ఇందులో ఎంటర్ టైన్మెంట్ తో పాటు మంచి మెసేజ్ కూడా వుంది. ఇద్దరు బ్యాచిలర్స్ వాళ్ళ ఇంట్లో ఒక ఫ్యామిలీ ఫోటో పెట్టుకోవాలని తపన పడతారు. అది సినిమాలో బ్యూటీఫుల్ ఎమోషన్.

**మజాకా సినిమాని ఆల్రెడీ చూసిన వారి రెస్పాన్స్ ఏమిటి ?**

–నా ఫ్రెండ్స్, కొంతమంది నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ కి సినిమా చూపించాం. ఎంటర్ టైన్మెంట్, ఎమోషన్ చాలా బావుందని చెప్పారు. పాటలు చాలా ఎంజాయ్ చేశారు. నేను ఏదైతే నమ్మానో అది వర్క్ అవుట్ అయ్యింది.

**సామజవరగమన సీక్వెల్ ఎప్పుడు ?**

–మా రైటర్ భాను రవితేజ గారితో సినిమా చేస్తున్నారు. అది కంప్లీట్ అయ్యాక కథ రెడీ చేయాలి.

**అనిల్ గారితో మీ కొలాబరేషన్ ఎలా వుంది ?**

–నెక్స్ట్ ఇయర్ ఓ పెద్ద ప్రాజెక్ట్ చేస్తున్నాం. ఈ ఇయర్ లోనే అనౌన్స్ మెంట్ వుంటుంది.

**మీ నెక్స్ట్ ప్రాజెక్స్ ?**

–సంయుక్తతో ఓ ప్రాజెక్ట్ జరుగుతోంది. అలాగే కిరణ్ అబ్బవరంతో సినిమా షూటింగ్ జరుగుతోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756